

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల నారాయణపేట్ లో నారాయణపేట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యమైన విద్య, 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శంగా వారి సేవలను జిల్లా స్థాయిలో కూడా గుర్తుండే విధంగా సేవలు చేయాలని ఆయన పేర్కొన్నారు.నారాయణపేట మండలంలో 11 మంది ఉపాధ్యాయులు మండల ఉత్తమ పురస్కారానికి ఎంపిక కావడం అభినందనీయమని, వారందరికీ జిల్లా విద్యా శాఖ తరఫున అభినందనలు తెలిపారు. విద్యా,క్రమశిక్షణ,విద్యార్థులసర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులందరూ ఈ స్ఫూర్తితో మరింత అంకితభావంతో పని చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, సీఎంఓ, రాజేందర్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ ,వివిధ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శశి కుమార్ ,నారాయణరెడ్డి, సంఘ నాయకులు రఘువీర్ సాకా, రవి, ముల్గం జనార్ధన్,ఎమ్మార్సీ సిబ్బంది నారాయణ ,పవర్, పవిత్ర ,కరిష్మా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహానికి ఇంతటి కక్షా?

**దళితుడి ఇంటిపై జేసీబీతో దాడి.. ఇళ్లు నేలమట్టం**
**30–40 మందిపై కఠిన చర్యలు తీసుకోవాలి: బి. కురుమన్న**
**అట్రాసిటీ కేసు నమోదు చేసి.. బాధితులకు రూ.30 లక్షలు ఇవ్వాలి**
**గద్వాల సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)**



కులాంతర వివాహం చేసుకున్నారనే అక్కసుతో దళిత కుటుంబంపై దాడి చేసి, జేసీబీతో ఇళ్లను ధ్వంసం చేయడం దారుణమని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బి. కురుమన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గద్వాల మండలం రేపల్లె గ్రామంలో జరిగిన ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన రంగమున్ని, బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్వరి ప్రేమించుకుని వివాహం చేసుకున్నారనే కారణంతో మహేశ్వరి కుటుంబ సభ్యులు, వారి అనుచరులు రంగముని ఇంటిపై దాడి చేసినట్లు కురుమన్న ఆరోపించారు. సుమారు 30-40 మంది జేసీబీ, గడ్డపారలతో వచ్చి దళిత కుటుంబానికి చెందిన ఇళ్లను ధ్వంసం చేశారని తెలిపారు.ప్రేమకు కులం అడ్డా? ఇద్దరు యువతీ యువకులు పరస్పర అంగీకారంతో వివాహం చేసుకుంటే వారిపై దాడులు చేయడం, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకోవడం ఏ మాత్రం సమర్థనీయం కాదని కురుమన్న అన్నారు. కులం పేరుతో దాడులు చేసే హక్కు ఎవరికీ లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. దళిత కుటుంబం ఇంటిని జేసీబీతో ధ్వంసం చేసే స్థాయికి పరిస్థితి వెళ్లే వరకు పోలీసులు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ తగిన చర్యలు తీసుకుని ఉంటే ఈ ఘటన జరిగేది కాదని విమర్శించారు. నిందితులను వదిలే ప్రసక్తే ఉండకూడదు ఇళ్లను ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కురుమన్న డిమాండ్ చేశారు.నిందితులను రక్షించే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కేసును నీరుగార్చకుండా బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలని కోరారు. ఇల్లు పోయింది...న్యాయం ఎప్పుడు? దాడిలో ఇళ్లు, ఆస్తులు ధ్వంసమైన బాధిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని కురుమన్న అన్నారు. బాధితుల నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి రూ.30 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ధ్వంసమైన ఇళ్ల పునర్నిర్మాణానికి కూడా ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రేమజంటకు రక్షణ కల్పించాలి ఈ ఘటన నేపథ్యంలో ప్రేమజంటతో పాటు వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పోలీసు రక్షణ కల్పించాలని కురుమన్న కోరారు. గ్రామంలో మళ్లీ ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కులాంతర వివాహం చేసుకున్నందుకు ఒక కుటుంబం ఇల్లు కోల్పోయే పరిస్థితి రావడం సమాజానికే అవమానకరమని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలకు ఇప్పుడే అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మరిన్ని దాడులకు అవకాశం ఏర్పడుతుందని హెచ్చరించారు. నిందితుల అరెస్టు, అట్రాసిటీ కేసు నమోదు, బాధితులకు రూ.30 లక్షల పరిహారం, ప్రేమజంటకు రక్షణ, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని బి. కురుమన్న డిమాండ్ చేశారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాలిగారి కృష్ణ

**దొమ్మాటకు చెందిన కృష్ణకు రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యత**
**దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**



దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామానికి చెందిన బాలిగారి కృష్ణను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేరాని మోహన్ కలిసి రాష్ట్ర కమిటీలో కృష్ణకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృష్ణ తనవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన కృష్ణకు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్దిని రాజమల్లయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు బొంబాయి వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశపాక రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిగారి రాజేందర్, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి లింగాల కృష్ణ, జిల్లా నాయకులు లింగాల మహేష్, దప్పు ఎల్లం, నర్సింలు, నవీన్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మైదానాల్లో రన్నింగ్ ట్రాక్ నిర్మించాలి

**వందలాది మంది యువతకు తప్పని ఇబ్బందులు..**
**అధికారుల చొరవ కోసం ఎదురుచూపులు**
**సంగారెడ్డి వుదయం :**



పోలీస్, ఆర్మీతో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సరైన రన్నింగ్ ట్రాక్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియం, తారా ప్రభుత్వ కళాశాల మైదానాల్లో ప్రతిరోజూ వందలాది మంది యువత రన్నింగ్, ఫిజికల్ ఈవెంట్ల కోసం సాధన చేస్తున్నారు. అయితే మైదానాల్లో ప్రత్యేకంగా రన్నింగ్ ట్రాక్ లేకపోవడంతో వారి సాధనకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని స్థానికులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో మైదానాలు బురదమయంగా మారుతుండగా, ఎండాకాలంలో దుమ్ము లేచి పరుగులు తీసే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని యువత చెబుతున్నారు. ఉద్యోగ నియామకాల్లో ఫిజికల్ టెస్టులు కీలకంగా ఉండటంతో ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాధన చేయాల్సి ఉంటుందని, వాతావరణ పరిస్థితుల కారణంగా సాధనకు అంతరాయం కలుగుతోందని పేర్కొంటున్నారు.జిల్లా కేంద్రంగా ఉన్న సంగారెడ్డిలో యువతకు ఉపయోగపడేలా అంబేద్కర్ స్టేడియం, తారా కళాశాల మైదానాల్లో నాణ్యమైన రన్నింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత కోరుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని వీలైనంత త్వరగా రన్నింగ్ ట్రాక్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### మండల పరిషత్ సమావేశంలో అధికారులపై సభ్యుల ఆగ్రహం

# పాఠశాలలు, తాగునీరు, రేషన్ పై ఫిర్యాదుల వెల్లువ

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**




నాగర్ కర్నూల్ మండల ప్రజా పరిషత్ సాధారణ సమీక్ష సమావేశం గురువారం వాడివేడిగా సాగింది. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండల పరిషత్ సభ్యులు, సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనంలో పురుగులు: చందుబట్ల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, ప్రభుత్వ మెనూ అమలు కావడం లేదని సర్పంచ్ మద్ది తిరుపతి గౌడ్ ఆరోపించారు. విద్యార్థులకు ఒక్క గుడ్డు మాత్రమే ఇస్తున్నారని, మంతటి, చందుబట్ల, నర్సాయిపల్లి పాఠశాలల్లో రోజు విడిచి రోజు భోజనం పెడుతున్నారని ఎంఈఓ కురుమయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని, వెంకటాపురం పాఠశాలను ఉత్తమ పాఠశాల అవార్డుకు ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారు.నాలుగు రోజులకోసారి తాగునీరు: వనపట్ల, పులిజాల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సర్పంచులు వాసుదేవుడు, పూజావతి ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైపులైన్లు దెబ్బతిన్నా రోజుల తరబడి మరమ్మతులు చేయడం లేదని, ఫిర్యాదు చేసినా స్పందన లేదని, దీంతో నాలుగు రోజులకోసారి మాత్రమే నీరు వస్తోందని తెలిపారు.రేషన్ బియ్యం పక్కదారి: చందుబట్లలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డులు ఉన్నాయని, వారు బియ్యం తీసుకుని తిరిగి డీలర్ కు అమ్ముతున్నారని సర్పంచ్ ఆరోపించారు. అనర్హుల కార్డులను తొలగించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సబ్ స్టేషన్ పనుల్లో జాప్యం: వెంకటాపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ కు నిధులు మంజూరై రెండేళ్లయినా పనులు ప్రారంభం కాలేదని, కారణాలు చెప్పాలని విద్యుత్ శాఖ ఏఈ మాన్యను సభ్యులు నిలదీశారు.సాగునీటికి అడ్డంకులు: వెంకటాపురం సాగునీటిని తాడూరు, గుంతకోడూరు రైతులు అడ్డుకుంటున్నారని, దీంతో నాలుగు గ్రామాలకు నీరు అందడం లేదని సర్పంచ్ చీమర్ల నరసింహారెడ్డి ఆర్డీవో అర్చన దృష్టికి తీసుకెళ్లారు.సమావేశంలో ఆర్డీవో అర్చన, ఎంపీడీవో చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఆటలతోనే ఆరోగ్య వికాసం,

# మానసిక ఉల్లాసం



**జగదేవపూర్‌లో వైభవంగా గజ్వేల్ డివిజన్ 'ట్రస్మా' స్పోర్ట్స్ మీట్**
**సిద్దిపేట, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)**

ఆటపాటలు కేవలం సరదా కోసమే కాదు... విద్యార్థుల దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, సర్వాంగీణ వికాసానికి ప్రాణవాయువు లాంటివని జగదేవపూర్ మండల విద్యాధికారి సైదులు, స్థానిక ఎస్సై కృష్ణారెడ్డి ఉద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని 'ది మాస్టర్ మైండ్ పాఠశాల' ప్రాంగణంలో శుక్రవారం గజ్వేల్ డివిజన్ 'ట్రస్మా' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా స్పోర్ట్స్ మీట్‌ను వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుస్తకాల పురుగుల్లా మారకుండా పిల్లలకు చదువుతో పాటు క్రీడలను కూడా అలవాటు చేయాలని సూచించారు. క్రీడలు పిల్లల్లో శారీరక దృఢత్వాన్ని, రోగనిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది వేస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ విద్యార్థులు క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో, క్రీడాస్ఫూర్తితో ఆడాలని, మానసిక ఒత్తిళ్లను అధిగమించి బుద్ధికుశలతను పెంచుకోవడానికి ఆటలే సరైన మార్గమని స్పష్టం చేశారు. అనంతరం ట్రస్మా గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగదేవపూర్‌లో నిర్వహిస్తున్న ఈ మెగా స్పోర్ట్స్ మీట్‌లో గజ్వేల్ డివిజన్ పరిధిలోని 31 ప్రైవేట్ పాఠశాలల నుంచి దాదాపు 250 జట్లు, 3,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని వెల్లడించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న అద్భుతమైన క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. తరువాత అక్షర పాఠశాల కరస్పాండెంట్ రామస్వామి మాట్లాడుతూ ఈ క్రీడా పండుగ జగదేవపూర్‌లో జరగడం గర్వకారణమని, సహకరించిన కరస్పాండెంట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వర్ణాభరిత క్రీడోత్సవంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇన్నా రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, సర్పంచ్ పానుగట్ల శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి సైదులు, ఎస్సై కృష్ణారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి విశ్వనాథ్, స్పోర్ట్స్ ఇంచార్జి ప్రభాకర్ రెడ్డిలతో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు శశిధర్ శర్మ, రావుఫ్‌ఖాన్, అంబాదాస్, చంటి, జ్ఞానప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉచిత ఆర్థో వైద్య శిబిరం విజయవంతం

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, విష్ణుపాలి క్లినిక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత ఆర్థో మెగా వైద్య శిబిరం విజయవంతమైంది.

వాసవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శిబిరాన్ని ప్రారంభించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, విష్ణుపాలి క్లినిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో హైదరాబాద్ శ్రీకర ఆసుపత్రి వైద్యులు రోగులకు ఎముకల పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వైద్యులను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు, ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య సన్మానించారు. సేవా దృక్పథంతోనే శిబిరాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.



కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట సాయిబాబా, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు డి.వి. నారాయణ, కార్యదర్శి హకీం కిషోర్, పీఆర్వో కంచర్ల శ్యాంసుందర్, ఆలయ కమిటీ పీఆర్ఓ అల్లంపల్లి రమేష్, విష్ణుపాలి క్లినిక్ అధినేత ఆకారపు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఫల్యం నుంచి ఆవిష్కరణ వైపు




**ఫెయిలాథాన్ 4వ ఎడిషన్**
**హత్నూర వుదయం ప్రతినిధి :**

బీవీఆర్ఐటీ, విష్ణు వెంచర్ ల్యాబ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం సహకారంతో ఫెయిలాథాన్ 4వ ఎడిషన్ నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 24 గంటల పాటు సాగిన ఈ కార్యక్రమం "రండి.. విఫలమవుదాం.. నేర్చుకుందాం" అనే నినాదంతో కొనసాగింది. విద్యార్థులు వాస్తవ సమస్యలను గుర్తించి, సృజనాత్మక ఆలోచనలతో పరిష్కారాలను రూపొందించారు. బృందపని, సమస్య పరిష్కారం, నాయకత్వం, కమ్యూనికేషన్, వ్యాపార ఆలోచనా విధానాలను పెంపొందించడంలో ఫెయిలాథాన్ దోహదపడింది. వైఫల్యం విజయానికి వ్యతిరేకం కాదని, విజయ ప్రయాణంలో అది కీలక భాగమని విద్యార్థులకు ఈ కార్యక్రమం చాటి చెప్పింది.

# జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ

**ఖజానా నిర్వహణలో నిబంధనలు, పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలి**
**సీనియర్ డీఏజీ ఎం. నరేష్ కుమార్**
**సంగారెడ్డి, సెప్టెంబర్ 11:-వుదయం**



తెలంగాణ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎం.నరేష్‌కుమార్ ( ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అధికారి) శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈనెల 7 నుండి కొనసాగుతున్న వార్షిక ఆడిట్‌లో భాగంగా చివరి రోజున ఆయన కార్యాలయాన్ని సందర్శించి, వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌తో పాటు జిల్లాలో పనిచేస్తున్న ఏటీఓలు, ఎస్టీఓలతో ఆయన సమావేశమై ఖజానా నిర్వహణ, ఆడిట్ అంశాలు, కార్యాలయ విధులపై సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలు ప్రస్తుత ఆడిట్ అభ్యంతరాలు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల నిర్వహణలో నిబంధనలు, విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. IFMIS పోర్టల్ ద్వారా పేపర్‌లెస్ ఆన్‌లైన్ బిల్లుల సమర్పణ జరుగుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది విధి విధానాలను పూర్తిగా అవగాహన చేసుకొని, ఎలాంటి లోపాలకు తావులేకుండా బిల్లుల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.పెన్షనర్లకు సంబంధించిన పెన్షన్ల చెల్లింపుల ప్రక్రియను సక్రమంగా, సకాలంలో నిర్వహించాలని, అదేవిధంగా నెలవారీ అకౌంట్స్ నిర్ణీత గడువులోగా అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.కార్యాలయాల్లో రికార్డులు, రిజిస్టర్లు, ఆర్థిక లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని, ప్రభుత్వ నిధుల నిర్వహణలో జవాబుదారీతనం, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. జిల్లా ఖజానా కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, విధుల అమలు, ఆడిట్ ప్రక్రియకు సంబంధించి చేపడుతున్న చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఏ టి ఓ లు, ఎస్‌టీఓలు సంపత్ స్వరూప్, రాజారెడ్డి, శారద, ఏటీఓలు, జిల్లా ఖజానా కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

### తుపాకుల మిస్సింగ్ వ్యవహారంలో

# అచ్చంపేటలో కలవరం

**...పోలీసుల విచారణ అంటూ కలకలం**
**ఉడిమిళ్ల మాజీ ఆర్మీ ఉద్యోగి అదుపులోకి?**
**అచ్చంపేట, సెప్టెంబర్ 11: (వుదయం ప్రతినిధి )**



హైదరాబాద్‌లోని మిలిటరీ ఆయుధ కార్యాలయంలో తుపాకులు మిస్సింగ్ అయిన ఘటనకు సంబంధించి ఉన్నత స్థాయి పోలీస్ యంత్రాంగంలోతైన దర్యాప్తు చేపడుతున్న నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో కలకలం నెలకొంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నారనే బలమైన ఆరోపణల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులను అచ్చంపేట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారనే సమాచారం స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామంపై స్పష్టత కోసం వుదయం ప్రతినిధి అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ నాగరాజును ఫోన్ ద్వారా సంప్రదించగా, అచ్చంపేటలో అలాంటి ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు. అదుపులోకి తీసుకున్నట్లు కూడా ఎవరూ లేరని స్పష్టం చేశారు. దీంతో అచ్చంపేటలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ప్రచారంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. అధికారికంగా పోలీసులు ఎలాంటి అరెస్టు లేదా అదుపులోకి తీసుకున్నట్లు ధృవీకరించకపోవడంతో ఈ వ్యవహారంపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 11(వుదయం):**

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు వడ్డేపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన కస కుమార్‌కు రూ.22 వేల, నుచ్చు మల్లమ్మకు రూ.60 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నాయకులు అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తపటి సుధాకర్, నాయకులు నర్సింలు, ఆంజనేయులు, ఎల్లం, గుమ్మడి కుమార్, శ్యామనాథ్, వెంకట్రావు, నరేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే 'భూభారతి'

**వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట చారి**
**చేతిలో పాస్ బుక్, రికార్డుల్లో పేరు, స్వాధీనంలో భూమి ఉన్నవారే అసలైన పట్టాదారులు**
**తాండూరు మండలం చిట్టి ఘనపూర్‌లో ఘనంగా భూభారతి అవగాహన సదస్సు**
**తాండూరు సెప్టెంబర్ 11 వుదయం ప్రతినిధి**



రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'భూభారతి' కార్యక్రమాన్ని రూపొందించిందని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట చారి తెలిపారు. శుక్రవారం తాండూరు మండలం చిట్టి ఘనపూర్ గ్రామంలో సర్పంచ్ విజయ్ పటేల్ అధ్యక్షతన నిర్వహించిన భూభారతి అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట చారిపాల్గొని మాట్లాడారు.చేతిలో పట్టాదారు పాస్ పుస్తకం ఉండి, ప్రభుత్వ రికార్డుల్లో పేరు నమోదుతో పాటు ప్రత్యక్షంగా భూమి స్వాధీనంలో ఉన్నవారే ఆ భూమికి అసలైన హక్కుదారులని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భూ రికార్డుల ప్రక్షాళన, సరిహద్దు వివాదాల పరిష్కారం మరియు అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా హక్కులు కల్పించడానికే ఈ అవగాహన సదస్సులు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ విజయ్ పటేల్ మాట్లాడుతూ.. భూభారతి ద్వారా గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సరిహద్దు తగాదాలు, రికార్డుల తప్పులు నివారించబడతాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సర్వేర్ ఎడి మధుసూదన్, ఈ సదస్సులో స్థానిక ప్రజాప్రతినిధులు, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జె. నాగప్ప తాండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజ్ కుమార్, శరన్ బసప్ప ప్రభాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, వెంకట్ రామ్ రెడ్డి రామచందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అమరేశ్వరి పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమల తయారీ

**సంగారెడ్డి, సెప్టెంబర్ 11:వుదయం.**



పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు తారా ప్రభుత్వ కళాశాల (ఏ), సంగారెడ్డిలో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో 'క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపస్' కార్యక్రమంలో భాగంగా మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.ప్రవీణ మాట్లాడుతూ..ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.ఈకో క్లబ్ కన్వీనర్ డా.బి.సోఫియా రాణి, వైస్ ప్రిన్సిపాల్ డా.సుచిత్రా సింగ్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. "మట్టి వినాయకుడు-పర్యావరణానికి మేలు, మన ఆరోగ్యానికి మేలు" అనే సందేశాన్ని సమాజానికి అందించారు.

# చారిత్రక సంపదను డిజిటలైజ్ చేయాలి

**జ్ఞాన భారత్ మిషన్‌కు ప్రజలు సహకరించాలి**
**– అదనపు కలెక్టర్ నర్సింగరావు**
**గద్వాల, సెప్టెంబర్ 11 (వుదయం కరస్పాండెంట్)**

పురాతన మాన్యుస్క్రిప్టులు, తాళపత్ర గ్రంథాలు, శాసనాలు, గోడలపై లిఖితాలు, ఇతర చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను గుర్తించి డిజిటలైజ్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జ్ఞాన భారత్ మిషన్‌ను చేపట్టిందని అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు తెలిపారు. జిల్లాలోని పరిశోధకులు, చరిత్రకారులు, సాహితీవేత్తలు తమ వద్ద ఉన్న పురాతన గ్రంథాలు, శాసనాలు, ఇతర చారిత్రక ఆధారాలను అందించాలని కోరారు. వాటిని డిజిటలైజ్ చేసి భద్రపరిచిన అనంతరం తిరిగి అందజేస్తామని తెలిపారు. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని 31 యువ పర్యాటక క్లబ్బుల ఆధ్వర్యంలో వివిధ పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామలింగేశ్వర గౌడ్, ఇంటర్ నోడల్ అధికారి హృదయ రాజ్, డీఈఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణమాస భజన సమాప్తి



(సెప్టెంబర్ 11,బషీరాబాద్, వుదయం)

బషీరాబాద్ మండలం జీవంగి గ్రామంలో దళిత కాలనీలో మహాత్మా గాంధీ కూడలి వద్ద శ్రావణ మాస ప్రారంభం నుంచి నెల రోజులపాటు భక్తి శ్రద్ధలతో చేపట్టిన భజన కార్యక్రమం శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గురువారం రాత్రి 10 గంటల నుంచి మరుసటిరోజు ఉదయం 11 గంటల వరకు ఆధ్యాత్మిక చింతనతో జాగారం కొనసాగించారు. శ్రావణ మాస ఆఖరి అమావాస్య పురస్కరించు కొని గృహిణిలు ఇంటి పరిసరాలను శుభ్రం చేయడంలో నిమగ్నమయ్యారు. కన్నుల పండుగగా పల్లకి సేవలో స్వామివారిని ఊరేగించారు. మంత్రోచ్ఛారణల, భక్త జనసందంతో ఆలయ ఆవరణం కిటకిటలాడింది. అన్న ప్రసాద వితరణ చేశారు. చిన్నారులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బసప్ప, ఉప సర్పంచ్ జర్నప్ప, తప్పల మాస్టర్ పోతురాజు సర్వలు, పురుమా చిన్న నరసింహులు, రాముని లక్ష్మప్ప, పోతురాజు భీమప్ప, పురుమారాజు, పురుమా వీరప్ప, గుడ్డమల నాగప్ప, కే మధు, పురుమ సంజీవరావు, పోతురాజు ప్రభాకర్, రాముని లూకాస్, మాజీ సర్పంచ్ రాములు, రాముని ఎంకప్ప, తోట పరశురాం, కొనింద్ల బాలు, కొనినిరి బాలప్ప, రాముని దేవేంద్రప్ప, రామనిరాజు, రాముని నరసప్ప, కొనింద్ల మొగులప్ప, భక్తులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో అవినీతి ఆరోపణలపై కలకలం

**కలెక్టరేట్‌లోనే ఏసీబీ వలలో ఆర్ఐఓ.. రూ.20 వేల లంచం కేసుతో ఇతర శాఖలపై చర్చ**
**రిజిస్ట్రేషన్, ఆర్టీవో, తహసీల్దార్ కార్యాలయాలపైనా ప్రజల్లో అనుమానాలు**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, వుదయం

సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో అవినీతి, లంచాల ఆరోపణలు తరచూ వినిపిస్తున్న నేపథ్యంలో.. జిల్లా పరిపాలనకు కేంద్ర బిందువైన కలెక్టరేట్‌లోనే ఏసీబీ వలలో ఓ అధికారి చిక్కడం కలకలం రేపుతోంది. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయంలో ఆర్ఐఓగా పనిచేస్తున్న గోవిందరాం రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఘటన జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**కలెక్టరేట్‌లోనే లంచం వ్యవహారం**

ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. ఓ ప్రైవేట్ కళాశాల తనిఖీకి సంబంధించి అనుకూల నివేదిక ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందినట్లు తెలుస్తోంది. ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు ప్రణాళిక రూపొందించి, లంచం తీసుకుంటున్న సమయంలో ఆర్ఐఓ గోవిందరాంను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన జిల్లా పరిపాలనా కార్యాలయ ప్రాంగణంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర చర్చకు దారితీసింది.

**ఇతర శాఖలపైనా ప్రశ్నలు**

ఈ ఘటనతో జిల్లాలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, ఆర్టీవో కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న వ్యవహారాలపైనా చర్చ మొదలైంది. భూముల రిజిస్ట్రేషన్లు, వాహనాల పనులు, రెవెన్యూ సేవలు తదితర అంశాల్లో సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఈ సమయంలో లంచాల ఆరోపణలు వినిపిస్తే మరింత ఆందోళన కలుగుతోందని పలువురు అంటున్నారు.అయితే ఇతర శాఖలపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారుల స్పందన, ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

**అనుకూల నివేదిక కోసం డబ్బులు?**

ప్రైవేట్ కళాశాల తనిఖీ అనంతరం అనుకూల నివేదిక ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందినట్లు ఏసీబీ వర్గాల ద్వారా సమాచారం. ఈ నేపథ్యంలోనే అధికారులు వల పన్ని రూ.20 వేల నగదును స్వీకరిస్తున్న సమయంలో ఆర్ఐఓను పట్టుకున్నట్లు తెలుస్తోంది. విద్యా సంస్థల తనిఖీలు, నిబంధనల అమలు, మౌలిక వసతులు, విద్యార్థుల సౌకర్యాలు వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అలాంటి కీలక ప్రక్రియలో లంచం ఆరోపణలు రావడం విద్యాశాఖలో చర్చకు దారితీసింది.

**'ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలా జరిగితే?'**

కలెక్టరేట్‌లోనే ఏసీబీ చర్యలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలకు సేవలందించాల్సిన కార్యాలయాల్లో లంచాలకు తావు లేకుండా పటిష్టమైన నిఘా అవసరమని పలువురు కోరుతున్నారు. 'జిల్లా పరిపాలనకు ప్రధాన కార్యాలయంలోనే ఇలాంటి ఘటన జరిగితే.. సాధారణ ప్రభుత్వ కార్యాలయాల్లో పరిస్థితి ఎలా ఉంది?' అనే చర్చ ప్రజల్లో సాగుతోంది.

**ఏసీబీ వలతో అధికారుల్లో అలజడి**

లంచం తీసుకుంటున్న సమయంలో అధికారి పట్టుబడిన ఘటనతో జిల్లాలోని ఇతర ప్రభుత్వ శాఖల అధికారుల్లోనూ అప్రమత్తత నెలకొంది. ఏసీబీ నిఘా మరింత పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ ఒక్క ఘటన ఆధారంగా ఇతర శాఖల్లోనూ అవినీతి జరుగుతోందని నిర్ధారించడం సాధ్యం కాదు. అయితే రిజిస్ట్రేషన్, ఆర్టీవో, రెవెన్యూ తదితర ప్రజలకు నేరుగా సేవలందించే శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాల్సిన అవసరం ఉందనే డిమాండ్ మాత్రం వినిపిస్తోంది.

**'అవినీతికి అడ్డుకట్ట ఎప్పుడు?'**

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల వ్యవహారాలను అరికట్టేందుకు ఏసీబీ చర్యలు కొనసాగుతున్నప్పటికీ.. ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం వ్యవస్థలో మరింత పర్యవేక్షణ అవసరాన్ని సూచిస్తోందని ప్రజలు అంటున్నారు. కలెక్టరేట్‌లోనే ఏసీబీ వలలో ఆర్ఐఓ చిక్కిన ఘటనతో ఇప్పుడు జిల్లాలో 'అవినీతికి అడ్డుకట్ట ఎప్పుడు?' అనే ప్రశ్న మరోసారి చర్చనీయాంశమైంది. ఏసీబీ దర్యాప్తులో వెలువడే వివరాల ఆధారంగా ఈ వ్యవహారంలో మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆయా శకాలు గట్టిగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# దళితులు నడిచిన చోట శుద్ధి దుర్మార్గం
# బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి




డిహెచ్‌పిఎస్

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):

దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం దుర్మార్గమైన కుల వివక్ష చర్య అని డీహెచ్‌పీఎస్ జిల్లా కౌన్సిల్ మండిపడింది. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వంకేశ్వరం శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడారు. ఇది ఒక వ్యక్తికే కాదు, మొత్తం దళిత సమాజ ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, ప్రభుత్వం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుల వివక్షతో కలుషితమైన మనస్తత్వాలే మారాలని, నేల కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రామస్వామి, బండి శ్రీను, కల్యూరి విష్ణు, బండి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో కీలక తీర్మానం

**ఇళ్లు, వ్యాపార సముదాయాల వివరాలపై సమగ్ర పరిశీలన**

కొండాపూర్ వుదయం.

మండలంలోని మల్కాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పలు కీలక అంశాలపై తీర్మానాలు చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన ఇళ్ల వివరాలతో పాటు వ్యాపార సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన వివరాలను సేకరించి క్రమబద్ధీకరించాలని గ్రామసభలో చర్చించారు. పంచాయతీ పరిధిలోని ఆస్తుల వివరాలను పక్కాగా నమోదు చేయడం ద్వారా గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయాన్ని సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే గ్రామంలో నెలకొన్న అభివృద్ధి అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సభ్యులు సూచించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పంచాయతీ పాలన కొనసాగించాలని నిర్ణయించారు.సర్పంచ్ మామిడిపల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ బలరాం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.



# షాట్ సర్క్యూట్ లో గాయపడిన రొడ్డ బిచ్చన్నను పరామర్శించిన

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ శ్రీధర్ రెడ్డి**

చిన్నంబావి మండలం 11 (వుదయం రిపోర్టర్ )

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో గత మూడు రోజుల క్రితం షాట్ సర్కిట్ లో ప్రమాదంలో ఇల్లు దగ్ధమై ఈ ప్రమాదంలో గాయపడిన రొడ్డ బిచ్చన్న వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయము తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవింద శ్రీధర్ రెడ్డి హాస్పిటల్ దగ్గరకు వెళ్లి రోడ్డ బిచ్చన్నను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి మరియు ప్రమాదం జరిగిన సంఘటన వివరాలను, ప్రమాదంలో నష్టపోయిన ఇల్లు వస్తువుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోడ బిచ్చన్న కు మనోధైర్యం కల్పిస్తూ ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. రోడ్డ బిచ్చన్న త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. రోడ బిచ్చన్న ఆరోగ్య బాగోగుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్లను రోడ బిచ్చన్న కి మెరుగైన వైద్యం అందించాలని బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ గోవింద శ్రీధర్ రెడ్డి డాక్టర్లను ఈ సందర్భంగా కోరారు.

# తపాస్ పల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)



కొమురవెల్లి మండలంలోని తపాస్ పల్లి రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ నీటి మట్టం, నిల్వ వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 0.3 టీఎంసీలు కాగా, గోదావరి నదిలో దేవాదుల వద్ద ప్రవాహాన్ని బట్టి ప్రస్తుతం 0.2 టీఎంసీల నీటిని పంపింగ్ ద్వారా నిల్వ చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతానికి కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేయడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 'ఎల్ నినో' ప్రభావంతో ఏర్పడిన వర్షభావ పరిస్థితుల దృష్ట్యా రిజర్వాయర్‌లోని నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. నీటి కొరత దృష్ట్యా సాగునీటి కోసం కాలువలకు నీటిని విడుదల చేయడం లేదని, ఎగువ పరివాహక ప్రాంత రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని సూచించారు. అనంతరం కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామం, చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామాల గుండా వెళ్లే తపాస్ పల్లి రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో సర్వం బూడిద

**కట్టు బట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం!**
**బెక్కెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయుల అండ**
**నిత్యావసరాల, వంట సామాగ్రి అందజేత**

చిన్నంబావి మండలం 11 (వుదయం రిపోర్టర్ )





చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో రోడ్డ బిచ్చన్న ఇంట్లో ఒక్కసారిగా సంభవించిన షార్ట్ సర్క్యూట్ తో అకుటుంబాన్ని రోడ్డున పడేసింది. కుటుంబ అవసరాల కోసం ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు, వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు మంటల్లో పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. కట్టు బట్టలతోనే ఇంటి నుంచి బయటపడిన ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో నిలిచింది. ఈ ప్రమాదంలో రోడ్డ బిచ్చన్నకు తీవ్ర గాయాలై వనపర్తి ఏరియా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న బెక్కెం గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ అవసరాలకు ఉపయోగపడే వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులను అందజేసి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తమవంతు సహాయాన్ని అందించిన ఉపాధ్యాయుల సేవలను గ్రామస్థులు అభినందించారు. "కట్టుబట్టలతో మిగిలిన కుటుంబానికి.. మానవత్వమే అండగా నిలిచింది" అనేలా ఉపాధ్యాయులు చూపిన సేవా స్ఫూర్తి పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో స్కూలు జిహెచ్ఎం విజయ వర్ధిని, రాధమ్మ, అనిత, సంజీవ్, స్వామి, రవి ఉపాధ్యాయుల సహసాకారంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.

# స్థానిక సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లకు ప్రాతినిధ్యం

**సామాజిక న్యాయం దిశగా ప్రజా ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం: ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

తాండూరు సెప్టెంబర్ 11 వుదయం ప్రతినిధి



సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించేలా మున్సిపాలిటీల చట్టంలో సవరణలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక ముందడుగు అని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ట్రాన్స్‌జెండర్లకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారి హక్కులు, గౌరవం, సాధికారతకు మరింత బలం చేకూరుతుందని అన్నారు.

సమానత్వం, సామాజిక న్యాయం, సమగ్ర ప్రాతినిధ్యం అనే లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో సమానత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి




**శివ్వంపేటలో మాట్లాడుతున్న డాక్టర్ సాయిసౌమ్య...**

వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 11 ....

పోషణ మాసం సందర్భంగా శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పోషణ, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ సాయిసౌమ్య పాల్గొని గర్భిణీలు ప్రతిరోజూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భధారణ నుంచే సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబాలు, సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

# లెప్రసీ రహిత సమాజానికి కృషి చేయాలి

**లెప్రసి శాంపిల్ సర్వే అధికారి డాక్టర్ సంపత్...**
**లెప్రసిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సంపత్.....**

వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 11....



లెప్రసీ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని లెప్రసి శాంపిల్ సర్వే అధికారి డాక్టర్ సంపత్ అన్నారు. శుక్రవారం శివ్వంపేట పీహెచ్సీలో లెప్రసీ (కుష్ఠు) వ్యాధికి సంబంధించిన శాంపిల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే అధికారి డాక్టర్ సంపత్, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సృజన స్థానిక వైద్యాధికారి డాక్టర్ సాయిసౌమ్యతో కలసి పీహెచ్సీలోని లెప్రసీ కేసుల రికార్డులు, నివేదికలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో లెప్రసీ వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సకాలంలో చికిత్స అందించడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. లెప్రసీ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి లెప్రసీ రహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వెంకటేశ్వరచారి, శ్రీనివాస్, సంతోష్ తో పాటు వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

(సెప్టెంబర్ 11, బషీరాబాద్, వుదయం)



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను శుక్రవారం ఉదయం బషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై విఠల్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని మైల్వార్ వాగు నుంచి అదే గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు పక్క సమాచారం అందింది. దీంతో విధి నిర్వహణలో భాగంగా మా సిబ్బంది అనుమతుల పత్రాలను చూపించాలని ట్రాక్టర్ ను నిలిపేందుకు ప్రయత్నించారు. అందుకు నిరాకరిస్తూ ట్రాక్టర్ డ్రైవర్ తొప్పారి శ్రీకాంత్ నిలుపకుండా సిబ్బందిపై ట్రాక్టర్ తో దూసుకొచ్చినట్లు తెలిపారు. పోలీసులు విధులకు ఆటంకం కలిగించిన చోదకుడు, యాజమాని సూర్య ప్రకాశ్ పై చట్ట రిత్యా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# హరిత చైతన్యానికి ప్రతీకగా మట్టి గణనాథులు

**గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ హిత విగ్రహాల రూపకల్పన**

గజ్వేల్, సెప్టెంబర్ 10 (వుదయం ప్రతినిధి)




స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి గణేశ్ విగ్రహాలను స్వయంగా రూపొందించారు. రసాయన ఆధారిత ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని నివారించి, సమాజంలో పర్యావరణ స్పృహను పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థినులు అత్యంత సృజనాత్మకతతో మలిచిన మట్టి విగ్రహాలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం, వైస్ ప్రిన్సిపాల్స్ కమల క్రిస్టియానా, జె. ఉమా రాణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.ఎం. లక్ష్మి, వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు ఆర్. సునీత పరిశీలించి, వారి నైపుణ్యాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా ఎకో క్లబ్ కోఆర్డినేటర్ ఎస్. వీరయ్య మాట్లాడుతూ... వినాయక చవితి వేళ నిర్వహించే 'ఏకవింశతి పత్ర పూజ'లో వాడే 21 రకాల పత్రుల విశిష్టతను వివరించారు. బిల్వ, జిల్లేడు, తుమ్మి వంటి పత్రులలో విశేషమైన మూలికా, ఔషధ గుణాలు దాగి ఉన్నాయని, ఈ సాంప్రదాయ ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద, శాస్త్రీయ ప్రాధాన్యతను విద్యార్థినులకు తెలియజేశారు. విద్యార్థుల్లో హరిత చైతన్యాన్ని రగిలించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎకో క్లబ్ బృందాన్ని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా ప్రశంసించింది.

# విద్యార్థుల ర్యాలీ, మానవహారం

**గోమారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేస్తున్న దృశ్యం....**
**గోమారం చౌరస్తాలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు....**

వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 11 ...

శివ్వంపేట మండలం గోమారం శివారులోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 97ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గోమారం వరకు భారీ ర్యాలీ నిర్వహించి గోమారం చౌరస్తా వద్ద మానవహారం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీఓ 97కు వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు. ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల మొర వినాలని, తమ జీవితాలతో ఆడుకోవద్దని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 97 జీఓను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.






# తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ చాకలి ఐలమ్మ

తాడూరు, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):

భూ పోరాటంతో తెలంగాణ నైజాం సంస్థానంలో చైతన్యం నింపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సీపీఎం తాడూరు మండల కార్యదర్శి అంతటి కాశన్న అన్నారు.తాడూరు మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశన్న మాట్లాడుతూ.. అజ్ఞాతంలో ఉన్న కమ్యూనిస్టు నాయకులకు అన్నం గంపల్లో తీసుకెళ్తే పోలీసులు పట్టుకుంటారని, చాకలి బట్టల మూటల్లో అన్నం తీసుకెళ్లి దళాలకు పెట్టిన ధైర్యశాలి ఐలమ్మ అని కొనియాడారు.భూ వివాదంలో ఓడిన విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి పాలకుర్తిపై అనేకసార్లు దాడులు చేయించాడని, బాబు దొర పోలీసులతో వచ్చి "కమ్యూనిస్టులకు ఎందుకు సాయం చేస్తున్నావు" అని ప్రశ్నిస్తే ఐలమ్మ రోకలి బండతో ఎదిరించిందని తెలిపారు."నీ కాళ్లు మొక్కుత దొరా, నీ బాంచెన్ దొరా" అంటూ బతికిన తెలంగాణ రైతు కూలీలు ఐలమ్మ స్ఫూర్తితో గుతపలు, వడిసెల, తుపాకులతో దొరలపై తిరగబడ్డారని, ఆ మహత్తర తిరుగుబాటుకు ఐలమ్మ సంకేతమని అన్నారు. ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా పట్టి పోరాడి పంటను, భూమిని దక్కించుకుందన్నారు. లొంగి బతకడం కన్నా పోరాడి మరణించడమే మేలని నమ్మిన వీరనారి అని కొనియాడారు.40 వేల ఎకరాల ఆసామీ, 60 గ్రామాలకు అధిపతి అయిన రామచంద్రారెడ్డి, అతని కొడుకు బాబుదొర దుర్మార్గాలను ఎదిరించిన మట్టి మనిషి ఐలమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చంద్రయ్య, రాముడు, భీముడు, కృష్ణుడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో మండల స్థాయి సమీక్షా సమావేశం

మెదక్ జిల్లా వుదయం




నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో రాజిరెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ అధికారి దేవ్ కుమార్ హాజరయ్యారు. ముఖ్యంగా గ్రామాల్లో కరెంటు సమస్య తీవ్రత ఎక్కువగా ఉందని లో వోల్టేజ్ తో కరెంటు సప్లై కావడం జరుగుతుందన్నారు. కరెంటు సమస్యను పరిష్కరించేలా చూడాలని సమావేశంలో సర్పంచులు అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్సులు నందిగామ, నిజాంపే,కల్వకుంట, గ్రామాల వద్ద ఆపేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మండల స్పెషల్ అధికారి మాట్లాడుతూ అధికారులు సమన్యాయ లోపంతో పనులు చేయాలన్నారు గ్రామాలు అభివృద్ధి చెందుతేనే మండలం జిల్లాలు అభివృద్ధి చెందుతాయఅన్నారు. ఈసారి వర్షాలు ఎక్కువ లేనందున నీటిని వృధా చేయవద్దని తాగునీటినీ కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రజినీకాంత్ రెడ్డి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ఏవో సోమలింగారెడ్డి, డాక్టర్ సాయి కృష్ణ, తాహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ కరీముల్లా, సూపర్డెంట్ ముజుద్దీన్, విద్యుత్ ఏఈ గణేష్, ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మి, ఏపీఓ శ్రీనివాస్, సర్పంచులు బొమ్మన మల్లేశం,అందె కొండల్ రెడ్డి, కనక రాజు, రామచంద్రనాయక్,ప్రవీణ్ కుమార్,బాబు నాయక్,అంజమ్మ,శైలజ, మంజుల, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో):**

రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు మిల్లర్ల ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం లేదని, తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే నిరసన చేపట్టామని స్పష్టం చేశారు. మిల్లింగ్ ప్రక్రియలో సహజంగా ఏర్పడే నష్టాలను షార్టేజ్‌గా పరిగణించి చర్యలు తీసుకోవడం వల్ల న్యాయంగా పనిచేస్తున్న మిల్లర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సహజ నష్టాన్ని అక్రమంగా చూడొద్దు**

మిల్లింగ్ సమయంలో బ్రోకెన్, డ్యామేజ్, తాలు, ధాన్యం నాణ్యత, ప్రాసెసింగ్ విధానాల కారణంగా కొంత మేర నష్టం తప్పదని మిల్లర్లు తెలిపారు. ప్రస్తుతం సుమారు 20 శాతం వరకు డ్యామేజ్, వేరియేషన్ సహజంగా ఏర్పడుతుందని, దీనిని షార్టేజ్‌గా పరిగణించకూడదని ప్రభుత్వాన్ని కోరారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలకు తాము వ్యతిరేకం కాదని, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే మిల్లింగ్‌లో సహజంగా ఏర్పడే నష్టాన్ని కూడా అక్రమంగా చూపించి న్యాయమైన మిల్లర్లపై కేసులు నమోదు చేయడం, వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. తనిఖీల పేరుతో అందరినీ ఒకే గాటన కట్టడం వల్ల పరిశ్రమ మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతోందని వాపోయారు.

**పీఎంజీకే విధానంలో మార్పులు అవసరం**

దాదాపు 50 ఏళ్ల క్రితం రూపొందించిన పీఎంజీకే విధానాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించాలని మిల్లర్లు డిమాండ్ చేశారు. ధాన్యం రకాలు, దిగుబడులు, విత్తనాలు, మిల్లింగ్ విధానాల్లో అప్పటితో పోలిస్తే ప్రస్తుతం గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. పాత నిబంధనలతో ప్రస్తుత ధాన్యాన్ని కొలవడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ప్రతి సీజన్‌లో కేటాయించే ధాన్యానికి టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి వాస్తవ అవుట్‌టర్న్ రేషియో ఆధారంగా ప్రభుత్వానికి బియ్యం అప్పగించే విధానం తీసుకురావాలని కోరారు. దీనివల్ల ప్రభుత్వానికి, మిల్లర్లకు ఇద్దరికీ న్యాయం జరుగుతుందన్నారు.

**మిల్లింగ్ చార్జీలు పెంచాలి, బకాయిలు విడుదల చేయాలి**

ప్రస్తుతం రా రైస్‌కు రూ.10, బాయిల్డ్ రైస్‌కు రూ.25గా ఉన్న మిల్లింగ్ చార్జీలను ప్రస్తుత ఖర్చులకు అనుగుణంగా పెంచాలని కోరారు. విద్యుత్, కార్మికులు, యంత్రాల నిర్వహణ, రవాణా తదితర ఖర్చులు భారీగా పెరిగినందున మిల్లింగ్ చార్జీలను రూ.150కు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రావాల్సిన మిల్లింగ్, కస్టోడియన్, డ్రైయేజ్ తదితర బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బకాయిలు రాకపోవడం వల్ల మిల్లులు నడపడం భారంగా మారిందన్నారు.

**డిఫాల్టర్ ముద్రతో అన్యాయం చేయొద్దు**

గోదాముల్లో స్థలం లేకపోవడం, ధాన్యం నాణ్యత, వర్షాలు, లారీలను పంపించినా సరుకు స్వీకరించకపోవడం వంటి కారణాలతో డెలివరీ ఆలస్యం అవుతుందని తెలిపారు. వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మిల్లర్లను డిఫాల్టర్లుగా పేర్కొనడం వల్ల వారి కుటుంబాలు, ప్రతిష్ఠ దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 90 రోజుల గడువు ఇస్తే మిల్లింగ్ పూర్తి చేసి బియ్యం డెలివరీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మిల్లర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం కూడా మిల్లర్లకు రావాల్సిన బకాయిలను చెల్లించి పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. రైతు పక్షపాతిగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను కూడా సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని, మీడియా ద్వారా తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత ప్రతాప్ రెడ్డి, జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట నవీన్ కుమార్, జిల్లా రైస్ మిల్ ఉపాధ్యక్షులు హాకీం రాజేష్, ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి రవికుమార్ కోశాధికారి నరేష్ జిల్లాలోని రైస్ మిల్లర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ కుటుంబానికి రూ.4.21 లక్షల ఆర్థిక సాయం



**రూ.4.21 లక్షల చెక్కు అందజేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సై మధుకర్‌రెడ్డి....**

**వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 11 ....**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శివ్వంపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మహిపాల్ కుటుంబానికి పోలీసు అధికారులు, బ్యాచ్ మేట్స్ అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు, మహిపాల్ బ్యాచ్ మేట్స్ కలిసి రూ.3.21 లక్షలు, శివ్వంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది తరఫున రూ.1 లక్ష కలిపి మొత్తం రూ.4.21 లక్షల ఆర్థిక సాయాన్ని కానిస్టేబుల్ మహిపాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కానిస్టేబుల్ మహిపాల్ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్సై మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతుల తయారీ

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట పీపీ శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శుక్రవారం వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు మట్టి గణపతులు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జ్ఞానమాల మాట్లాడుతూ పర్యావరణం కాపాడాలంటే మట్టి గణపతులను వినియోగించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను వాడొద్దన్నారు. విద్యార్థులు వెంట ఉత్సాహంగా మట్టి గణపతులను తయారు చేశారు చిన్నారి విద్యార్థులందరికి వినాయక చవితి సందర్భంగా హెచ్ఎమ్ మేడం గారు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా మట్టి గణపతిని వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మహేందర్, రమేష్, రవీందర్ రెడ్డి, సుచరితరాణి, శ్రీనివాసాచారి, విజయ, రజిత, వెంకటస్వామి, ప్రవీణ్, వందన, ప్రణయ్, రోజా, శిరీష, శ్వేత, సౌజన్య పాల్గొన్నారు.

# బంజారా సోదరుల ముందస్తు అరెస్టు



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో బంజారా హక్కుల కోసం చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో నిజాంపేట పోలీసులు బంజారా నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. బంజారా సోదరుల ఐక్యత సంక్షేమం కోసం ఎల్లవేళలా తమ కృషి చేస్తామన్నారు.మా హక్కులు నెరవేయించేంతవరకు ఈ పోరాటం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ నాయక్, మంగ్యా నాయక్, రాజు నాయక్, సుభాష్ నాయక్, లు ఉన్నారు.



# ముదిరాజ్ కులస్తుల ముందస్తు అరెస్టు

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలం ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో నిజాంపేట పోలీసులు ముదిరాజ్ కులస్తులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకుడు, ఉపసర్పంచ్ గేరిగంటి బాబు మాట్లాడుతూ.. అరెస్టులు, నిర్బంధాలతో ముదిరాజ్ ఉద్యమాన్ని అణచలేరన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటస్వామి, జాల పోచయ్య, కృష్ణ, శివకుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం: ఆర్డీఓ అర్చన

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**

మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలని ఆర్డీఓ అర్చన పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్, ఎకోక్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ అర్చన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 60 గ్రామాల్లో పర్యావరణ చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం



చుట్టామని, మట్టి వినాయకుల ప్రయోజనాలపై గ్రామాల్లో చిత్రపటాల ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల వినూత్న ఆలోచనను అభినందించారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని, గ్రామస్థాయికి చైతన్య కార్యక్రమాలను తీసుకెళ్లాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన అవగాహన చిత్రపటాలను పరిశీలించిన అనంతరం అధ్యాపకుల సమక్షంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు లేరు: కొట్టాల యాదగిరి



**గజ్వేల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ కోసం పోరాడిన నిరుద్యోగులు, సబ్బండ వర్గాల ఆకాంక్షలు నెరవేరలేదని టీఆర్ఎస్ పార్టీ (తెలంగాణ రక్షణ సేన) రాష్ట్ర నాయకుడు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొట్టాల యాదగిరి విమర్శించారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏటిగడ్డ కిష్టపూర్ ఆర్‌అండ్ఆర్ కాలనీలో శుక్రవారం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్లన్నసాగర్ భూనిర్వాసితుల త్యాగాల ఫలితంగానే ప్రజలకు తాగునీరు అందుతోందని, కానీ ఆ నిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నమ్మించి మోసం చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం హామీలిచ్చి దగా చేస్తోందని మండిపడ్డారు. సొంత ఊరును, భూములను వదులుకున్న నిర్వాసితులు ఉపాధి లేక, రావాల్సిన ప్యాకేజీలు అందక అనాథలుగా జీవిస్తున్నారని ఆరోపించారు. కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని, ఉద్యమకారులు, నిరుద్యోగులు తమకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పగిడాల శ్రావణి, విజయలక్ష్మి, ఎంపీటీసీ నర్సింలు, కూరాకుల శ్రీకాంత్, లింగని రాజు, కనకరాజు, నాంపల్లి, స్వామి, మధు, కుమార్, అశోక్, కనకసేన తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి



**అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: తాండూర్ ఆర్డీఓ అనిత**

**తాండూర్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తాండూర్ ఆర్డీఓ అనిత ఆదేశించారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో శాంతి సమావేశం నిర్వహించారు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.

గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు శాంతియుతంగా జరిగేలా నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని ఆర్డీఓ అనిత కోరారు. నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ధర్మాజీపేట ఉపాధ్యాయుడికి జిల్లా ఉత్తమ పురస్కారం

**దుబ్బాక, సెప్టెంబర్ 11, వుదయం:**

దుబ్బాక మండలం ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఆర్. శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా విద్యాశాఖ అధికారి సి. రమేష్, డిసిఈబి చైర్మన్ డి. చక్రపాణి, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ పి. రామస్వామి, డీఎస్ఓ రాజమౌళి పాల్గొన్నారు. గణిత బోధనలో వినూత్న పద్ధతులు, విద్యార్థులను పోటీ పరీక్షలకు తీర్చిదిద్దడంలో శ్రీనివాస్ రెడ్డి విశేష కృషి చేస్తున్నాడు. ఇటీవల శ్రీ మేధా ఫౌండేషన్‌కు జిల్లా నుండి ఎంపికైన ఏకైక విద్యార్థి ధర్మాజీపేట పాఠశాలకు చెందినవాడు కావడం, ఆ విద్యార్థి గణితంలో 80 శాతం మార్కులు సాధించడం ఆయన బోధనా పటిమకు నిదర్శనం. ఈ పురస్కారం పాఠశాలకే గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక మండల విద్యాధికారి జోగు



ప్రభుదాస్, పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ సాదత్ అలీ, పల్లె శ్రీనివాస్ గౌడ్, కె. వెంకట కృష్ణమాచారి, కె. శ్రీకాంత్, పి. బాలకృష్ణ, ఆర్. పద్మావతి, వి. శైలజ, ఎస్. దినేష్, సిహెచ్. చంద్రశేఖర్, వహీద్, సిఆర్పి టి. నవీన్ కుమార్, ఏ. రేణుక, వి. కావ్య, వార్డు కౌన్సిలర్లు అభినందనలు తెలిపారు.

# బాలికను వేధించిన వ్యక్తిపై ఫోక్ కేసు

**యాలల ఎస్సై విట్టల్ రెడ్డి**

**యాలాల సెప్టెంబర్ 11 వుదయం ప్రతినిధి:-**

కళాశాలకు వెళుతున్న ఓ విద్యార్థిని వేధిస్తున్న ఓ వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి కళాశాలకు వెళుతుంది. ఆ సమయంలో పెద్దముల్ మండలం మారేపల్లి తండాకు చెందిన పీర్య నాయక్ వేధిస్తున్నడని, ఫోన్ ద్వారా ఫోన్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థిని వేధింపుల గురిచేస్తున్నాడని తల్లిదండ్రులు యాలాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చేశారని తెలిపారు. విద్యార్థి ని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పీర్యా నాయక్ పై శుక్రవారం ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై విటల్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభ వార్షికోత్సవాన్ని శుక్రవారం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఈ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ నోడల్ అధికారి వెంకటరమణ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వామి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో అత్యధిక ప్రతిభ



కనబరిచిన విద్యార్థులకు, క్విజ్ పోటీలు, ఇతర కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నోడల్ అధికారి వెంకటరమణ చేతుల మీదుగా బహుమతులు, అవార్డులు అందజేశారు. కళాశాల అధ్యాపకులు వి. మదన్ మోహన్ రెడ్డి, గౌస్ మొయినుద్దీన్, బండి నరసింహ, గుంటి గోపి, జానయ్య, పద్మజ, వినోద్, విష్ణు, ప్రవీణ్, రామ్మోహన్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించి సందేశాలతో ఉత్తేజపరిచారు. విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలతో ఆహ్లాదపరిచారు. ప్రిన్సిపాల్ స్వామి స్వాగతం పలికారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ రామకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాముడును ఈ సందర్భంగా అభినందించారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

**సీపీ రష్మీ పెరుమాళ్**

**సిద్దిపేట, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)**



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత దృష్ట్యా మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ మార్గదర్శకాలను పాటించాలని స్పష్టం చేశారు. రహదారులు, కాలిబాటలకు ఆటంకం కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని, ప్రతి మండపం వద్ద సీసీటీవీ కెమెరాలు, ప్రత్యేక వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మైకులు, డీజేలకు అనుమతి లేదని, ఇతర మతాల మనోభావాలు దెబ్బతినేలా వివాదాస్పద వ్యాఖ్యలు, పాటలు ప్రసారం చేయకూడదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అనుమతితో పాటు అగ్నిప్రమాద నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సోషల్ మీడియా పుకార్లను నమ్మవద్దని, అత్యవసర సమయాల్లో 'డయల్ 112'ను సంప్రదించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# కలెక్టరేట్ ఎదుట రైస్ మిల్లర్ల భీకర ధర్నా

**డిమాండ్లు నెరవేర్చే వరకు విశ్రమించబోమని హెచ్చరిక!**

**సిద్దిపేట, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)**

రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట 'రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లుల యాజమాన్యాలు, ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వా నిరసన వైఖరికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ నిరసన కార్యక్రమంలో గజ్వేల్ ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.బి. ప్రభాకర్ గుప్తా పాల్గొని మాట్లాడుతూ... రైస్ మిల్లర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని ఘాటుగా డిమాండ్ చేశారు. రైస్ మిల్లింగ్ రంగాన్నే నమ్ముకుని వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ అధికారులకు అందజేశారు. ఈ ధర్నాలో జిల్లాలోని వివిధ ప్రాంతాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్' ప్రారంభం

**- బ్రాండ్ అంబాసిడర్లుగా హర్భజన్ సింగ్, సురేష్ రైనా**

**- 32 జట్లు, 127 మ్యాచ్‌లు..**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, 2026:**

భారత సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి చేర్చే లక్ష్యంతో 'ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్' రెండో సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. తొలి సీజన్‌తో పోలిస్తే దాదాపు మూడు రెట్ల విస్తృతితో దేశవ్యాప్తంగా 32 జట్లు, 127 మ్యాచ్‌ల భారీ షెడ్యూల్‌ను లీగ్ నిర్వాహకులు ప్రకటించారు. ప్రముఖ క్రికెట్ దిగ్గజాలు హర్భజన్ సింగ్, సురేష్ రైనా బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వీక్షకులకు చేర్చేందుకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, స్క్రీనాక్స్, మైఆసియా వంటి సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్



గంగాధర్ రాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను ప్రజలు గుర్తించేలా చేయడానికి ప్రయత్నించేవాళ్లమన్నారు. ఇప్పుడు మా వద్ద 32 జట్లు ఉన్నాయన్నారు. చాలా జట్లలో చిన్న చిన్న పట్టణాల నుంచి ఆటగాళ్లు వచ్చారన్నారు. సీజన్ 2 ప్రత్యేకత ఇదేనన్నారు. ఈ సందర్భంగా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మాట్లాడుతూ లీగ్ ఎంత పెద్దదైతే అంత ఎక్కువ మంది యువ ఆటగాళ్లకు గుర్తింపు దక్కే అవకాశం ఉంటుందన్నారు. ఎందుకంటే, ఇది అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లకు పెద్ద వేదికపై తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. సీజన్ 2 ఇంత భారీ స్థాయిలో విస్తరిస్తున్న తరుణంలో ఈ ప్రయాణంలో భాగస్వాములు కావడం, ఈ క్రీడను మరింత విస్తృతమైన ప్రేక్షకులకు చేర్చడంలో సహాయపడటం మాకెంతో ఉత్సాహాన్నిస్తోందని తెలిపారు. మా అనుబంధం ఆటగాళ్లకు, జట్లకు క్రీడకు మరింత గుర్తింపును తెస్తుందని, దేశవ్యాప్తంగా మరింత మంది యువ క్రికెటర్లు ఈ క్రీడలో తమకూ ఒక స్థానం ఉందనే నమ్మకాన్ని కలిగించేలా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైఆసియా ప్రతినిధి నూరుల్ అమీన్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక్క సీజన్‌కు మాత్రమే పరిమితమైన స్పాన్సర్‌షిప్ కాదన్నారు. భారతదేశంలో సాఫ్ట్‌బాల్ క్రికెట్ వృద్ధిపై పెట్టిన దీర్ఘకాలిక పెట్టుబడి అని స్పష్టం చేశారు. జాతీయ, అంతర్జాతీయ టెలివిజన్ ప్రేక్షకులకు అందించేందుకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ అధికారిక ప్రసార భాగస్వామిగా ఉంది. దేశవ్యాప్తంగా 1500 పైగా స్క్రీన్లలో ఈ మ్యాచ్‌లను ప్రదర్శించడానికి స్క్రీనాక్స్ అధికారిక స్క్రీనింగ్ భాగస్వామిగా వ్యవహరించనుంది. ఇక అంతర్జాతీయ లీగ్‌గా విస్తరించడంతో పాటు వాణిజ్య పరంగా క్రీడా ప్రాపర్టీగా తీర్చిదిద్దే బాధ్యతతో మైఆసియా వ్యూహాత్మక భాగస్వామిగా జతకట్టింది. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి, ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బీహెచ్ అనిల్ కుమార్, వైస్ చైర్మన్ సంజీవ్ సింగ్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**



ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు తేదీలతో మరణ ధృవపత్రాలు జారీ చేసిన ఘటనలో అచ్చంపేట మండలం బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శి వి. రమేష్ బాబును కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సస్పెండ్ చేశారు దినపత్రికల్లో వచ్చిన "ఒక్కరికీ రెండు ధృవపత్రాలు" వార్తలపై డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ జరిపి నివేదిక ఇచ్చారు. రమేష్ బాబు 01.08.2024 నుంచి కార్యదర్శిగా ఉండగా ఈ తప్పిదం జరిగింది. ఆన్‌లైన్‌లో రెండుసార్లు, రిజిస్టర్‌లో ఒకసారి నమోదు చేసినట్లు తేలింది. విధుల్లో నిర్లక్ష్యం, రికార్డుల నిర్వహణలో అలసత్వంపై CCA రూల్స్ 8(1) ప్రకారం చర్య తీసుకున్నట్లు డీపీఓ శ్రీరాములు తెలిపారు.

# తోర్నాల్‌లో పాండురంగ మందిర నిర్మాణం



**వుదయం మనూర్ సెప్టెంబర్:11**

సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ నియోజకవర్గ,మనూరు మండలం, తోర్నాల్ గ్రామం ఎస్సీ కాలనీలో, పాండురంగ మందిర్ పైసలాతో మైక్ సెట్ ఇప్పించడం జరిగింది.పాండురంగ భక్తులు చాలా సంతోషం వ్యక్త పరచడం జరిగింది. పాండురంగ భక్తులు కొన్ని సంవత్సరాల కోరిక మేరకు గౌరవ సర్పంచ్ గారు మైక్ సెట్ ఇప్పించినందుకు కృతజ్ఞత తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ సర్పంచ్ సాంగమేష్ పాటిల్ గారికి పండరినాథ్ భక్తులు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగారెడ్డి పటేల్ గారు ఉప సర్పంచ్ వినోద అంబోజి గారు మెట్టు నర్సింలు గారు రాహుల్ పటేల్ గారు విజేందర్ రెడ్డి గారు అర్జున్, సంగయ్య స్వామి, శేఖర్, హపేజ్, కేకే నర్సింలు, గణపతి, పుండ్లిక్, శర్నప్ప, సతీష్ మరియు మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాలుగొని హర్షం వ్యతం చేశారు.

# ఎస్సీ కాలనీలో నూతన బోర్ మోటార్ ప్రారంభం



**- మనూరు మండలం బోరంచ గ్రామంలోని ఎస్సీ కాలనీలో**

**- వుదయం, మనూరు సెప్టెంబర్:11**

సంగారెడ్డి,జిల్లా, నారాయణఖేడ్ నియోజకవర్గ,మనూరు మండలం, గ్రామం,బోరంచ,గ్రామంలో ఎస్సీ కాలనీ,చర్చి,వద్ద తాగునీటి,ఎద్దడిని, నివారించేందుకు నూతనంగా,బోర్ మోటార్‌ను అమర్చారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ బీరప్ప, పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఆధ్వర్యంలో ఈ మోటార్‌ను బిగించి నీటి సరఫరాను ప్రారంభించారు.ముఖ్యాంశాలు:ప్రాంతం:బోరంచ గ్రామం, ఎస్సీ కాలనీ (మనూరు మండలం)ప్రతినిధులు: సర్పంచ్ బీరప్ప, పంచాయతీ కార్యదర్శి సంతోష్వివరాలు: స్థానిక ఎస్సీ కాలనీ వాసుల నీటి ఎద్దడిని తీర్చేందుకు కొత్త బోర్ మోటార్ బిగించి నీటి సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, కార్యదర్శితో పాటు పలువురు గ్రామ పుర ప్రముఖులు, కాలనీవాసులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

# చలో అసెంబ్లీకి ముందే లంబాడి నేతల అరెస్ట్



**వట్‌పల్లి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీకి బయలుదేరిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. జాతీయ అధ్యక్షుడు దాసు రామ్ నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో 5 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి, తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా మార్చాలని, సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వట్‌పల్లి మండల అధ్యక్షుడు సుభాష్ నాయక్, మండిర్యాల తండా మాజీ సర్పంచ్ దీప్లా నాయక్ పాల్గొన్నారు.

# ఐడీఓసీ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి



*** జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి)**

ఐ డి ఒ సి సముదాయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న ఐ డి ఓ సి భవనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ ఛాంబర్, మినిస్టర్ ఛాంబర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్స్, వాటర్ ఆర్వో ప్లాంట్ వైరింగ్ తదితర పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు వెంటనే అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే మీటింగ్ హాల్లో స్క్రీన్ ఏర్పాటు చేయాలన్నారు. భవనం బయట హార్టికల్చర్ వారు గ్రీనరీ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్ . అండ్.బి.ఈ.ఈ.వెంకటరమణ , డి.ఈ.రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18–55 ఏళ్ల బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

*** ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 11:-వుదయం**

జిల్లాలోని బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందించేందుకు ఇంటిలిజెంట్ ఇందిరమ్మ కుట్టు మిషన్ల పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంపిణీకి అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన మహిళలు http:// tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ దరఖాస్తుదారుల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల లోపు ఉండాలని, నిరుద్యోగ మహిళలు, వితంతువులు, నిరాధారణులు గుర్తించిన వికలాంగులు, ఒంటరి, ను సంబంధిత వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని కుల, ఆదాయ, నివాస, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యార్హతలు, టైలరింగ్ శిక్షణ, అనుభవం తదితర ధ్రువీకరణ పత్రాలతో గ్రామీణులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ ప్రాంతవాసులు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# చింతలపల్లిలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు



**పూడూర్ సెప్టెంబర్ 12, (వుదయం ప్రతినిధి)**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చింతలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో 'పోషణ మాసం' (పోషకాహార వారోత్సవాలు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ, సూపర్‌వైజర్, గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీడీపీఓ, సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు వంటి పోషక విలువలున్న ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. శిశువులకు ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాల తోపాటు బలవర్ధకమైన అనుబంధ ఆహారాన్ని అందించాలని అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో శాస్త్రోక్తంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి, పౌష్టికాహారాన్ని తినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సీడీపీఓ, సూపర్ వైజర్ , అంగన్వాడీ టీచర్ లక్ష్మి దేవి , ఆశా వర్కర్ అండాలు , ఆయా సుగుణమ్మ,గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన గణపతి ప్రతిమల పంపిణి



**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి సెప్టెంబర్ 11**

విత్తన గణపతిని పూజిద్దాం _ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే కాన్సెప్ట్ తో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విత్తన గణపతి ప్రతిమలను శుక్రవారం రోజు కొండపాక మండల హరితసేన కోఆర్డినేటర్లు అయిన మహిపాల్ రెడ్డి,దోమల దుర్గాప్రసాద్ లు పంపిణి చేసారు. బీఆరెస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ , బిఆర్ఆర్ ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డి, నాయకులు పాండు గౌడ్ పాల్గొన్న ఈ కార్యక్రమం లో కొండపాక మండల తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి తో పాటు , మండల బీఆరెస్ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ కు,మాజీ ఎంపీపీ ర్యగల్ల సుగుణ దుర్గయ్య, హెచ్ కె ఆర్ టోల్ప్లాజా మేనేజర్ అశోక్ , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రంగాచారి, సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కార్యాలయ వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్, బీఆరెస్ నాయకులు జువ్వన్నా కనకరాజు, రంగదాంపల్లి శ్రీనివాస్ లకు ఈ విత్తన గణపతి ప్రతిమలను అందజేశారు.

# జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా చేతుల మీదుగా

**-అశ్విని చంద్రశేఖర్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రదానం**

**దేవరకద్ర మండలం న్యూస్ 11 వుదయం ప్రతినిధి**




దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. పాలమూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్ నగర్ లోని అంధుల ఆశ్రమం పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిరా ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రగతికి, విద్యాభివృద్ధి కి విశేష కృషి చేస్తున్న అశ్విని చంద్రశేఖర్ జిల్లా సీనియర్ జడ్జి డి.ఇందిరా గారి చేతుల మీదుగా దుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న లయన్ అశ్విని చంద్రశేఖర్ ను లయన్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నటరాజ్, పాలమూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి యతిరాజ చారి, ప్రోగ్రామ్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కో చైర్మన్ శ్రీహరి, సభ్యులు ప్రసాద్, సుబ్రహ్మణ్యం, అశోక్ కుమార్ లు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.

# కల్వకుర్తి మోటార్లు బంద్: బిఆర్ఎస్



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో దాగుడుమూతలు ఆడుతోందని మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నా ఎత్తిపోతలకు 24 గంటల విద్యుత్ ఇవ్వలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఉదయం కొద్దిసేపు మోటార్లు నడిపి రాత్రికి కరెంట్ కట్ చేస్తున్నారని, మోటార్లను ఆన్ చేస్తూ ఆఫ్ చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకే ఐదు మోటార్లు ఉన్నాయని, వాస్తవంగా పనిచేసేది ఒక్క మోటారేనని, ఇష్టానుసారంగా నిలిపివేయడం వల్లే మొదటి లిఫ్టులో మోటారుకు మరమ్మతులు వచ్చాయని తెలిపారు. ఒక్క మోటారుతో కాలం వెళ్లదీస్తున్నారని, అన్ని మోటార్లను పూర్తి సామర్థ్యంతో రాత్రింబవళ్లు నడపాలని డిమాండ్ చేశారు.సాగునీరు అందకపోతే రైతులకు జీవన్మరణ సమస్య ఏర్పడుతుందని, రైతులకు నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మోటార్లు ఆపితే రైతులతో కలిసి ప్రతి పంపింగ్ స్టేషన్ వద్ద టెంట్లు వేసి వంటావార్పు చేస్తామని, అక్కడే నిఘా పెడతామని మాజీ మంత్రులు హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రోజుకు 10 టీఎంసీల కృష్ణా జలాలను పెన్నా బేసిన్ వరకు తరలిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు ఆరు రోజులకు ఒక టీఎంసీ కూడా దక్కని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను తరలిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని, ఏపీ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారా అని శ్రీనివాస్ గౌడ్ నిలదీశారు.ఏపీకి చెందిన రిటైర్డ్ సాగునీటి అధికారిని తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సలహాదారుగా నియమించడంపై అనుమానాలు ఉన్నాయని, చంద్రబాబు సలహా మేరకే నియమించారా? తెలంగాణ ముఖ్యమంత్రికి తెలంగాణ కంటే ఆంధ్ర ప్రయోజనాలే ముఖ్యమా? అని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును అర్థం చేసుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డికి రెండున్నరేళ్లు పట్టిందని, సామాన్య రైతుకు ఉన్న అవగాహన కూడా ఆయనకు లేదని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు 90 శాతం పూర్తయినా మూడేళ్లలో 3 కిలోమీటర్ల కాల్వ కూడా తీయలేదని, పనులను వేగవంతం చేయకుండా కాలయాపన చేస్తోందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తాము పాదయాత్ర చేస్తామని ప్రకటించగానే అధికారులు పరుగులు పెట్టి మోటార్లు ఆన్ చేశారని హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.

ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనపై చూపుతున్న శ్రద్ధలో పదో వంతు కూడా పాలమూరు రైతులపై లేదని, మూసీలో కమిషన్ల కోసమే ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు. రైతుల గురించి నిజంగా పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరేనని, రేవంత్ రెడ్డి సొంత మండలంలోనే రైతులు విద్యుత్ కోసం హైవే దిగ్బంధనం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

# తండాలో పోషణ మాసం కార్యక్రమం

**చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం అంగన్‌వాడీ టీచర్ సరోజ**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**



మండల కేంద్రం దౌల్తాబాద్ పరిధిలోని తండాలో అంగన్‌వాడీ టీచర్ సరోజ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.

చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని అంగన్‌వాడీ టీచర్ సరోజ తెలిపారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా చేర్చాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల బరువు, ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన పోషకాహారం అందించడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.పౌష్టికాహారంపై కుటుంబాల్లో అవగాహన పెంచడంతో పాటు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా చిన్నారులకు అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టని పాలకులు

*** అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలకే పరిమితం**

*** బీజేపీ మాజీ మండల మాజీ అధ్యక్షుడు లు కిషన్, భూపాల్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు కుమ్మరి స్వామి**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**



ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకోవడానికే పరిమితమవుతున్నాయని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కిషన్,భూపాల్‌రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు కుమ్మరి స్వామి విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచులు, ఎంపీటీసీల నుంచి ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి వరకు ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులేనని, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలిమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కిషన్‌భూపాల్‌రెడ్డి, స్వామి పలు ఆరోపణలు చేశారు. తెలంగాణ ఉద్యమానికి ముందు, ఆ తర్వాత ఆస్తుల్లో వచ్చిన మార్పులపై ప్రజలకు వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆస్తులు, ప్రజాధనం వినియోగంపై కూడా పారదర్శకత అవసరమని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకునే బదులు తమ ఆస్తులు, ఆదాయ వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు.ప్రజా సమస్యలపై పోరాడాలిఅసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు చూపాల్సిన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలకు దిగడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని వారు అన్నారు. రాజకీయ నాయకులు సంయమనం పాటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రజలు అన్ని రాజకీయ పార్టీల పనితీరును నిశితంగా గమనిస్తున్నారని, ఎన్నికల సమయంలో తమ ఓటుతో తగిన సమాధానం చెబుతారని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని కిషన్‌భూపాల్‌రెడ్డి, కుమ్మరి స్వామి తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలో సంక్షేమ విజయం

**తెలకపల్లి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**



మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండ పర్వతాలు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతోందన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా అర్హులైన వారికి కూడా వివిధ గ్రామాల్లో రేషన్ కార్డులు అందజేస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, ఉప సర్పంచులు శ్రీనివాసులు, బాలగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. రవీందర్ రెడ్డి, ఆర్. రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనాన్ని తెరపైకి తెస్తున్న బీఆర్ఎస్

*** దళితుల ఆత్మగౌరవాన్ని కించపరుస్తోంది**

*** కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి**

**గద్వాల, సెప్టెంబర్ 11 (వుదయం కరస్పాండెంట్)**




అంటరానితనాన్ని మళ్లీ తెరపైకి తెస్తూ బీఆర్ఎస్ దళితుల ఆత్మగౌరవాన్ని కించపరుస్తోందని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి విమర్శించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో అంటరానితనాన్ని రూపుమాపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే.. బీఆర్ఎస్ మాత్రం దానిని మళ్లీ ప్రోత్సహించేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు దళితులు వెళ్లిన సందర్భంగా పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేశారనే ఆరోపణలు దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యగా అభివర్ణించారు.దళితులను అవమానిస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆయన.. దళితులు రచించిన రాజ్యాంగం వల్లే పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.దళిత ముఖ్యమంత్రి, స్.. దళితులకు ఏం చేసిందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ రామేశ్వరమ్మ, జనరల్ సెక్రెటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, ఉప్పరి బసవరాజు, మోహిన్ జహంగీర్, ఇమాన్యుయెల్, ధరూర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కాదిది.. మృత్యుకుహారం!

**గట్టు సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)**



గట్టు-మాచర్ల రహదారిపై ప్రయాణించడమంటే మృత్యువు నోట్లే వేలు పెట్టడమే! ఆర్అండ్‌బీ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ఈ రహదారి ప్రమాదాల కాసారంగా మారింది. పెరిగిపోయిన కంపచెట్లు రోడ్డును ఆక్రమించడంతో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. రాత్రివేళల్లో ఎదురుగా వచ్చే లైట్ల వెలుగులో అంచులు కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధి కారుల వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తమవు తోంది. ఇప్పటికైనా అధికారులు యుద్ధప్రాతిపదికన ముళ్లపొదలను తొలగించకపోతే, ఆర్అండ్‌బీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# అంతులేని చీకట్లు.. ఎండిపోతున్న చేలు!

**దరూర్, సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)**



ఒకవైపు కంటిమీద కునుకు లేకుండా చేసే అప్రకటిత విద్యుత్ కోతలు.. మరోవైపు పంప్‌సెట్ల ప్రాణాలు తీస్తున్న తక్కువ వోల్టేజీ దెబ్బ.. తీరా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వారాల తరబడి పట్టించుకోని విద్యుత్ అధికారుల అలంకారప్రాయ వైఖరి! వెరసి గద్వాల నియోజకవర్గంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. నమ్ముకున్న పంటలు చేతికి రాక, వేలకు వేలు పోసి పోయించిన బోర్లు నీళ్లందించక అన్నదాతలు రోడ్డున పడ్డారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గురువారం దరూర్ మండల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించి, రణరంగంగా మార్చారు.పంటల ప్రాణం తీస్తున్న 'లోవోల్టేజీ' రాక్షసి! ఆందోళనలో పాల్గొన్న బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి ప్రభుత్వ, విద్యుత్ శాఖల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "వ్యవసాయానికి నాణ్య మైన విద్యుత్ ఇస్తున్నామని చెప్పే ప్రభుత్వ పెద్దల మాటలు క్షేత్రస్థాయిలో పూర్తిగా నీటిమూటలయ్యాయి. సరిపడా విద్యుత్ అందక పచ్చని పైర్లు కళ్లముందే ఎండిపోతు న్నాయి. లోవోల్టేజీ ఉచ్చుకు వ్యవసాయ మోటార్లు కాలిపోతుంటే, ఆ నష్టాన్ని భరించలేక రైతులు ఆర్థికంగా కుదేలవుతు న్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను పునరుద్ధరించడంలో అధికారులు అనుసరిస్తున్న బద్ధకం రైతుల పాలిట శాపంగా మారింది" అని ఆమె విరుచుకు పడ్డారు. చీకట్లోనే సాహసం.. అర్ధరాత్రి పొలాల్లోనే ప్రాణాలు! పగటిపూట కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అస్తవ్యస్త పరిస్థితుల వల్ల రైతులు అర్ధరాత్రి వేళల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి పొలాలకు వెళ్లాల్సి వస్తోందని స్నిగ్ధ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వెలుతురు లేని చీకటి రాత్రుల్లో విషస ర్పాలు, తేళ్ల నడుమ మోటార్లు వేసేందుకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన డిమాండ్లు నియోజకవర్గవ్యాప్తంగా లోవోల్టేజీ సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలి. కాలిపోయిన ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌నూ అత్యవసర ప్రాతిపదికన వెంటనే మార్చాలి. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'ను సమర్థవంతంగా వర్తింపజేయాలి. అధికారుల దిగింపు.. గడువు నిబంధన! రైతుల ఆగ్రహజ్వాలలు, నాయకుల ఘాటు హెచ్చరికలతో విద్యుత్ శాఖ దిగొచ్చింది. సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎస్ఈ అబ్దుల్ కరీం, డిఈ రవి ప్రసాద్ ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి రెండు రోజుల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు తాత్కాలికంగా ధర్నా విరమిం చారు. ఇచ్చిన మాట తప్పితే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి, కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, బీజేవైఎం, కిసాన్ మోర్చా నాయకులు వందలాది మంది రైతులు పాల్గొన్నారు

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు...!



రెండు చేతులు కోల్పోయిన వ్యక్తి పరిస్థితి దయనీయం...!
--క్యాన్సర్ తో బాధపడుతున్న భార్యకు తక్షణ వైద్యం అందించాలి
--సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్

నారాయణపేట
సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి)

నారాయణపేట మండలం ఏక్లాస్పూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ కోరారు.ఏక్లాస్పూర్కు చెందిన మాణిక్యప్ప వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఇటీవల ఒక్క ఉదయం బండి వద్దకు వచ్చిన సమయంలో ఒక్కసారిగా కిందపడిపోయి గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.మాణిక్యప్ప భార్య క్యాన్సర్తో బాధపడుతున్నారని, వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుండటంతో పేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆమెకు ఉచిత వైద్యం, అవసరమైన ఆపరేషన్ చేయించాలని కోరారు. మాణిక్యప్ప తమ్ముడు మాసప్ప ఏక్లాస్పూర్ సమీపంలో విద్యుత్ తీగలు తగలడంతో రెండు చేతులను కోల్పోయారు. ఇద్దరు పిల్లలతో ఉన్న మాసప్ప కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉండటంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.మాసప్పకు పింఛన్ కోసం నాలుగేళ్లుగా ప్రయత్నిస్తున్నప్పటికీ అధికారులు స్పందించలేదని సర్పంచ్ తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. మాసప్పకు వెంటనే పింఛన్ మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే మాణిక్యప్ప భార్యకు ఉచిత వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఒకే కుటుంబంలో ఒకరు మృతి చెందడం, మరో వ్యక్తి రెండు చేతులు కోల్పోవడం, మృతుడి భార్య క్యాన్సర్తో బాధపడుతుండటంతో ఆ కుటుంబం తీవ్ర దయనీయ పరిస్థితుల్లో ఉందని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏక్లాస్పూర్లోని ఈ బాధిత కుటుంబాలకు తక్షణమే పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, వైద్య సహాయం అందించాలని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ: అయిజ



* వైద్య సేవలు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణపై సమగ్ర పరిశీలన

అయిజ
సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)

అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. సంధ్యా కిరణ్మయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ఆరోగ్య కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.ఓపీ సేవలు, మందుల నిల్వలు, ల్యాబొరేటరీ సేవలు, వ్యాక్సినేషన్, ఎన్‌సీడీ కార్యక్రమాలు, ప్రసవ సేవలపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో, ఆన్‌లైన్ పోర్టల్స్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. పీహెచ్‌సీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతమైన సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు. పీహెచ్‌సీ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లను గుర్తించి వెంటనే సరిదిద్దుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట ఎస్‌వో తీర్మల్‌రెడ్డి, డీపీఎచ్ఎన్ఓ వరలక్ష్మి ఉన్నారు.

# 18–55 ఏళ్ల బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

* ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 11:-వుదయం



జిల్లాలోని బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందించేందుకు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంపిణీకి అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన మహిళలు http://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 15 చివరి తేదీ అని తెలిపారు.దరఖాస్తుదారుల వయస్సు 18 నిండి 55 సంవత్సరాల లోపు ఉండాలని, నిరుద్యోగ మహిళలు, నిరుపేదలు, నిరాధారణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులు,అనాథ మహిళలకు,టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.నివాసం, కులం, ఆదాయం, ఆధార్, విద్యార్హత, టైలరింగ్ శిక్షణకు సంబంధించిన ధ్రువపత్రాలు, తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత తప్పనిసరి అని, ఎక్కువ దరఖాస్తులు వస్తే కనీస విద్యార్హత ఐదవ తరగతి పాసైన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణులకు 1.50 లక్షలు, పట్టణ వాసులకు రెండు లక్షల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో బీసీ స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కాదని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు దరఖాస్తులను సంబంధిత వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని కుల, ఆదాయ, నివాస, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యార్హతలు, టైలరింగ్ శిక్షణ, అనుభవం తదితర ధ్రువీకరణ పత్రాలతో గ్రామీణులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ ప్రాంతవాసులు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# గట్టు ప్రగతి శిల్పికి ఘన వీడ్కోలు!




* కర్తవ్య దీక్షకు సలాం.. ఎంపీడీవో చెన్నయ్య సేవలపై ప్రశంసల జల్లు

గట్టు
సెప్టెంబర్ 11 (వుదయం బ్యూరో)

నిబద్ధతతో కూడిన నిరంతర సేవలు, ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగిన పరిపాలనతో గట్టు మండల సమగ్రాభి వృద్ధిపై తనదైన ముద్ర వేసిన ఎంపీడీవో చెన్నయ్యకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రముఖులు అత్యంత వైభవంగా వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న ఆయనను ఘనంగా సన్మానిం చేందుకు మండల కేంద్రంలో నిర్వహించిన ఈ వీడ్కోలు సమావేశం ఆత్మీయ అనుబంధాలకు నిదర్శనంగా నిలిచింది.ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణమే స్పందిస్తూ, మండలంలో ప్రగతి ఫలాలను క్షేత్రస్థాయికి చేర్చడంలో ఎంపీడీవో చెన్నయ్య కనబరిచిన కార్యదీక్ష అభినంద నీయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గట్టు సర్పంచ్ ఎం. నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యు. శ్రీనాథ్, విశ్రాంత ఎంఈఓ సత్యనారా యణ, క్లాస్ 1 కాంట్రాక్టర్ కృష్ణమూర్తి, నాయకులు బోయ దేవన్న, ఎరుకలి తిమ్మప్ప తదితరులు పాల్గొని ఆయనతో ఉన్న జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం చెన్నయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన భవిష్యత్ పదవీకాలాభ్యాసం అత్యున్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఖాజా మునిద్దీన్ ఇదే వేదికపై గట్టు మండల నూతన ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఖాజా మునిద్దీన్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతమిచ్చేలా శ్రమించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వీడ్కోలు స్వాగత ఘట్టాల మేళవింపుగా సాగిన ఈ వేడుక మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బీజేపీది ద్వంద్వ వైఖరి.. చరిత్రను వంచించొద్దు



- అవసరాన్ని బట్టి ముస్లిం లీగ్‌తో జతకట్టిన చరిత్ర వారిది
- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):

నేడు దేశభక్తి, జాతీయవాదం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. తమ రాజకీయ పూర్వ చరిత్రను గుర్తు చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్ అన్నారు. అవసరాన్ని బట్టి గతంలో ముస్లిం లీగ్‌తో రాజకీయ భాగస్వామ్యాలు చేసిన చరిత్ర బీజేపీ పూర్వీకులకు ఉందని, అలాంటప్పుడు కాంగ్రెస్‌పై బురదజల్లే హక్కు ఆ పార్టీకి లేదని విమర్శించారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో హిందూ మహాసభ సింధ్ ప్రావిన్స్‌లో ముస్లిం లీగ్‌తో కలిసి సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న విషయాన్ని చరణ్‌గౌడ్ గుర్తుచేశారు. బెంగాల్‌లో శ్యామాప్రసాద్ ముఖర్జీ ముస్లిం లీగ్ భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారని పేర్కొన్నారు. నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్‌లోనూ ముస్లిం లీగ్‌తో రాజకీయ భాగస్వా అవసరాన్ని బట్టి పొత్తులు పెట్టుకున్న చరిత్రను మరుగునపెట్టి ఇప్పుడు కాంగ్రెస్‌కు దేశభక్తి, జాతీయవాదంపై పాఠాలు చెప్పడం ద్వంద్వ వైఖరేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రత, లౌకిక విలువలను కాపాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగిందని తెలిపారు. హిందువులు, ముస్లింలు కాంగ్రెస్‌కు రెండు కళ్లలాంటివారని, మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు బదులు ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకెళ్లే విధానమే కాంగ్రెస్‌దని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరించి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని బీజేపీ నేతలకు చరణ్‌గౌడ్ సూచించారు.

# వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో వ్యాధులపై నిఘా



* ఫీవర్ విత్ రాష్, ఏఎఫ్‌పీ కేసుల గుర్తింపుపై వైద్యాధికారుల పరిశీలన

గద్వాల సెప్టెంబర్ 11 (వుదయం కరస్పాండెంట్)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సంధ్య కిరణ్మయి ఆదేశాల మేరకు జిల్లాలో వ్యాధులపై నిఘా, అనుమానాస్పద కేసుల ముందస్తు గుర్తింపు చర్యల్లో భాగంగా శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సందర్శించారు.డా. జి. రాజు, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ రాజ్యలక్ష్మి, సబ్‌యూనిట్ అధికారి శివన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా జ్వరంతో కూడిన దద్దుర్లు, అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలిసిస్ లక్షణాలతో ఉన్న అనుమానాస్పద కేసులపై ప్రత్యేకంగా పరిశీలన చేపట్టారు.జ్వరం, దద్దుర్లు వంటి లక్షణాలతో వచ్చే చిన్నారులను వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా పరిశీలించి అనుమానాస్పద కేసులను సకాలంలో గుర్తించి ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. చిన్నారుల్లో AFP లక్షణాలను ముందుగానే గుర్తించడం, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, కేసుల నమోదు, సమాచారాన్ని ఆరోగ్యశాఖకు చేరవేయడం వంటి అంశాలను అధికారులు పరిశీలించారు.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా వ్యాధులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు చేపట్టడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

* పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
* సర్పంచ్ పంజ స్వామి

దౌల్తాబాద్,
సెప్టెంబర్ 11 (వుదయం):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గాజులపల్లి గ్రామ సర్పంచ్ పంజ స్వామి సూచించారు. గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన.. పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని కోరారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, గుడ్లు, అన్నం తదితర పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా అందించాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందితేనే వారు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించగలరని సర్పంచ్ పేర్కొన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం, దాని నాణ్యతపై సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమ్‌కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కమ్మరి నరేష్, మదారి సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



– జిల్లా స్పెషల్ ఆఫీసర్ రామలింగేశ్వర గౌడ్

అయిజ
సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)

గద్వాల జిల్లా అయిజమండలంలోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్ రామలింగేశ్వర గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయిజ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ అధ్యక్షతన మండల స్థాయి సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రామలింగేశ్వర గౌడ్ హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచనల మేరకు మండలంలోని గ్రామాల్లో ప్రజారోగ్యం, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం తదితర అంశాలపై సమీక్షించారు. పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు వీధిలైట్లు, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ రామలింగేశ్వర గౌడ్, ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.సమావేశంలో మండల, గ్రామస్థాయి అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# సాగు మెళకువలపై అవగాహన సదస్సు




పూడూరు మండలం
సెప్టెంబర్ 12,(వూదయం )

వికారాబాద్ జిల్లా మంచన్ పల్లి రైతు వేదిక లో గ్రామ సర్పంచ్ రాఘవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పై శిక్షణ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కక్కునూరి శ్రీనివాస్ రెడ్డి ,వారు మాట్లాడుతూ డివిజన్ లో ఆత్మ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) పథకం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, విలువ ఆధారిత పంటలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. ఆత్మపథకం ముఖ్య ఉద్దేశం రైతు కేంద్రంగా, డివిజన్ స్థాయిలో వ్యవసాయ అనుబంధ శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి రైతులకు సాంకేతిక సేవలు అందించడం. జరుగుతుందనితెలియ చేసారు

వ్యవసాయ సహాయ సంచాలకులు అరుణ, మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు లో పాటించవలసిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ వికే శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ నేపథ్యంలో వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటల్లో చీడపీడల ఉధృతి, పోషక లోపాలు నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు.వరి పంట:* ప్రస్తుతం దుబ్బు దశలో ఉన్న వరిలో కాండం తొలుచు పురుగు, ఆకుముడత, బీపీహె చ్ (సుడిదోమ) నివారణ, యూరియా వాడకంలో జాగ్రత్తలు. మరియు పత్తి పంట:పై గులాబీ రంగు పురుగు, రసం పీల్చే పురుగుల నివారణ, హెచ్ డి పి ఎస్ పత్తిలో మెపిక్వాట్ క్లోరైడ్ వాడకం పై సూచనలు. మొక్కజొన్న & కంది: కత్తెర పురుగు నివారణ, మొక్కలు పసుపు రంగులోకి మారడం సూక్ష్మ పోషకాల పిచికారీ. గురించి చెప్పాడము జరిగింది. ఈ కార్యక్రమం లో పూడూరు వ్యవసాయ అధికారి రజిత , ఎ ఇ ఓ లు,ఆత్మ బి టి ఎం,మరియు రైతులు పాల్గొన్నారు.

# పగటిపూట వీధిదీపాలు: విద్యుత్ వృథా



* "విద్యుత్ పొదుపుపై పట్టింపు లేని అధికారులు, ప్రజాప్రతినిధులు"

కోహీర్
సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి )

తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (TGSPDCL) పరిధిలో విద్యుత్ దుర్వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో జలవిద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడంతో, విద్యుత్‌ను ఆదా చేయాలని అధికారులు ప్రజలను కోరుతుంటే, మరొకవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా విద్యుత్ వృథా అవుతోంది.ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ప్రధాన జలాశయాల్లో నీటిమట్టం పాతాళానికి పడిపోయింది. నాగార్జునసాగర్, జూరాల వంటి కీలక ప్రాజెక్టులలో జలవిద్యుత్ ఉత్పత్తి దాదాపు శూన్యస్థాయికి చేరింది. దీనివల్ల పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర సరఫరా అందించడం విద్యుత్ శాఖకు పెద్ద సవాలుగా మారింది. అవసరం లేని సమయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించుకోవాలనిTGSPDCL విజ్ఞప్తి చేస్తోంది.అయితే, విద్యుత్ శాఖ విజ్ఞప్తులకు భిన్నంగా సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని పలు గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలకు ఆన్‌ఆఫ్ (OnOff) సిస్టమ్ లేదా టైమర్ స్విచ్‌లను అమర్చకపోవడంతో, వీధిదీపాలు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి.పగటివేళల్లో కూడా వీధిదీపాలు వెలగడం వల్ల విద్యుత్ సరఫరా తీవ్రంగా వృథా అవుతోంది. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగానే ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మండలంలోని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి విద్యుత్ స్తంభానికి ఆన్‌ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేసి, పగటిపూట విద్యుత్ వృథాను నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు.

# దళితుల జోలికొస్తే.. బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరిక

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):



దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోరంచు శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. మావల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులను అవమానించేలా వ్యవహరించడం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను ఖండించారు. దళితులను అవమానించే చర్యలు కొనసాగితే వచ్చే ఎన్నికల్లో గట్టి సమాధానం చెబుతామని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుదుర్పాక సురేష్‌కుమార్, కోరాటి ప్రభాకర్, అట్ల గోవర్ధన్‌రెడ్డి, రెండ్ల రాజన్న, ఆత్రం శంకర్, గోస్కూర్ రాజేందర్, వేముల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



* పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
* సర్పంచ్ పంజ స్వామి

దౌల్తాబాద్,
సెప్టెంబర్ 11 (వుదయం):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గాజులపల్లి గ్రామ సర్పంచ్ పంజ స్వామి సూచించారు. గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన.. పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని కోరారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, గుడ్లు, అన్నం తదితర పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా అందించాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందితేనే వారు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించగలరని సర్పంచ్ పేర్కొన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం, దాని నాణ్యతపై సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమ్‌కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కమ్మరి నరేష్, మదారి సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# గణపతి ఉత్సవాలకు పోలీసుల నిబంధనలు తప్పనిసరి



– సంగా రెడ్డి రూరల్ ఎస్ ఐ S. మధుసూదన్ రెడ్డి,

సంగారెడ్డి వుదయం

సంగా రెడ్డి మరియు కంది మండలలాలోని గ్రామాల ప్రజలకు తెలిజేయునది ఏమి అనగా గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించాలని అయిజ ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి సూచించారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేని డీజేలు, అధిక శబ్దం, రాత్రి వేళల్లో లౌడ్‌స్పీకర్ల వినియోగం చేయరాదని హెచ్చరించారు. ఊరేగింపు, నిమజ్జనం పోలీసుల సూచించిన మార్గం, సమయాల్లోనే నిర్వహించాలని, విద్యుత్, అగ్నిప్రమాద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు.

# విష్ణు ఉన్నత పాఠశాలలో వినాయక చవితి, హిందీ భాషా దినోత్సవ వేడుకలు



హత్నూర

విష్ణు ఉన్నత పాఠశాలలో శుక్రవారం వినాయక చవితి, హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ హిందీ కవి తులసీదాస్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందీ భాష ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి, హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయించి పూజలు నిర్వహించారు. బీవీఆర్ఐటీ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ఎండీ బాపిరాజు, ఏవో సురేష్ సమక్షంలో కార్యక్రమం జరిగింది.

# తెలంగాణ CS, సెక్రటరీలకు నోటీసులు

దండేపల్లి:
సెప్టెంబర్ 11 (వుదయం విలేకరి)



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల పరిధిలో గల వెంకటాపూర్,వందుర్ గూడ గ్రామ పంచాయతీలను ఒక్కటే గ్రామ పంచాయతీ వెంకటాపూర్ గా కొనసాగించే విషయంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గతంలో శాసనసభ,ప్రభుత్వం దృష్టికి తప్పుడు నివేదికలు పంపిన అధికారులను గుర్తించి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని,తదనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ఈ విషయాన్ని లెజిస్లేచర్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశీలించేలా చూడాలని ఆదేశాలు జారీ చేసి సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హై కోర్టు ఆదేశాలను అమలు పరిచి మాకు న్యాయం చేయాలని అనేక సార్లు ఉన్నత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ అధికారుల నుండి ఏ మాత్రం స్పందన రాకపోవటం వలన తప్పనిసరి పరిస్థితుల్లో కోర్టు ధిక్కరణ కేసు వేయాల్సి వచ్చిందని పిటిషనర్ కోవ దౌలత్ రావు మొకాశి పేర్కొన్నారు

ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దాన కిషోర్ (పంచాయతీరాజ్) లకు వివరణ ఇవ్వాలని శుక్రవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసి నాలుగు వారాలకు వాయిదా వేసినట్లు ఆయన తెలిపినారు.ఈ సందర్భంగా పిటిషనర్ కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూ రెండు గ్రామ పంచాయతీలను కలిపి ఒకటే గ్రామపంచాయతీగా వెంకటాపూర్ కొనసాగించాలని, ప్రభుత్వనికి,లెజిస్లేచర్ కు తప్పుడు నివేదికలు ఇచ్చి వందుర్గూడను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిన అధికారులపై కోర్టు ఆదేశాల ప్రకారం సత్వరమే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# చట్టం చెప్పింది కాదని... మనస్సాక్షి గుచ్చింది కాబట్టి చేశాడు!




*** అక్షరాలను వదిలేసిన చిన్నారి కోసం అడవి దాటి వెళ్లిండు... గట్టు మండలంలో ఒకే ఒక్కడు మన 'చెనయ్య'!**
*** అధికారం మారినా ఆ సేవల ముద్ర మారదు... బదిలీ వేళ ఎంపీడీవోకు కన్నీటి వీడ్కోలు!**

**గట్టు సెప్టెంబర్ 11 (వుదయం కరస్పాండెంట్)**

ఏసీ గదులు, సంతకాల పత్రాలు, సమీక్షల హంగామా... ఇవీ చాలామంది అధికారుల దినచర్యలు! కానీ, గట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చెనయ్య శైలి వేరు. ప్రభుత్వ జీతం తీసుకుంటున్నాం కదా అని సరిపెట్టుకోలేదు. బడిబాట పట్టిన ప్రతి చిన్నారిలో తన బిడ్డను చూసుకున్నారు. అనాథలను అక్కున చేర్చుకుని అక్షరాల నిచ్చెన వేశారు. అలాంటి ఆదర్శ అధికారి వనపర్తి జిల్లాకు బదిలీ కావడంతో గట్టు మండలం మూగబోయింది. బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి, అశ్రునయనాల నడుమ సత్కరించారు. బడి గంట మోగితే చాలు... ఆయన నిఘా నేత్రాలు జాగృతం! ఒక్క పిల్లాడు వరుసగా ఐదు రోజులు తరగతి గదిలో కనిపించకపోతే చాలు... ఎంపీడీవో కార్యాలయం సైరన్ మోగినంత పనయ్యేది! ఫైళ్లను పక్కనబెట్టి, గ్రామీణ యంత్రాంగాన్ని ఉసిగొలిపి, నేరుగా ఆ విద్యార్థి ఇంటి గడప తొక్కించేవారు. పేదరికం నెపంతో చదువుకు దూరం చేద్దామనుకున్న తల్లిదండ్రులకు ఆత్మీయంగా కౌన్సెలింగ్ ఇచ్చి, పిల్లల చేతికి మళ్లీ పుస్తకాలు అందించే వరకు ఆయనకు నిద్ర పట్టేది కాదు. ఆయన పట్టుదల ముందు మండలంలోని డ్రాపౌట్ల సంఖ్య మోకరిల్లింది. అనాథ చిన్నారుల పాలిట 'పెద్దదిక్కు'! బడి బయటి పిల్లలు, కంటికి రెప్పలా కాపాడే నాథుడు లేని అనాథలు, పాక్షిక అనాథల పట్ల చెనయ్య చూపిన చొరవ అసామాన్యం. వారిని కేవలం గణాంకాలుగా చూడకుండా, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో చేర్పించి, వారికి విద్యతో పాటు భద్రతను అందించారు. ఏ వేదికైనా, ఏ ప్రభుత్వ సమావేశం నిర్వహించినా ఆయన అజెండాలో మొదటి అంశం "బాలల హక్కులుపిల్లల చదువు" మాత్రమే ఉండేది. బదిలీ స్థానానికే... ఆయన సేవలకు కాదు! హుకుం జారీ చేసే అధికారులు వేలమంది ఉంటారు... కానీ బాధ్యతను భుజానెత్తుకునే నాయకుడు ఒక్కడే ఉంటాడు, ఆయనే చెనయ్య" అని సభలో పాల్గొన్న ప్రతినిధులు భావోద్వేగంతో కొనియాడారు. అధికారిగా స్థానం మారినా, గట్టు మండలంలో ఆయన వేసిన సేవా ముద్ర కలకాలం నిలిచిపోతుందని కొనియాడారు. వనపర్తి జిల్లాలోనూ ఆయన ఇదే నిబద్ధతతో పనిచేసి మరెందరో చిన్నారుల జీవితాల్లో భాస్కరుడిలా వెలగాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో మండల ప్రాథమిక విద్య పరిరక్షణ వేదిక కన్వీనర్ సద్దాల ఆంజనేయులు, కోకన్వీనర్ వీరేష్ గౌడ్, మామిడి పూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొని చెనయ్యను దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలి

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో శుక్రవారం జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపిఎస్, జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 112 కాల్స్ కి త్వరతగతిన స్పందించాలని అన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకొని,వారి పురోగతి కి కృషి చేయాలన్నారు. కేసుల నమోదు,దర్యాప్తు, నేరస్థుల వివరాల నిర్వహణ, డేటా సమన్వయంలో సీసీటీఎన్ఎస్ ను సమర్థవంతంగా వినియోగించి పనితీరును మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో మరింత అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, కాగజ్ నగర్ డిఎస్పి వాహీదుద్దీన్, ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.18 వేల కనీస వేతనం కోసం ఆశాల చలో అసెంబ్లీ

**అనుమతి కోరినా పట్టించుకోలేదు..**
**మహిళలపై పోలీసుల దౌర్జన్యం**
**ఆశాలపై మగ పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారంటూ BRTU ఆగ్రహం**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**
కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆశా వర్కర్లు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ర్యాలీ నిర్వహించేందుకు ముందుగానే పోలీసులకు అనుమతి కోరుతూ వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని BRTU నాయకులు ఆరోపించారు.
అయితే ఇదే సమయంలో CITU, కొన్ని BC సంఘాలకు ధర్నాలకు అనుమతి ఇచ్చి, BRS-BRTU అనుబంధ సంఘాల కార్యక్రమాల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్ మండిపడ్డారు. "హామీలు అమలు చేయాలి.. లేదంటే రేవంత్‌రెడ్డి గద్దె దిగాలి" అంటూ ఆశా వర్కర్లు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి కదిలారు.
ఈ క్రమంలో పోలీసులు ఆశా వర్కర్లను అడ్డుకుని అరెస్టులు చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. మహిళా కార్యకర్తలని కూడా చూడకుండా కొందరు పురుష పోలీసులు దురుసుగా వ్యవహరించారని, ఇష్టారీతిన దుర్భాషలాడుతూ ఎక్కడపడితే అక్కడ పట్టుకుని అరెస్టు చేశారని BRTU నేతలు ఆరోపించారు. పోలీసుల తోపులాటలో పలువురు మహిళలకు గాయాలయ్యాయని, కొందరి దుస్తులు చిరిగిపోయాయని తెలిపారు.పోలీసుల చర్యలతో ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి సొమ్మసిల్లి పడిపోయారని నాయకులు పేర్కొన్నారు. మహిళలపై ఇలాంటి వ్యవహారం గతంలో ఎన్నడూ చూడలేదని రాంబాబు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాదిగా అరెస్టు చేసిన ఆశా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ..
ఆశా వర్కర్లు ఏళ్లుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నారని, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్, ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, P. నారాయణ, V. మారయ్య, వాణి, యాదమ్మ, మంజుల, శైలజ, సమత, స్వరూప, రేణుక, మహేష్ దేశ్‌పాక్, నర్సింగం, రమేష్, సాయి, నగేష్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్‌కు ఫ్లైఓవర్.. లేదంటే బైపాస్!

**- నరేష్ జాదవ్ డిమాండ్‌కు జూపల్లి స్పందన.. వెంకట్‌రెడ్డికి లేఖ**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**
గుడిహత్నూర్ వద్ద ఎన్‌హెచ్-44పై ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ చేసిన డిమాండ్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. జవహర్‌నగర్-డోంగర్‌గావ్ మధ్య ఫ్లైఓవర్ నిర్మాణం లేదా బైపాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి లేఖ రాశారు.గుడిహత్నూర్ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో, స్థానిక గ్రామాలకు వెళ్లే కనెక్టింగ్ రోడ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని నరేష్ జాదవ్ పేర్కొన్నారు. జాతీయ రహదారిపై వేగంగా వెళ్లే భారీ వాహనాలతో పాటు స్థానిక వాహనాలు, పాదచారులు ఒకే ప్రాంతంలో రాకపోకలు సాగించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందన్నారు.గుడిహత్నూర్ వాస్తవ



పరిస్థితులకు అనుగుణంగా రహదారి డిజైన్, ఎంట్రీ-ఎగ్జిట్ మార్గాలను పునఃపరిశీలించాలని, క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. జవహర్‌నగర్-డోంగర్‌గావ్ మధ్య ఫ్లైఓవర్ లేదా ప్రత్యామ్నాయంగా బైపాస్ నిర్మాణానికి ఫీజిబిలిటీ స్టడీ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాల కంటే ఏ నిర్మాణ వ్యయమూ ఎక్కువ కాదని, రహదారి ప్రజల భద్రతకు ఉపయోగపడాలి తప్ప ప్రాణాలకు ముప్పుగా మారకూడదని నరేష్ జాదవ్ స్పష్టం చేశారు.

# కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స కళాశాలలో అకడమిక్ వేడుక



*** ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు డాక్టరేట్లు**

**కామారెడ్డి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):-**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు యువ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రతిష్టాత్మక డాక్టరేట్ పట్టాలను సాధించి కళాశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారు. జూవాలజీ విభాగానికి చెందిన డా. మల్సూర్ తిరుమల, కెమిస్ట్రీ విభాగానికి చెందిన డా. కోరే శ్రీనివాస్ లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వేర్వేరు అంశాలపై పీహెచ్‌డీ పట్టాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. జూవాలజీ విభాగానికి చెందిన డా. మల్సూర్ తిరుమల.. సీనియర్ ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్ పర్యవేక్షణలో 'స్టడీస్ అండ్ వాటర్ క్వాలిటీ అండ్ అసెస్మెంట్ ఆఫ్ మెటల్ ఇన్ వేరియస్ టిష్యూస్ ఆఫ్ ఫిష్ ఫ్రం కాచాపూర్ లేక్ కామారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు. ఇదే కాకుండా ఇదే సమయంలో తన సతీమణి డా. వనజ కూడా డాక్టరేట్ సాధించడం విశేషం. అలాగే కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం రంగమ్మపల్లి గ్రామానికి చెందిన కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కోరే శ్రీనివాస్.. ప్రొఫెసర్ పి. సరితా రెడ్డి మార్గదర్శకత్వంలో "ఎన్‌మిథైల్‌బెంజైలమైన్‌తో రూపొందించిన ద్వి, త్రి లోహ సంశ్లిష్టల సంశ్లేషణ, వర్ణపట, డీఎన్ఏ పరస్పర చర్యలు, జీవశాస్త్ర అధ్యయనాలు" అనే అంశంపై సమగ్ర పరిశోధనను పూర్తి చేసి రసాయనశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. డాక్టర్ తిరుమల మల్సూర్, డాక్టర్ కోరే శ్రీనివాస్ ల కృషి, పట్టుదల, పరిశోధనా నిబద్ధత కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ కొనియాడారు. భవిష్యత్తులో వారు మరిన్ని పరిశోధనలు చేపట్టి అధ్యాపక రంగానికి, విద్యార్థి లోకానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నూతన డాక్టరేట్లు సాధించిన ఇద్దరు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక మండపాల నిర్వాహకుల పీస్ మీటింగ్..



**మంచిర్యాల /రామకృష్ణాపూర్/ సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి)**
వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖకు, మునిసిపల్, విద్యుత్ శాఖ లకు ఆన్‌లైన్‌లో సమాచారం అందించాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై శ్రీధర్, కమీషనర్ మురళీ కృష్ణ , విద్యుత్ అధికారులు తెలిపారు. శుక్రవారం వినాయక మండపాల నిర్వాహకులతో పీస్ మీటింగ్ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన-నిమజ్జనం తేదీలు, సమయాలు, వాహన వివరాలను policeportal.tspolice.gov.inలో నమోదు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు సమాచారం అందించాలని, ఉత్సవాలను పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వహకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ , పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దాతలారా మా కూతురు ప్రాణాలు కాపాడండి

**తొర్రూరు, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**
హృదయ శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించుకుంటున్న తోరూర్ మండలానికి చెందిన నాంచారి మడూరు గ్రామస్తులు పాము సత్యనారాయణ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నారు. తన కూతురు జన్మించినప్పుడే ఆమె గుండెకు హోల్ పడిందని వైద్యులు తెలిపారు అని అన్నారు. గౌతమికి రెండవ కూతురు జన్మించిన అనంతరం తన కూతురు గౌతమికి ఊపిరితిత్తుల నుండి గుండెకు వెళ్లే పైపులైను మూసుకుపోయిందని వైద్యులు తెలిపారని అన్నారు. హైదరాబాదులోని ప్రముఖ 5 ఆసుపత్రులు తిరిగిన తన కష్టం ఫలించకపోవడంతో చివరికి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందని అక్కడ వైద్యులు పరీక్ష చేసి 25 లక్షల ఖర్చు వస్తుందని తెలిపారు అని అన్నారు. ఒక ప్రముఖ దాత ద్వారా 10 లక్షలు సమకూర్చాయని మరో 14 లక్షలు అయితే తన కూతురికి మరోసారి గుండె ఆపరేషన్ చేస్తే బతికే అవకాశాలు ఉన్నాయని వైద్యులు తెలిపినట్లుగా తన మనసులోని బాధను వెళ్ళబుచ్చారు. ఈనెల 18వ తేదీ ఆపరేషన్ చేయించే తేదీని నిర్ణయించాలని అన్నారు. దాతలారా నా కూతురు గౌతమికి ఉన్న ఇద్దరు చిన్న పిల్లల ముఖం చూసి మీకు తోచిన



సహాయాన్ని పెద్ద మనసు చేసుకొని మీకు తోచిన సహాయాన్ని అందించాలని కోరుతున్నాను. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా అందించేందుకు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నీ వేడుకుంటామని అన్నారు. మిగతా పూర్తి వివరాలు ఒక ప్రకటన ద్వారా మీకు అందజేస్తున్నాం. మీకు తోచిన సహాయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా, బ్యాంకు ఖాతా ద్వారా లేదా ఫోన్పే ద్వారా అయినా ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నాం. ఫోన్ పే లేదా జి, పే నెంబర్ 9618672042. లేదా పేరు. గజవెల్లి గౌతమి, ఇండియన్ బ్యాంక్ .ఖాతా నెంబర్ 8096760904.ఐఎఫ్ఎస్సి కోడ్. ఐడి ఐబి 0006120. మీ వీలు ప్రకారంగా పైన ఇచ్చిన సమాచారం కు దేనికైనా ఆర్థిక సహాయం చేసి నా కూతురు ప్రాణాలు నిలబెట్టండి.

# ఉపాధ్యాయుల కృషితోనే విద్యారంగంలో జిల్లా ముందంజ



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**
**మంచిర్యాల/సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులలో నమ్మకం పెంపొందించేందుకు ఉపాధ్యాయుల అంకితభావం ప్రధాన కారణమని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తిలో కీలకమైన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ అదే లక్షణాలను విద్యార్థులలో పెంపొందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతికత ఆధారంగా ప్రతి ఒక్కరికీ నేర్చుకునే అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను, సాంకేతికతను నేర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందు వరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, ఎన్.ఎం.ఎం.ఎస్. ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్.ఎస్.సి. ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అసలు పాలకవర్గం ఉందా?




**-మున్సిపల్ కమిషనర్ సహకరించకపోతే మీము ఏమి చేసేది?**
**-క్యాతన్‌పల్లి చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యా రాణి**
**మంచిర్యాల /రామకృష్ణాపూర్/ సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి)**

మున్సిపాలిటీలో పాలకవర్గానికి, అధికారులకు మధ్య సమన్వయం కొరవడుతోందని క్యాతన పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గణేష్ మండపాలు, ఆలయాల పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు కౌన్సిలర్లు ఫోన్ చేసినప్పటికీ స్పందన సరిగా ఉండటం లేదని ఆమె ఆరోపించారు.RK1 క్లబ్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశం సందర్భంగా వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లతో కలిసి ఆమె మాట్లాడుతూ.. ప్రతి వార్డు నుంచి కౌన్సిలర్లకు, తనకు ఫోన్లు వస్తున్నాయి. గణేష్ మండపాలు, ఆలయాల వద్ద పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఫోన్ చేసి బ్లేడ్ ట్రాక్టర్ పంపించి శుభ్రం చేయాలని కోరితే, కమిషనర్ నుంచి పంపొద్దని చెప్పారని సిబ్బంది అంటున్నారని పేర్కొన్నారు.బి ఆర్ ఎస్, సిపిఐ పార్టీ ల కౌన్సిలర్లవి వార్డులు కావా? ప్రజలు మమ్మల్ని గెలిపించింది పనిచేయడానికే కదా? అని ఆమె ప్రశ్నించారు. అధికారులు సహకరించకపోతే తాము ప్రజలకు ఎలా సమాధానం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు.కౌన్సిలర్లు ఫోన్ చేసినప్పుడు గతంలో వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపేవారని, ప్రస్తుతం పరిస్థితి మారిందని ఆమె అన్నారు. ఆలయాలు, గణేష్ మండపాల వద్ద శుభ్రత లేకపోతే పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.అధికారుల తీరుపై ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని చైర్‌పర్సన్ తెలిపారు. మున్సిపాలిటీ వ్యవహారాల్లో తమకు సమాచారం లేకుండా సమావేశాలు నిర్వహించడం, అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలపై కూడా ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. మాకు వ్యక్తిగత సమస్యలు ఏమీ లేవని వార్డుల్లో ప్రజలకు పనులు జరగాలని ఆమె స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ లేబర్ల నియామకం, కుక్కలు, కోతులు, ఆవుల సమస్యలు తదితర అంశాలపై కౌన్సిల్‌లో తీర్మానాలు చేసినప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదని ఆమె ఆరోపించారు. మున్సిపల్ సిబ్బంది విషయంలోనూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు, పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించినప్పటికీ మున్సిపాలిటీలో పనులు ముందుకు సాగకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.22 మంది సభ్యులం ఒక్కటిగానే ఉన్నామని,ప్రజల కోసం కలిసి పనిచేస్తామని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే వివిధ పార్టీలు అని గెలిచాక అందరం కలిసే పని చేయాలని అన్నారు.

# మైనర్ బాలిక తో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 11 (వుదయం న్యూస్):**
మైనర్ బాలిక తో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ రమణమూర్తి శుక్రవారం సాయంత్రం తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ధర్మపురికి చెందిన బాధితురాలి తల్లి తన కూతురుకి ఆరోగ్యం బాగా లేక పోవడంతో లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్ కి చెందిన పెండెం సతీష్ జాతకాలు చూసి బాగు చేస్తాడని తెలిసి ఈనెల 8 పెండెం సతీష్ వద్దకు రాగ ఇదే అదును అనుకుని ఆ అమ్మాయి(బాధితురాలు)ని ఒంటరిగా పూజ రూమ్ పక్కన బయట వైపు తీసుకెళ్ళి అసభ్యకరంగారు. ఈ విషయాన్నీ తల్లి తండ్రులకి చెప్తే చంపుతానని బెదిరించగా బాదితురాలు ఆ రోజు ఎం చెప్పలేదు. తిరిగి ఈనెల 10 అమ్మాయి ఈ విషయం తల్లి తండ్రులకి చెప్పగా, అమ్మాయి తల్లి లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.ఈ కేసును సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలపై, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల ఏసీపీ , ఆర్.ప్రకాశ్ పర్యవేక్షణలో, సీఐ రమణ మూర్తి, ఎస్ఐ సురేష్ సిబ్బంది చాకచక్యంగా నిందితుడిని పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన సీఐ రమణ మూర్తి, ఎస్ఐ సురేష్, సిబ్బంది ఏఎస్ఐ అన్వర్ హుస్సేన్, హెచ్సి వసంత్, పిసిలు సుధాకర్, రాజమౌళి, సత్యనారాయణ, మల్లేష్, కుమార స్వామి, సాంబరి రమేష్, రవీందర్, బానావత్ రమేష్, మహేష్, తిరుపతి, శ్రీకాంత్, ప్రేం సాగర్, సాగర్, డబ్ల్యూపిసిఎస్ మనీషా, ప్రవలికలను సీపీ , డీసీపీ అబినందించినారు.



# బీసీల జనాభా తేలితేనే.. హక్కుల్లో న్యాయం!

- కేంద్రం వెంటనే కులగణన చేపట్టాలి
- సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్‌గౌడ్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**
బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులు, బడ్జెట్‌లో తగిన వాటా దక్కాలంటే ముందుగా వారి జనాభా అధికారికంగా తేలాలని ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్‌గౌడ్ అన్నారు. సాధారణ జనగణనతోపాటే బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్‌లో జరిగిన బీసీల ఉద్యమ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందని అన్నారు. ఎవరి జనాభా ఎంత ఉంటే.. వారికి అంత వాటా దక్కాలంటే కులగణనే పునాది అని స్పష్టం చేశారు. బీసీ యువత తమ హక్కుల కోసం ప్రశ్నించే నాయకులుగా ఎదిగి, కులగణన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# పంట ఎండుతోంది.. ప్రభుత్వం కదలాలి!

- రైతు గోడును అసెంబ్లీ గడపకు చేర్చిన పాయల్ శంకర్...
- ట్రాక్టర్ ర్యాలీతో వినూత్న నిరసన

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**
వర్షాలు ముఖం చాటేయడంతో పొలాల్లో పంటలు ఎండిపోతూ రైతులు నష్టాల బాట పడుతున్నా.. అన్నదాత కు అండగా నిలవాల్సిన పంట బీమాను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ రైతుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆయన వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి గన్‌పార్క్ మీదుగా అసెంబ్లీ వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్‌బాబు, రామారావు పటేల్, పైడి రాకేష్‌రెడ్డిలతో కలిసి పాయల్ శంకర్ ఈ నిరసనలో పాల్గొన్నారు. రైతు పొలంలో ఉపయోగించే ట్రాక్టర్‌నే నిరసన వాహనంగా మార్చి.. పంట నష్టం, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తక్షణమే పునరుద్ధరించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంట నష్టపోయిన సమయంలో రైతు తన పెట్టుబడినంతా కోల్పోయే పరిస్థితి రాకుండా బీమా రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అదేవిధంగా రూ.2 లక్షల రుణమాఫీ హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతి రైతుకు సంపూర్ణ రుణమాఫీ చేయడంతోపాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు ధర, పంట దెబ్బతింటే పరిహారం, రైతుపై ఉన్న రుణానికి ఉపశమనం కల్పించడంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని అన్నారు. గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వైపు వెళ్తున్న ఎమ్మెల్యేల ట్రాక్టర్లను పోలీసులు గేటు వద్దే అడ్డుకోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన నిరసనను అడ్డుకోవడం సరికాదని పాయల్ శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల గళాన్ని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదని అన్నారు.
శాసనసభ వేదికగా రైతాంగ సమస్యలను మరింత బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. రైతు పొలంలో మొదలైన సమస్యకు అసెంబ్లీలో పరిష్కారం లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.





# జప్తి జా విద్యుత్ లోడ్లను పరిశీలించిన ఎస్ఈ ఉత్తమ్ జాడే న్కంపల్లిలో ఆరోగ్య శిబిరం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), సెప్టెంబర్ 11:**
ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా, లోడ్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) ఉత్తమ్ జాడే శుక్రవారం 132/33 కేవీ ఆసిఫాబాద్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఆయన వివిధ ఫీడర్ల వారీగా విద్యుత్ లోడ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీక్ అవర్స్‌లో విద్యుత్ డిమాండ్, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరుపై సమీక్షించారు. సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.రానున్న రోజుల్లో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున లోడ్ బ్యాలెన్సింగ్, గ్రిడ్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో ADE (OP) ఆసిఫాబాద్ దుస్సా శ్రీనివాస్‌తో పాటు సబ్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**జన్నారం, సెప్టెంబర్ 10 (వుదయం విలేఖరి)**
అడవులు, వన్యప్రాణులను కాపాడటంలో అటవీ అధికారులు, సిబ్బంది త్యాగాలను అందరూ స్మరించుకోవాలని జన్నారం డిప్యూటీ రేంజ్ అధికారి కుమ్మరి మమత కోరారు.జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జన్నారంలో అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అటవీ అధికారులు, సిబ్బందితో కలిసి జన్నారం పట్టణంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనం మన ప్రాణమని, అమరుల త్యాగం మనకు ప్రేరణ అని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అడవులను, వన్యప్రాణులను కాపాడడంలో అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):-**
జాతీయ జనగణనలో కులగణన చేర్చాలనే డిమాండ్ తో ధర్మ పోరాట దీక్ష చేస్తున్న బిసి సంఘాలకు మద్దతు తెలిపి, బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం, మేమెప్పుడూ తోడుంటామని తెలియ చేసి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, సాప శివరాములు, కుంబాల లక్ష్మణ్ యాదవ్, సిద్ధరాములు, మల్లన్న, రాజయ్య, గణేష్‌నాయక్, ఎల్లయ్య, వెంకట స్వామి, హజీజ్, శ్రీనివాస్, తాహెర్, ప్రభు, అరుణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా పర్యావరణహిత వినాయక విగ్రహాల తయారీ, పంపిణీ

**కామారెడ్డి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):-**
ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కామారెడ్డి కళాశాలలో వృక్షశాస్త్రం, ఫారెస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పర్యావరణహిత మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించబడింది.కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేసి కళాశాల బోధనా, బోధనేతర సిబ్బందికి ఉచితంగా అందజేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విషపూరిత రంగులకు బదులుగా, పూర్తిగా మట్టిలో కలిసిపోయే సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను మాత్రమే పూజలకు ఉపయోగించాలని ఈ వేదిక ద్వారా సందేశం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, విగ్రహాలతో పాటు పూజా సమయానికి అవసరమైన 21 రకాల పవిత్ర పత్రాలను ఆకులను కూడా ప్రదర్శించి అందుబాటులో ఉంచారు. సంప్రదాయ పండుగలను పర్యావరణ కాలుష్య రహితంగా జరుపుకోవడంలో విద్యార్థులు చూపిన చొరవను కళాశాల ప్రిన్సిపాల్, ఇతర ప్రముఖులు అభినందించారు. ఈ నీటి నిమజ్జనం వల్ల నీరు కలుషితం కాకుండా సకల జీవకోటికి మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కృష్ణయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దినకర్, హిందీ విభాగ అధిపతి డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీవల్లి, శ్రీలత, వెన్నెల, వర్షిని, రమణ, మనీషా, ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.







# వివేకానంద పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ అవార్డు

**జన్నారం,సెప్టెంబర్ 10 (వుదయం విలేఖరి)**
వివేకానంద పాఠశాలకు చెందిన బానవత్ జ్యోతి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ మేయర్ దర్ని మధుకర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఆమెకు వారు మెమెంటో తో పాటు సన్మాన పత్రం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇంచార్జ్ తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

# ఆదర్శ కళాశాల విద్యార్థులకు నిత్యావసర సామగ్రి పంపిణీ



- విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : మున్సిపల్ ప్రజాప్రతినిధులు

**చేవెళ్ల, సెప్టెంబర్ 11 (వుదయం)**
చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డులోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంలో భాగంగా నిత్యావసర సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు.మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ విద్యార్థులకు ప్లేట్లు, స్పూన్లు, గ్లాసులు, జగ్గులు, బెడ్‌షీట్లు, ట్రంక్ పెట్టెలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత నిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్‌తో అసభ్య ప్రవర్తనపై ఎంపీ అర్వింద్ ఆగ్రహం...

- బాధితురాలికి ఫోన్‌లో పరామర్శించిన ఎంపీ... ఘటనపై విచారం క్షమాపణలు...

**జగిత్యాల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలో అంగన్వాడీ టీచర్‌తో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ అసభ్యంగా ప్రవర్తించారంటూ వచ్చిన ఆరోపణలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తీవ్రంగా స్పందించారు మహిళా ఉద్యోగి పట్ల అనుచిత ప్రవర్తనకు తావు లేదని ఇటువంటి ఘటనలను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించదని ఎంపీ స్పష్టం చేశారు.ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఎంపీ అర్వింద్ బాధిత అంగన్వాడీ టీచర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు జరిగిన పరిణామాల పట్ల తన తరఫున క్షమాపణలు తెలియజేస్తూ బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అంగన్వాడీ టీచర్‌తో పాటు ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తోటి అంగన్వాడీ టీచర్లను కూడా ఎంపీ అభినందించారు ఉద్యోగులు తమ విధులను స్వేచ్ఛగా గౌరవప్రదమైన వాతావరణంలో నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు అదేవిధంగా ఈ వ్యవహారంలో అంగన్వాడీ సూపర్వైజర్‌ను కూడా బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలను ఎంపీ తీవ్రంగా పరిగణించారు ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా మాట్లాడతామని ఎంపీ అర్వింద్ హామీ ఇచ్చారు ఇచ్చిన హామీకనుగుణంగా ఘటనను రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ ల దృష్టికి తీసుకెళ్లి పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు మహిళా ఉద్యోగుల గౌరవం భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎంపీ స్పష్టం చేశారు పార్టీకి చెందిన వ్యక్తి అయినా ఇతరులైనా చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా బాధిత అంగన్వాడీ టీచర్ తనకు ఫోన్ చేసి ధైర్యం చెప్పడంతో పాటు ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి క్షమాపణలు కోరిన ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు తనకు అండగా ఉంటామని భరోసా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ...

- తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**
కోరుట్ల పట్టణ 17వ వార్డు వార్డులో 3.5 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత వైస్ చైర్మన్ షాహిద్ స్థానిక వార్డు కౌన్సిలర్ సోగ్రాభి ఇన్చార్జి కమిషనర్ వరుణ్ కుమార్ తో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరరావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# డ్రంక్ డ్రైవ్‌పై కొరడా!



- 182 మందికి జరిమానా. .వేములవాడ సీఐ వీరప్రసాద్

**వేములవాడ, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి) :**
మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానా తప్పదని వేములవాడ పట్టణ సీఐ బి.వీరప్రసాద్ హెచ్చరించారు,జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 182 మందిని శుక్రవారం లోక్ అదాలత్‌లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరిచారు, మేజిస్ట్రేట్ మేఘన వారికి జరిమానాలు విధించారు. జరిమానాల వివరాలు: 52 మందికి ఒక్కొక్కరికి రూ.4,000, 26 మందికి రూ.5,000, 45 మందికి రూ.3,000, 59 మందికి రూ.2,000 చొప్పున జరిమానా విధించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని సూచించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ఇతరుల కుటుంబాల్లోనూ విషాదం నింపవద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని హెచ్చరించారు,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఆయన వెంట ట్రాఫిక్ ఆర్ఎస్ఐ దిలీప్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి BRSV అంటే ఎందుకింత భయం?

**చేవెళ్ల, సెప్టెంబర్ 11 (వుదయం)**
నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానంగా మారిందని BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనాపురం శశిపాల్ శుక్రవారం ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తారనే ముందస్తు భయంతోనే పోలీసులు తెల్లవారుజామున 5 గంటలకే తనను చేవెళ్ల పోలీసులు అక్రమంగా నిర్బంధించారని శశిపాల్ మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే విద్యార్థి, నిరుద్యోగ నాయకులను ముందస్తు అరెస్టులతో అడ్డుకోవడం ప్రభుత్వ భయానికి నిదర్శనమని అన్నారు




."ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం కాదు.. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలి" అని శశిపాల్ డిమాండ్ చేశారు.ముందస్తు అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అడ్డుకోవాలని ప్రభుత్వం చూస్తే ప్రజాక్షేత్రంలో మరింతగా ప్రశ్నిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# జిజ్ఞాసలో ఉట్నూర్ కళాశాల సత్తా

- రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు కైవసం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**
ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయి వేదికపై సత్తా చాటారు. తెలంగాణ ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్ (CCE) ఆధ్వర్యంలో నిర్వహించిన 'జిజ్ఞాస' రాష్ట్రస్థాయి విద్యార్థుల అధ్యయన ప్రాజెక్టుల పోటీల్లో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రెండు అవార్డులు సాధించారు.తెలుగు విభాగంలో అధ్యాపకురాలు జె. యోగలక్ష్మి మార్గదర్శకత్వంలో రూపొందించిన "ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీల మౌఖిక సాహిత్యం–పరిరక్షణ, సవాళ్లు" ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి లభించింది. అంజలి, గిరిజ, అశ్విని, రాజేశ్వర్, సామంత్ కుమార్ ఈ ప్రాజెక్టులో పాల్గొన్నారు.జూవాలజీ విభాగంలో డా. ఎం. నర్సింగరావు పర్యవేక్షణలో రూపొందించిన కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో వన్య ప్రాణుల గణన పద్ధతులపై అధ్యయన ప్రాజెక్టు తృతీయ బహుమతి సాధించింది. సైనిక, సవిత, పూజ, ఎం. సంధ్య, రాంతేజ్ ఇందులో పాల్గొన్నారు.రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు సాధించడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన జిజ్ఞాస కోఆర్డినేటర్ కె. శ్రీకాంత్, ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని ఆయన అభినందించారు.





# మల్బర్ సాగుతో లాభదాయకం

**సెరికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్ జి. అనసూయ**

**గంగారం సెప్టెంబర్ 11 వుదయం :**

మల్బరీ సాగుతో రైతులు ఎకరానికి రెండు లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చని, జి. అనసూయ (జాయింట్ డైరెక్టర్ శుక్రవారం నాడు అన్నారు.ఐటి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జీతంతో సమాన మని అధికారులు తెలిపారు. కేంద్ర సిల్క్ బోర్డు 75 వసంతాల పూర్తి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గంగారంలో నిర్వహించిన "నా పట్టు – నా అభిమానం సదస్సులో వెల్లడించారు.మల్బరీ సాగు విశేషాలు మరియు లాభాలు సాంప్రదాయ పంటలైన వరి, మొక్కజొన్న, పత్తి, మిరప సాగు విస్తీర్ణం తగ్గించి మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు వైపు రైతులు మళ్లాలని సూచించారు. ఏడాదికి 5 నుండి 6 పంటల వరకు దిగుబడి సాధించే అవకాశం ఉంది.ఈ సాగుకు భారీగా ఎరువులు, పురుగు మందుల అవసరం ఉండదు. కోతులు మరియు దొంగల బెడద లేని పంట కావడంతో రైతులకు నష్ట భయం చాలా తక్కువ. ఈ పంట సాగు ద్వారా స్థానికంగా పట్టు పరిశ్రమలను స్థాపించి యువతకు, స్వయం సహాయక మహిళా సంఘాలకు ఉపాధి కల్పించ వచ్చు.

ఈ కార్యక్రమంలో జి. అనసూయ (జాయింట్ డైరెక్టర్, సెరికల్చర్ శాఖ), జగన్ మరియన్న (జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి) జె. శ్రీకాంత్ నాయక్ (మైసూర్ శాస్త్రవేత్త, కేంద్ర సిల్క్ బోర్డు), కె. సురేష్ (జ్యోతి (మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు), శ్రీనాథ (ఆస్పిరేషన్ బ్లాక్ కోఆర్డినేటర్), వేణు (మండల వ్యవసాయ అధికారి) మరియు మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మానవతా దృక్పథం చాటిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**ఎంబీబీఎస్ సీట్ సాధించిన పేద విద్యార్థినికి రూ.20 వేల ఆర్థిక సహాయం**

**సూర్యాపేట సెప్టెంబర్ 11 వుదయం ప్రతినిధి**



ప్రభుత్వ గురుకులంలో చదివి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన విద్యార్థిని మామిడి ఇందుకు సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతారం గ్రామానికి చెందిన మామిడి అంజయ్య, ప్రసన్న దంపతుల కుమార్తె ఇందు. తండ్రి అంజయ్య దివ్యాంగుడు, ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక స్కావెంజర్ గా పని చేస్తున్నారు. తల్లి ప్రసన్న దినసరి కూలీ. ఆర్థిక ఇబ్బందులు, అంగవైకల్యాన్ని అధిగమించి ఇందు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు, హైదరాబాద్ గౌలిగూడ గురుకుల కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి, నీట్ లో మంచి ర్యాంక్ తో గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఆర్థిక ఇబ్బందుల విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఎస్పీ నరసింహ వెంటనే స్పందించి, తన కార్యాలయంలో ఇందును ఆహ్వానించి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఇందు నిరూపించింది. పేదరికం లక్ష్యానికి అడ్డంకి కాదు, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు. తండ్రి దివ్యాంగుడైనా కుమార్తెను ఈ స్థాయికి తీసుకురావడం అభినంద నీయం. ఇందు మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు సేవ చేయాలి. భవిష్యత్తులో ఏ సహాయం కావాలన్నా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉంటే లార్వా వృద్ధి.. డెంగ్యూ, చికెన్‌గున్యా వచ్చే అవకాశం

**డాక్టర్ హారిక**

**చర్ల, సెప్టెంబర్ 11: (వుదయం ప్రతినిధి)**



వర్షాల కారణంగా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక సూచించారు. ఆమె పర్యవేక్షణలో చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు, ఫ్రైడే డ్రై డే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏకలవ్య పాఠశాలలో హెల్త్ క్యాంప్‌తో పాటు ఉంజుపల్లి, రైస్‌పేట, రేగుంట, లక్ష్మీకాలనీ, గొంపల్లి గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 233 మందికి వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాత టైర్లు, ఖాళీ సీసాలు, పగిలిన కుండలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, ఇతర నీరు నిల్వ ఉండే పాత్రల్లో వర్షపు నీరు చేరితే దోమల లార్వా పెరిగే అవకాశం ఉందని వివరించారు. దీంతో దోమల సంఖ్య పెరిగి డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో భక్తిభావంతో పాటు సాంస్కృతిక విలువలు పెంపొందుతాయి

**పానుగంటి సమత శ్రీనివాస్**

**భద్రాచలం, 11 సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి**



భద్రాచలంలోని స్థానిక క్రాంతి విద్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అలంకరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు స్వయంగా మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. అనంతరం వాటిని పూలు, ఆకులు, వివిధ అలంకరణ లతో అందంగా తీర్చిదిద్ది భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా విగ్రహాలను తయారు చేయడం ద్వారా సృజనాత్మకతతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో వినాయక చవితికి ఎంతో విశిష్టమైన స్థానం ఉందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో భక్తిభావంతో పాటు మన సంస్కృతి పట్ల గౌరవం, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమశిల్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పండుగల సందర్భంగా విద్యార్థులకు వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆచరణాత్మకంగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారు మన సంస్కృతి, సంప్రదాయాలను మరింతగా అర్థం చేసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమశిల్ప, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన వినాయక చవితి వేడుకలు భక్తి, ఆనందం, సాంస్కృతిక సందేశంతో ఆద్యంతం సందడిగా సాగాయి.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలే మేలు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి వినాయక ప్రతిమల తయారీ**

**భద్రాచలం, 11 సెప్టెంబరు 26 వుదయం ప్రతినిధి:**



రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకొని భద్రాచలం పట్టణ ప్రజలకు పర్యావరణహితమైన మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయాలనే ఉద్దేశంతో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ఎకో క్లబ్, జాతీయ సేవా పథకం, సాంస్కృతిక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మట్టితో వివిధ ఆకృతుల్లో వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రసాయనాలు, ఇతర హానికర పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని, తద్వారా జలచరాలు, పర్యావరణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా సహజ మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను వినియోగించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పండుగను నిర్వహించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ కపిల భారతి, ఎకో క్లబ్ సమన్వయకర్త బి. సుధాకర్ రావు, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు బ్లీచింగ్

**అనంతగిరి సెప్టెంబర్ 11 వుదయం**



మండలంలోని పాలవరం గ్రామంలో దోమల నివారణ, పారిశుధ్య పరిరక్షణలో భాగంగా బ్లీచింగ్ చల్లింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్టపల్లి నరేష్‌గౌడ్ మాట్లాడుతూ.. వర్షాల నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కాకిత కు ..పరామర్శ

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన జర్నలిస్టులు**

**కల్లూరు, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

మున్సిపాలిటీ పరిధిలో గల పుల్లయ్య బంజరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కాకిత రామారావు ఇటీవల కాలికి శస్త్ర చికిత్స వల్ల హైదరాబాదు ఓ ప్రైవేటు హాస్పిటల్లో శ్రస్త్ర చికిత్స చేయడం జరిగింది.అందులో బాగంగా శస్త్ర చికిత్స అనంతరం తిరిగి హైదరాబాదు నుండి తన సొంత గ్రామం అయినటువంటి పుల్లయ్య బంజరు రావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కల్లూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ మిత్రులు రామారావు నివాస గృహానికి వెళ్లి రామారావును పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు వేము రాంబాబు, కోటా పుల్లయ్య, దాసిరి డేవిడ్,వినుకొండ శ్రీనివాస్,రాథోడ్ శ్రీనివాసరావు, కావేటి రాధాకృష్ణ,చెవుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## "తెలంగాణ విమోచన దినోత్సవం" అధికారికంగా నిర్వహించాలి

**బీజేపీ డిమాండ్**

**యాదాద్రి భువనగిరి, 11/09/2026**

ఈరోజు భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (BJP) జిల్లా అధ్యక్షుల ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ కార్యాలయం AO గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ ఊట్కూరి అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం నిరంకుశ పాలన వల్ల తెలంగాణకు స్వేచ్ఛ రాలేదని గుర్తుచేశారు. భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారు జరిపిన సైనిక చర్య (ఆపరేషన్ పోలో) వల్ల 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని తెలిపారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని జిల్లాల్లో అక్కడి ప్రభుత్వాలు సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి ఏటా ఘనంగా వేడుకలు జరుపుతోందని వారు పేర్కొన్నారు. అయితే, తెలంగాణలో మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ చారిత్రక దినాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. రాబోయే సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ప్రభుత్వం తరపున అధికారికంగా జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరపాలి. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు Dln గౌడ్, రాజాపేట మండల అధ్యక్షులు మేకల రమేష్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**బానోతు ఈరు నాయక్ – టీఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**భద్రాచలం, 11 సెప్టెంబర్ 26,ఈ ప్రతినిధి:**

ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని టీఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు ఈరు నాయక్ కోరారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలంటే పాఠశాలల్లో మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ డీడీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలు, పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరత తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో టీఎస్‌టిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యాయులు శోభన్, మోతిలాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక'పై అవగాహన సదస్సు

**చందూరు, సెప్టెంబర్ 11(వుదయం):**



గ్రామ పంచాయతీల సమగ్ర, స్థిరమైన అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' (VGPP)పై చందూరు మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి (MSO) శ్రీ నాగ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో, ఎంపీడీఓ శ్రీ బి.యాదగిరి సమన్వయంతో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్‌ఓ నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించి గ్రామాభివృద్ధిని పరుగులు పెట్టించడమే VGPP ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామాల్లో గుర్తించిన అవసరాలు, ప్రాధాన్యతా పనులకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమగ్ర పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రగతికి సంబంధించిన అంచనాలలో ఉన్న 318 రకాల పనులను వివరంగా చదివి వినిపించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రాజేష్, వివిధ గ్రామాల సర్పంచులు సత్యం (కస్నాల), బోయపల్లి సునీత (బంగారుగడ్డ), ముక్కాముల వెంకన్న (పుల్లెంల), గానెంక రాంబాబు (పడమటి తాళ్ల), జాల వెంకన్న (చొప్పరి వారి గూడెం)తో పాటు ఎంపీఓ, ఏఈలు, ఏపీఓ, ఈసీ, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు (PSs), ఎఫ్‌ఏలు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల ఆందోళన - విధాన లోపాలకు మేము బలి కావాలా?

**67 కిలోల అవుట్ టర్న్ ఆచరణ సాధ్యమా? టెస్ట్ మిల్లింగ్ తో వాస్తవం తేల్చండి - ప్రభుత్వానికి వట్టే జానయ్య యాదవ్ డిమాండ్**

**సూర్యాపేట సెప్టెంబర్ 11 వుదయం ప్రతినిధి**



రైతులను కాపాడే రైస్ మిల్లింగ్ వ్యవస్థను బలహీనపరిస్తే చివరికి నష్టపోయేది రైతులేనని వజ్ర గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత, బీసీ నాయకులు వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వినతిపత్రం అందజేశారు. గత నెల రోజులుగా మిల్లింగ్ వ్యవస్థపై అసత్య ప్రచారాలు చేస్తూ మిల్లర్లను దొంగలుగా చిత్రీకరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లింగ్ లోని వాస్తవ సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. క్వింటా ధాన్యానికి 67 కిలోల బియ్యం ఇవ్వాలనే నిబంధనను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. "ఎక్కడైనా టెస్ట్ మిల్లింగ్ చేయండి. వాస్తవంగా ఎంత వస్తుందో అంతే ఇవ్వడానికి సిద్ధం. కానీ వాస్తవం కంటే ఎక్కువ ఇవ్వమంటే ఎలా భర్తీ చేయాలి?" అని ప్రశ్నించారు. ధాన్యం తేమ శాతం, రికవరీ, నాణ్యత దిగుబడిపై ప్రభావం చూపుతాయని వివరించారు. షార్ట్ ఫాల్ పేరుతో క్రిమినల్ కేసులు నమోదు చేయడం సరికాదని, ప్రభుత్వం మొత్తం మిల్లింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. గత సీజన్ లో భారీగా ధాన్యం వచ్చినప్పుడు రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ చేసి మిల్లింగ్ చేసింది మిల్లర్లేనని, ఈ వ్యవస్థ బలహీనపడితే రైతు ధాన్యానికే ఇబ్బందని అన్నారు. సమస్యలపై సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. "మాకు ప్రభుత్వంతో పంచాయితీ లేదు, న్యాయమైన నిర్ణయం మాత్రమే కోరుతున్నాం. ప్రభుత్వం దిగి వచ్చే వరకు నిరసన కొనసాగుతుంది. 11వ తేదీ నుంచి సిఎంఆర్ బియ్యం డెలివరీ నిలిపివేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లు పాల్గొన్నారు.

## బుద్ధి మాంద్యుల రోజువారి కార్యకలాపాలకు తర్ఫీదు

**దమ్మపేట సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి ):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట లో "మదర్ థెరెస్సా మండల దివ్యాంగుల మనోవికాస మరియు పునరావాస సేవల కేంద్రం" నందు బుద్ధి మాంద్యుల తల్లిదండ్రుల నెలవారీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు ముఖ్యంగా బుద్ధి మాంద్యత కలిగిన పిల్లలకు వారు స్వతహాగా రోజువారీ కార్యకలాపాలు ఎలా నిర్వహించుకోవాలో ప్రొఫెషనల్స్ వారి తల్లిదండ్రుల పర్యవేక్షణలో చేసి రోజువారీ కొనసాగించేలా వారికి తగిన తర్ఫీదు ఇవ్వడం జరిగింది. ఇలా చేయడం వలన ఆ పిల్లలు రోజువారీ కార్యక్రమాల కొరకు తల్లిదండ్రుల పై ఆధారపడకుండా స్వతంత్రంగా చేసుకోవడానికి వీలవుతుంది. ఈ సమావేశం లో దివ్యాంగుల కార్యక్రమాల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన టెక్నికల్ సపోర్ట్ ఏజెన్సీ ( కిరణం) ఎన్జీవో ప్రతినిధి రమేష్,స్థానిక ఎ.పియం సంతోష్ కుమార్ తో పాటుగా సి.సి సత్తిబాబు, ప్రొఫెషనల్స్ స్వాతి, నాగేశ్వర రావు, లక్ష్మణరావు యాక్టివిస్ట్ , సిబిఆర్ వర్కర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన బుద్ధి మాంధ్యులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## కామ్రేడ్ ధర్మ భిక్షం విగ్రహం వద్ద రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ప్రారంభం




**సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 11 వుదయం ప్రతినిధి**

నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి భూమి, భుక్తి, విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం సూర్యాపేటలోని కామ్రేడ్ ధర్మ భిక్షం విగ్రహం వద్ద ప్రారంభించి ఆయన మాట్లాడారు. "నిజాం నిరంకుశ పాలన ఎంతటి భయానకంగా ఉన్నా ప్రజల పోరాట స్ఫూర్తిని అణచలేకపోయింది. పేద రైతులు, కూలీలు, మహిళలు ఏకమై సాగించిన పోరాటం నిరంకుశ పాలన పునాదులను కదిలించింది" అన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు నిర్వహించే వార్షికోత్సవాలను ప్రజలు, రైతులు, కార్మికులు, యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, బూర వెంకటేశ్వర్లు, ఎస్ కే సాయిబిల్లి, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడెల్లి శ్రీకాంత్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**అనంతగిరి, సెప్టెంబర్ 11 వుదయం**



అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కాస్తా అఖిలపక్ష సమావేశంగా మారింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమావేశానికి ప్రజాప్రతినిధులు మాత్రమే హాజరు కావాల్సి ఉండగా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచుల భర్తలు, కుమారులు హాజరై సమస్యలను లేవనెత్తడంతో సమావేశంలో కొంత ఉద్రిక్తత నెలకొంది.సర్వసభ్య సమావేశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులు ఆదేశించినప్పటికీ, రాజకీయ నాయకులను సమావేశానిక అనుమతించడంపై పలువురు ప్రజాప్రతినిధుల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదిక రాజకీయ సమావేశాన్ని తలపించింది.మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు సంబంధించిన నిబంధనలను అధికారులు కచ్చితంగా పాటించాల్సి ఉండగా, రాజకీయ పార్టీల నాయకులకు సమావేశంలో అవకాశం కల్పించడంపై మండల స్థాయి అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనల ప్రకారం సర్వసభ్య సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

**ముస్కు శ్రీనివాసరెడ్డి**

**అనంతగిరి సెప్టెంబర్ 11 వుదయం**



చనుపల్లి గ్రామ అభివృద్ధికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి తెలిపారు.శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించేందుకు గ్రామపంచాయతీ నుంచి అవసరమైన తీర్మానాలు కోరినట్లు తెలిపారు.అయితే అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు ఇచ్చేందుకు తన స్వార్ధ రాజకీయాల ప్రయోజనాల కొరకు ప్రజాప్రతినిధులు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో గ్రామ అభివృద్ధి పనులు కొంత ఆలస్యం అయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాల కు అందరూ సహకరించాలని కోరారు. చనుపల్లి గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల కు అతీతంగా తన వంతు సహకారం అందిస్తూ, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో అవసరమైన అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ముస్కు శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# ధాన్యం కినుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి):** ధాన్యం కినుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, ఎస్ డబ్ల్యూసి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలు,

గోదాములు, రైస్ మిల్లులు, రవాణా, గన్నీ బ్యాగులు తదితర అంశాలపై శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభానికి ముందే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సమస్యలకు తావులేకుండా కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన స్టోరేజ్ స్థలాన్ని ముందుగానే సిద్ధం చేయాలి ధాన్యం సేకరణ అనంతరం నిల్వ చేసేందుకు అవసరమైన స్టోరేజ్ స్పేస్‌ను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గోదాములు, రైస్ మిల్లుల సామర్థ్యాన్ని పరిశీలించి గతంలో ఎదురైన సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.సేకరించిన ధాన్యం నిల్వలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. రవాణా వాహనాలు అందుబాటులో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు అవసరమైన సంఖ్యలో లారీలు, రవాణా వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని రవాణా వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలోకి తీసుకురావడంతో పాటు, వాహనాల ఫిట్‌నెస్‌ను ముందుగానే పరిశీలించి, జిపిఎస్ ఏర్పాటుతో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం ప్యాకింగ్‌కు అవసరమైన గన్నీ బ్యాగుల లభ్యతపై ముందస్తు అంచనాలు రూపొందించి, మిల్లులు, సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
అవసరమైన గన్నీ బ్యాగుల సంఖ్యకు సంబంధించి రీకన్సిలేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సేకరణ ప్రారంభమయ్యే నాటికి తగినంత నిల్వ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ నెలాఖరులోగా అన్ని కొనుగోలు కేంద్రాలను మ్యాపింగ్ చేయాలి జిల్లాలో ఏర్పాటు చేయనున్న అన్ని ప్రాథమిక ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాప్ ద్వారా ఈ నెలాఖరులోగా మ్యాపింగ్ చేసి, అవసరమైన సాంకేతిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం రైతులకు సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే పరిశీలించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం దిగుబడి, ప్రభుత్వ సేకరణకు వచ్చే ధాన్యం పరిమాణంపై సమగ్రంగా పరిశీలన చేసి స్పష్టమైన నివేదిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అంచనా వేసిన మొత్తం ధాన్యం ఉత్పత్తి, ప్రభుత్వ సేకరణకు లక్ష్యంగా నిర్ణయించిన పరిమాణం మధ్య స్పష్టత ఉండేలా రీకన్సిలేషన్ నివేదికను సిద్ధం చేయాలని సూచించారు.

ఈ వివరాల ఆధారంగా కొనుగోలు కేంద్రాలు, గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు, నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల డిఎం రాములు, సహకార అధికారి వాల్య నాయక్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డబ్ల్యూసి ఆర్ ఎం దీపిక, అదనపు డిఆర్డీఏ చౌహాన్, ఏఎంవిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు తల్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు



**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**ఐనవోలు , సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):** ఐనవోలు మండలంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శుక్రవారం కొండపర్తి గ్రామంలో ఐనవోలు మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు తల్లి ఈశ్వరమ్మ మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వర్ధన్నపేట మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు ,నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపెల్లి చందర్ రావు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గడ్డం రఘువంశీ గౌడ్,సర్పంచులు ఉస్మాన్ ఆలీ,కాంజర్ల అశోక్ రావు,మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, మజ్జిగ జైపాల్,మాజీ దేవస్థాన చైర్మన్ మునిగాల సంపత్, గుంశావల్లి, గద్దల ప్రభాకర్, చందర్, కట్కూరి రాజు, కొత్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల సరస్సులోకి నీటిని పంపింగ్ చేసే
# మోటార్లను బందు చేసింది ఎవరు?



**అధికార పార్టీ నాయకులకు అధికారులకు తెలియదా?**
**డబ్బా వాగు వద్ద కాలువను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు.**

**ఖానాపురం, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):** పాకాల సరస్సులోకి నీటిని పంపింగ్ చేసే విద్యుత్ మోటార్లను అధికార పార్టీకి, అధికారులకు తెలియకుండా ఎవరు బందు చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ అధికార పార్టీపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ద్వారా రామప్ప సరస్సు నుండి పాకాల సరస్సులోకి పంపింగ్ ద్వారా గోదావరి జలాలు వస్తుండగా గత రెండు రోజుల క్రితం సడన్ గా పాకాల సరస్సులోకి పంపింగ్ చేసే మోటార్లను అధికార పార్టీ నాయకుల సంబంధిత అధికారులు బంద్ చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వము అధికార పార్టీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులు కలగజేసుకొని తక్షణమే మోటార్లను ఆన్ చేసి పాకాల సరస్సును నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేను సంబంధిత అధికారులను పార్టీ పక్షాన రైతుల పక్షాన ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, యూత్ అధ్యక్షుడు కోరే రాము, నాయకులు బుస అశోక్, ముద్దంగుల సంపత్, నరేష్, బాదావత్ హట్యా, కూస లింగమూర్తి పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష



**గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లోకి ఇప్పలపల్లి ఉప సర్పంచ్ సహా గ్రామ ప్రజలు**

**భూపాలపల్లి: సెప్టెంబర్ 11 (వుదయం విలేకరి)** భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు
చేసిన కార్యక్రమంలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినోద్ తో పాటు గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

బీ.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు గండు శ్రీనివాస్, ఆకుతోట వీరస్వామి మరియు పాల రమేష్, తోడేటి రాజు, భైరగాని బాపులు, గుర్రపు రాంబాబు, దూడపాక స్వామి, దూడపాక రఘుపతి, దూడపాక ప్రవీణ్, శ్రీపతి తిరుపతి, భైరగాని సతీష్, గడ్డం కుమార్,దూడపాక ఓదెలు, సరిగోమ్ముల రాజేందర్, గండు రాజీరు, గండు చంద్రమౌళి,తోడేటి అశోక్, సరిగోమ్ముల కుమార్, దూడపాక సమాధానం తదితరులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనను, స్థానిక ఎమ్మెల్యే పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గతంలో గండ్ర వెంకట రమణా రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ భేదాలు లేకుండా గ్రామాల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ, అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య తేడా చూపుతున్నారని విమర్శించారు.రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్ల బోనస్ వంటి హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, అందుకే పలువురు బీఆర్ఎస్‌లోకి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.
ఇప్పలపల్లి గ్రామ ప్రజలు బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామమని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలభిషేకం



***సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం**

**కొత్తగూడ సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు సొంత నిధుల వినియోగంలో పూర్తి స్వేచ్ఛను కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై కొత్తగూడ మండల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. .ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, ఇప్పటివరకు గ్రామ పంచాయతీల ఆదాయం ట్రెజరీలో జమ కావడం వల్ల నిధులు డ్రా చేసుకోవడానికి సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సమస్యను గుర్తించిన మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో, పంచాయతీల ఆదాయం నేరుగా గ్రామాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగపడాలనే లక్ష్యంతో ఈ సవరణ తీసుకొచ్చారని తెలిపారు.
ఇకపై నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలతో సంబంధం లేకుండా నేరుగా పంచాయతీ బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తారు. కొత్తగూడ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు మల్లెల భాగ్యమ్మ, ఈసం పుష్ప, పెనక సిరి వెన్నెల, వసంత, వట్టం శ్రీను బాబు,వజ్జ అక్షయ్ వర్మ ఈర్ప రనీత,ధనసరి ముత్తయ్య, వంక రామయ్య, గొంది సోని,ఈక సుమలత, బానోత్ దేవేందర్, మండల అధ్యక్షులు బానోత్ రూపుసింగ్,

పూర్వ అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వర్,యూత్ అధ్యక్షులు చొప్పరి కుమార్, కాయితోజు ఉపేంద్ర చారి,చెన్నూరి మహేందర్, బోడ ఈర్య, నోముల ప్రశాంత్, వల్లెపు రంజిత్,గొంది రాజు సిరిగిరి సురేష్,నాలి బాలకృష్ణ, యాదగిరి కిరణ్, మూడు రమేష్,ప్రజా ప్రతి నిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పనుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి



**ఎంపీడీవో రవీంద్రనాథ్**

**మహాదేవపూర్: సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి)** ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పనుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి అని ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలిపారు శుక్రవారం మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహ నిర్మాణాలను లబ్ధిదారులచే వేగవంతంగా పూర్తి చేయించాలని సర్పంచ్ లకు సూచించారు. అదేక్రమంలో వీబీజీ రామ్‌జీ పథకం కింద గ్రామాలలో నూతన పనుల ఎంపికను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాల్సి ఉంటుందని, గ్రామసభలలో సంబంధిత కన్వర్జెన్సీ శాఖల అధికారులు పాల్గొని, గ్రామ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన నూతన పనులను గుర్తించి, వాటి ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అదనపు కార్యక్రమాధికారి శ్రీనివాస్ తెలిపారు. అదే క్రమంలో పలువు శాఖల అధికారులు మాట్లాడిన అనంతరం ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామసభల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పనుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు ప్రతిరోజూ నిర్వహించాలని పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినందని ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, ప్రజలను ప్రజావాణి పట్ల చైతన్యపరిచి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రాథమిక సహకార సంస్థ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పురుషోత్తం రెడ్డి, ఏపీఎం కారెంగుల రాజన్న, ఇరిగేషన్ ఏఈ మెరుగు రవీందర్, ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి, ఎస్టీ హాస్టల్ వార్డెన్ రాహుల్, గ్రామాల సర్పంచులు మేకల శంకరమ్మ, చల్ల సమ్మిరెడ్డి, మోతే నీలారాణి సాంబయ్య, తోపాటు పలువురు సర్పంచ్లు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 9వ పోషణ మాసం వారోత్సవాలు



**ఖానాపురం, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):** మండల కేంద్రంలోని అంగన్వాడి టూ సెంటర్ పరిధిలోని 9వ పోషణ మాసం వారోత్సవాలను అంగన్వాడి పరిధిలోని గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలతో కలిసి ఘనంగా నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాంపై అవగాహన కల్పించి అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంను గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన చిరుధాన్యాలు,
పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆకు కూరలతో ఏర్పాటు చేసిన పోషణ ప్రదర్శను గర్భిణీ స్త్రీలు బాలింతలు తిలకించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మల్లికాంబ, సీఏ శ్రీదేవి, అంగన్వాడి ఆయాలు, గర్భిణీ స్త్రీలు బాలింతలు సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ పున్నం రవి ఆధ్వర్యంలో ధర్నా



**అవమానం కాదు – ప్రతి వర్గానికి గౌరవమే కాంగ్రెస్ విధానం.**

**భూపాలపల్లి సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు & ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ , భూపాలపల్లి శాసనసభ్యులు, భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గండ్ర సత్యనారాయణ రావు , భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి ఆధ్వర్యంలో పరకాల భూపాలపల్లి రహదారిపై ఇందిరా గాంధీ కూడలి వద్ద ధర్నా-నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పున్నం రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై చర్చిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్న వేళ, బిఆర్ ఎస్ నాయకులు రాజకీయంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు అసెంబ్లీని వేదికగా చేసుకుని అనవసర రాద్ధాంతానికి పాల్పడుతు న్నారని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై మరింత ఎక్కువగా ఉంటుందని, సభా నియమాలను ఉల్లంఘిస్తూ వ్యవహరించడం, స్పీకర్ పదవిని అవమానించే విధంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పున్నం రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారిపై రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని నినదించారు ఈ ధర్నా కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ కిష్టయ్య,ఉమ్మడి రేగొండ మండల మాజీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కోడవటంచ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, రేగొండ గ్రామ సర్పంచ్ వానరాశి మౌనిక అంజి, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు పట్టెం శంకర్, మైస బిక్షపతి, కట్టంగూరు మనోహర్ రెడ్డి, కోలెపాక సాంబయ్య, మేకల రవి కుమార్, తిరుమలగిరి సర్పంచ్ సుదర్శన్, ముడతనపల్లి శంకరయ్య, మల్లారెడ్డి, కాటం సాదయ్య, జున్నసదయ, పున్నం సాయి, జంగేటి సుధాకర్, తాడం తిరుపతి, జీవన్,సురేష్, వీరు, కేసిరెడ్డి సబితా, ప్రతాపరెడ్డి, మొగిలి, తిరుపతి, బండి శ్రీనివాస్, గుర్రాల వెంకటరెడ్డి, ఆకుల రఘు, మాటూరు తిరుపతి, దాసరి నారాయణరెడ్డి, నిమ్మల విజేందర్,రోంటాల వెంకటస్వామి, మోరే కుమార్ , యువజన నాయకులు,మరియు రంగయ్య పల్లె గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మురాజ్ భాస్కర్ పాల్గొన్నారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



**కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వంశీ**

**కొత్తగూడ సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి ):** అటవీ సంపదను, వన్యప్రాణులను సంరక్షించేందుకు విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన అటవీ శాఖ సిబ్బంది త్యాగాలు చిరస్మరణీయమని కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వంశీ అన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 11న కొత్తగూడ రేంజ్ అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తగూడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో అటవీ అమరవీరుల జ్ఞాపకార్థం మౌనం పాటించి, వారి చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ వంశీ మాట్లాడుతూ.. అటవీ సంపద పరిరక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అటవీ అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవుల పరిరక్షణకు ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని రేంజ్ ఆఫీసర్ వంశీ కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ రేంజ్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు మొక్కల పంపిణీ




**పర్వతగిరి , సెప్టెంబర్ 11 ( వుదయం ప్రతినిధి ):** పర్వతగిరి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మాకే నామ్ ఏక్ పేడ్ .. కార్యక్రమంలో భాగంగా ఇన్నర్ వీల్ క్లబ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి విద్యార్థికి ఒక మొక్క చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ చైర్మన్ మర్రి రేణుక మాట్లాడుతూ మొక్కలను నాటి చెట్లను పెంచే బాధ్యతను విద్యార్థి దశ నుంచి అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులను, కరువు కాటకాలను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరు చెట్లను పెంచాల్సిన బాధ్యత ఉందని దాదాపు 250 పైగా పండ్ల మొక్కలను ఈరోజు పంపిణీ చేసిన ఇన్నర్ వీర్ క్లబ్ వరంగల్ కి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు నాడు ఒక మొక్క నాటాలని విద్యార్థులని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సెక్రటరీ సిహెచ్ రవళి , గ్రీన్ ట్రీ సిటీ ప్లానిటేషన్ బాధ్యులు కడారి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం



**ముస్మి సర్పంచ్ బానోత్ దేవేందర్**

**కొత్తగూడ సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని ముస్మి గ్రామ సర్పంచ్ బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్మి గ్రామానికి చెందిన కల్తీ నాగేశ్వర్ రావుకు రూ.1,75,000 విలువైన సీఎంఆర్ ఏఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ దేవేందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ రూప్‌సింగ్, వజ్జ సారయ్య, ఇర్ప రాజేశ్వరరావు, బోడ ఈర్యతో గట్టి రమేష్ పలువురు మండల నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలన మనందరి బాధ్యత
## డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య



**హనుమకొండ, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి) :** ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య శుక్రవారం Xరే స్క్రీనింగ్ క్యాంపును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో క్షయ వ్యాధిపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. రెండు వారాలకు మించి దగ్గు, ఛాతీ నొప్పి, దగ్గినప్పుడు తెమడ పడటం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఉచితంగా తెమడ, Xరే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సకాలంలో క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ పూర్తిగా నయమవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు, మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. పుట్టిన వెంటనే పిల్లలకు బీసీజీ (BCG) టీకా వేయించాలని, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు రుమాలు అడ్డు పెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ రామ్ భార్గవ్, డాక్టర్ సురేష్, డీపీఎంట దేవ్ సింగ్, సీహెచ్ఓ మాధవరెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రజక సంఘం మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మహాదేవపూర్ సెప్టెంబర్ 11(వుదయం ప్రతినిధి):** మహాదేవపూర్ మండల కేంద్రంలో జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు ఐతు బాపు,జిల్లా ఉపాధ్యక్షుల చెన్నూరి వెంకటయ్య,తోపాటు మండల కుల పెద్దలందరి సమక్షంలో శుక్రవారం మహాదేవపూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దానిలో భాగంగా నూతన అధ్యక్షుడిగా చెన్నూరి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి నరేష్, ఉపాధ్యక్షులుగా పొట్లపల్లి రవి, శ్రీరాముల రాజు, పున్నం రాజు, ప్రచార కార్యదర్శిగా దొడ్డిపట్ల సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా రెడ్డిపల్లి సమ్మయ్య, నిమ్మల చంద్రయ్య, పెనుగొండ రాజు, శ్రీరాముల శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా అయితిపముల రాజు, రెడ్డిపల్లి సంతు, శ్రీరాముల నగేష్, రెడ్డిపల్లి రాజు, పొట్లపల్లి శ్రీను, శ్రీరాముల సాయి, కోశాధికారిగా బోనగిరి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శులుగా పుట్టపాక శివ శ్రీరాముల శేఖర్, రెడ్డిపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులుగా వేములవాడ సారయ్య, దొడ్డిపట్ల మధు, పున్నం రాజు, ముక్కెర నాగమ్మ, శ్రీరాముల మహేష్, లను నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని రజక సంఘ ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తమ నియామకానికి సహకరించిన రజక సంఘం నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

# వికసిత్ భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలి



**కాజీపేట, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి) :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్య సాధనలో యువత, ముఖ్యంగా విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఆమె అన్నారు. విద్యతో పాటు సామాజిక బాధ్యత, నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, దేశాభివృద్ధి పట్ల నిబద్ధతను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు.వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతను గుర్తించి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్ డాక్టర్ రమేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ తుంపుల మోహన్ తల్లి ఈశ్వరమ్మ మృత దేహం నకు నివాళులు



**మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**ఐనవోలు , సెప్టెంబర్ 11 ( వుదయం ప్రతినిధి ):** హన్మకొండ జిల్లా అయినవోలు మండలంలో శుక్రవారం మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుమాజీ వైస్ ఎంపీపీ తుంపుల మోహన్ తల్లి ఈశ్వరమ్మ మరణించగా భౌతిక దేహం నకు నివాళులు అర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వెంట సత్తిరెడ్డి, చందర్ రెడ్డి మరియు బుర్ర రాజశేఖర్, మధు, దేవేందర్, భూపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతితో పర్యావరణానికి పెద్దపీట.
## ప్రజలకు ఆదర్శంగా చైర్మన్ శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 11.**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని చాటి చెబుతూ నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఆదర్శంగా నిలిచారు. వినాయక చవితి సందర్భంగా 25వ వార్డులోని యూత్ సభ్యులకు సుమారు 15 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని అందజేశారు.
ప్రకృతికి హాని కలిగించని మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణహిత వినాయక చవితిని నిర్వహించాలని సూచించారు. పర్యావరణంపై ప్రేమతో మట్టి విగ్రహాన్ని యూత్ సభ్యులకు అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిస్తే ప్రజల్లోనూ మరింత చైతన్యం వస్తుందని వారు అన్నారు.

# పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకుందాం



**పర్వతగిరి , సెప్టెంబర్ 11 ( వుదయం ప్రతినిధి ):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్వతగిరిలో ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకులను ప్రదర్శిస్తూ తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతులు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి వినాయకులను ఆరాధించి మన పర్యావరణానికి మేలును కలిగించే విధంగా భగవంతుడిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు
శ్రీపాక రమేష్‌బాబు , స్టాఫ్ సెక్రటరీ శానం వెంకన్న , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

వుదయం

GENERAL | శనివారం,సెప్టెంబర్ 12, 2026 10

# ఘనంగా అమరజీవి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్కరణ సభ

దమ్మపేట సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి ):

తెలంగాణ రైతుసంఘం ఏఐకేఎస్ దమ్మపేట లో సుందరయ్య భవనం ఎదుట ఏఐకేఎస్ రైతుసంఘం జెండా లు. 36. ఎగురవేయటం జరిగింది రైతుసంఘం దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు రైతు నాయకులు ఈసంవత్సరం నవంబర్ నెలలో. 15. 16 17 18 19 తేదీ లో. నల్లగొండ పట్టణంలో అఖిల భారత కిసాన్ సభ 36 వ మహాసభలు జరుగుతున్నాయి ఈసందర్భంగా. 36.రైతుసంఘం ఏఐకెఎస్ జెండాలు ఎగరవేసి మహాసభలు ప్రచారం మొదలుపెట్టారు తరువాత. సుందరయ్య భవనంలో అమరజీవి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డాలక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. తొలుతగా మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల సీనియర్ రైతు నాయకుడు యండ్రాతి అప్పారావు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భంగా జరిగిన సంస్మరణ సభ లో వక్తలు యండ్రాతి అప్పారావు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డాలక్ష్మీనారాయణ. సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి గారు ఒక విజ్ఞాన గని గొప్ప మేధావి గొప్ప రైతు నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా లో 1937లోజన్మించారు.

గ్రామ పటేల్ గా సర్పంచ్ గా కోఆప్‌రేటూ సోసైటి చైర్మన్ గా 40 సంవత్సరాల పాటు ప్రజలకు రైతులకు సేవ చేశారు . నీటి పారుదల రంగంలో భూములు విత్తనం. వ్యవసాయ రంగం లో అపారమైన అనుభవం విజ్ఞానం గల మంచిమేధావిని కోల్పోవటం రైతుసంఘం నకు సిపిఎం పార్టీ కి తీరనిలోటు అని వారు మల్లారెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు . ఇంకా ఈ సభలో తెలంగాణ రైతుసంఘం మండల అధ్యక్షులు మోరంపూడి రామ్మోహన్ రావు. సంఘం మండల కార్యదర్శి మోరంపూడి కేశవరావు సంఘం నాయకులు యండ్రాతి సత్యనారాయణ. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్. సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొలికిపోగు శ్రీనివాసరావు, రైతులు సిహెచ్ బ్రహ్మయ్య. మోటేపల్లి ధర్మయ్య పెనుబల్లి సూర్యం




నారపోగు అనిల్ కుమార్ చీకటి వెంకట లక్ష్మి నారాయణ బనవార శ్రీనివాసరావు కూరంగోపి రాజు. కూరం సూర్యనారాయణ కారం వెంకటేశ్వరరావు ఎస్కే జాన్ పాషా, తంగెళ్ళమూడి రమేష్ , కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## అణచివేతకు వ్యతిరేకంగా పుట్టిన చైతన్య జ్వాలే సాయుధ పోరాటం

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**

**మధిర,సెప్టెంబర్ 11, వుదయం, ప్రతినిధి:**



హింస, వెట్టిచాకిరి, అణచివేతకు వ్యతిరేకంగా పుట్టిన చైతన్య జ్వాలలే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మధిరలో సీపీఐ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి వాసిరెడ్డి వెంకటపతి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాగాలకు సిద్ధపడి పోరాడారని, మధిర ప్రాంతంలోని అనేక గ్రామాల ప్రజలు నిజాం, రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని గుర్తుచేశారు. నాటి పోరాట ఫలితంగానే పేదలకు లక్షలాది ఎకరాల భూమి దక్కిందన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం, మంగళగిరి రామానుజం, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, రమేష్ నాగకృష్ణ, నాయకర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే మా బలగం.... అధికారం అలంకారం కాదు

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్**

**కల్లూరు,సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



దశాబ్ద కాలపు నిర్బంధాల నుంచి స్వేచ్ఛను కోరుకుంటూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పేర్కొన్నారు. పదవి అనేది అలంకారం కాదని, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతను మరింత పెంచిందని ఆమె స్పష్టం చేశారు. కుటుంబం దాటుకుని ప్రజా పాలన ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకోలేవు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన అత్యంత పారదర్శకంగా, దిగ్విజయంగా సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అణచివేతలను, సవాళ్లను ఎదుర్కొని నిలబడిన కాంగ్రెస్ కేడర్‌కు, నాయకులకు తమ కుటుంబం ఎల్లప్పుడూ కొండంత అండగా ఉంటుంది. గతంలో వైద్య వృత్తి ద్వారా సేవలందించిన తమ కుటుంబానికి, ప్రస్తుతం రాజకీయం ద్వారా సత్తుపల్లి ప్రజలకు విస్తృతంగా సేవ చేసే అదృష్టాన్ని ప్రజలు కల్పించారు.

లక్ష్యం నిరుద్యోగరహిత సత్తుపల్లి నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల పురోగతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తాం. సత్తుపల్లిని 'నిరుద్యోగ రహిత నియోజకవర్గం'గా తీర్చిదిద్దడమే డాక్టర్ మట్ట కుటుంబ ప్రధాన ఆశయం. విద్యార్థులు, మహిళలు అన్ని రంగాల్లో స్వీయ ప్రతిభతో గర్వంగా రాణించేలా పూర్తి సహకారం అందిస్తాం.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

- **ఆయిల్ పామ్ సాగు విధానాన్ని వివరించిన అధికారులు**
- **రైతు వేదికలో ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో సదస్సు**

**గట్టుప్పల్ , సెప్టెంబర్ 11(వుదయం):**



రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు సేంద్రియ వ్యవసాయంపై మక్కువ చూపినప్పుడే అధిక లాభాలు పొందవచ్చని ఆత్మ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో 'పంట మార్పిడి విధానం'పై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన హార్టికల్చర్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే విధానం, దానికి అనువైన నేలలు మరియు మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు వివరంగా స్పష్టం చేశారు. అలాగే నేల సారం పెరగడానికి పంట మార్పిడి విధానం ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి రేవతి, అధికారుల బృందం రాకేశ్, కార్తీక్, ఏఈఓలు, బిటిఎమ్ రమేష్‌తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చేయూత పింఛన్ దరఖాస్తు పరిశీలన

**ఎంపీడీవో మొక్కపాటి నరసింహారావు**

**చిలుకూరు సెప్టెంబర్ 11 :( వుదయం )**

మండలంలో శుక్రవారం చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను పరిశీలించిన ఎంపీడీవో మొక్కపాటి నరసింహారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తు తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ, సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే చేయూత పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియను సైతం మరింత సులభతరం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించింది. ఇకపై అవసరమైన కొన్ని ముఖ్యమైన సర్టిఫికెట్లు వెంటనే అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్ ద్వారా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో పేర్కొన్నారు, వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో భౌతికంగా పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**డిప్యూటీ సీఈవో కే. మహాలక్ష్మి**

**మునగాల, సెప్టెంబర్ 11 (వుదయం):**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ సీఈవో కే. మహాలక్ష్మి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మునగాల మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్, ఎంపీడీవోతో పాటు వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కే. మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అన్ని శాఖల పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే చేపట్టిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద జలనిధి కార్యక్రమానికి సంబంధించిన సోక్‌పిట్లు, ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యతనిస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

**ఆర్డీఓ, ఎంఆర్ఓలకు బీజేపీ ఆధ్వర్యంలో వినతి**

**చండూరు, సెప్టెంబర్ 11(వుదయం):**



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు భూతరాజు శ్రీహరి ఆధ్వర్యంలో నాయకులు ఆర్డీఓ శ్రీదేవి, ఎంఆర్ఓ రమాకాంత్ శర్మలకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని మహోన్నతమైన రోజని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలు మరియు జమీందారీ-జాగీర్దరీ దోపిడీ నుంచి విముక్తి పొంది హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక రోజని గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు ఎంఐఎం పార్టీ చేతిలో కీలుబొమ్మలుగా మారి విమోచన దినోత్సవాన్ని పక్కనబెట్టాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి దీనిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై జాతీయ జెండాలను ఎగురవేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, తడకమళ్ళ శ్రీధర్, రావిరాల శ్రీను, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు పడసబోయిన శ్రీను, సోమ శంకర్, ఆవుల అశోక్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పేర్ల గణేష్, ఉపసర్పంచులు పల్లపు స్వామి, కడారీ నర్సింహ, దోటి కిరణ్, కర్నాటి శ్రీను, గండు శ్రీకాంత్, వరికుప్పల రామలింగయ్య, నలపరాజు యాదయ్య, దోటి శివ, మంచుకొండ సాగర్, కట్కూరి రామలింగయ్య, వరికుప్పల వెంకన్న, వరికుప్పల విష్ణు, ఇడికూడా శేఖర్, పులిజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ జట్లకు ఎంపికలు

**మునగాల, సెప్టెంబర్ 11 (వుదయం):**

సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలను ఈ నెల 13వ తేదీ ఆదివారం మునగాల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి నామా నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణంలో ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర, సబ్‌జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనే సూర్యాపేట జిల్లా జట్లను ఈ ఎంపికల ద్వారా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. జూనియర్ బాలుర విభాగంలో 20 సంవత్సరాల లోపు వయస్సు, 75 కిలోల లోపు బరువు ఉన్న క్రీడాకారులు, సబ్‌జూనియర్ బాలికల విభాగంలో 16 సంవత్సరాల లోపు వయస్సు, 55 కిలోల లోపు బరువు ఉన్న క్రీడాకారులు ఎంపికలకు అర్హులని తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల జాబితా వెంట తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా జట్టుకు ఎంపిక కావాలని నిర్వాహకులు కోరారు.

## రోడ్డు విస్తరణ.. చిరు వ్యాపారుల పొట్టపై దెబ్బ!



**మునగాల, సెప్టెంబర్ 11 (వుదయం):**

మునగాల మండల కేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు చిరు వ్యాపారుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా సర్వీస్ రోడ్డు వెంట ఉన్న పలు చిరు వ్యాపారాల దుకాణాలను అధికారులు జెసిబి సాయంతో తొలగిస్తున్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణతో రాకపోకలు సులభతరం కావడం, ప్రమాదాలు తగ్గడం మంచిదేనని చెబుతున్నప్పటికీ, తమ జీవనోపాధికి ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణాలను తొలగించడం తమ కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని చిరు వ్యాపారులు వాపోతున్నారు. "రోడ్డు విస్తరణ పేరుతో మా పొట్ట కొడుతున్నారు" అని పలువురు చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా దుకాణాలు తొలగించడంతో తమకు ఉపాధి లేకుండా పోయిందని, వ్యాపారాలపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల పరిస్థితిని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో చిరు వ్యాపారుల జీవనోపాధికి కూడా భంగం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డు విస్తరణతో అభివృద్ధి సాధించడంతో పాటు, ఆ అభివృద్ధి భారాన్ని పేద, మధ్యతరగతి చిరు వ్యాపారులపై మోపకుండా మానవతా దృక్పథంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**చర్ల, సెప్టెంబర్ 11: (వుదయం ప్రతినిధి)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ శుక్రవారం చర్ల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను పిలిపించి వారి ప్రవర్తన, ప్రస్తుత కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవనం సాగించాలని, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలని డీఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్, చర్ల పోలీస్‌స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గోపూజ,తులసి పూజ

**మధిర, సెప్టెంబర్,11, వుదయం, ప్రతినిధి:**



మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో పసుపు కొమ్ములతో ఘనంగా వాసవి మాతకు అలంకరణ.మధిరలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.శ్రావణ మాస ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వాసవి మాతకు పసుపు కొమ్ములతో అత్యంత సుందరంగా విశేష అలంకరణ చేశారు. పసుపు కొమ్ములతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం గోపూజ, తులసి పూజ కార్యక్రమాలను దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసులు శేషాచార్యులు శాస్త్రోక్తంగానిర్వహించారు.ప్రత్యేక పూజలు,మంత్రోచ్చారణలతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు, దాచేపల్లి రాము, పల్లపోతు నరసింహారావు,దేవిశెట్టి శ్రీనివాసరావు, కపిలవాయి జగన్‌మోహన్‌రావు, నేరెళ్ళ శ్రీనివాసరావు, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్), పల్లపోతు గోపాలకృష్ణమూర్తి, పెరుమాళ్ళ సత్యనారాయణ, జంగాల మురళి, తూములూరు నారాయణరావు,నాళ్ల జీవన్‌కృష్ణ, వందనపు శ్రీనివాసరావు,వేములపల్లి విశ్వనాథం,వందనపు షర్మిల, మంగతాయారు, పెరుమాళ్ళ దుర్గారాణి,నిడమానూరు వజ్రం, మేళ్లచెరువు రాధ, మైలవరపు గీత, బూరెల లక్ష్మి దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 360 లీటర్ల నకిలీ డీజిల్ డబ్బాల సీజ్

**ఎస్సై బండి మోహన్ బాబు**

**చిలుకూరు సెప్టెంబర్, 11:( వుదయం )**



మండల కేంద్రంలోని జానకి నగర్ స్టేజి వద్ద ఓ వే బ్రిడ్జి వద్ద నకిలీ డీజిల్ అమ్ముతున్నారని పోలీసు సమాచారంతో దాడి చేసి డీజిల్ డబ్బాలను సీజ్ చేసినట్లు ఎస్సై మోహన్ బాబు విలేకరులకు తెలిపారు, వివరాలుకు వెళితే,ఖానారం ప్రజాపత్ అనే వ్యక్తి చిలుకూరు గ్రామ శివారు లోని జానకి నగర్ స్టేజి మురుగన్ వెబ్రిడ్జ్ వద్ద నేషనల్ హైవే-167 రోడ్డు ప్రక్కన ఒక స్టాల్ ను ఏర్పాటూ చేసి ఒక వ్యక్తి ని సేల్స్ మెన్ గా పెట్టి టాటా మోటార్స్ లిమిటెడ్ కంపెనీ మరియు గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్స్ లిమిటెడ్ కంపెనీలకు చెందిన పేర్లను మరియు లోగో లను ఉపయోగించి నకిలీ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్‌ను అసలైన ఉత్పత్తులుగా విక్రయిస్తూ అమాయకమైన వినియోగదారులను మోసం చేస్తూ, టాటా మోటార్స్ లిమిటెడ్ కంపెనీ మరియు గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్స్ లిమిటెడ్ కంపెనీల ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడు అని సంస్థలో గత పది సంవత్సరాల నుండి సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ గా పనిచేస్తున్న గరికిముక్కు విజయ్ కుమార్, తండ్రి :దాసు, వయస్సు : 38 సంవత్సరాలు, కులం: ఎస్సి-మాల. నివాసం: ఇంటి నం. 4-6-57, సి పి ఆర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్. అను వ్యక్తి ధరఖాస్తు ఇవ్వగా, అట్టి స్థలం వద్ద నుండి 360 లీటర్ ల నకిలీ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్‌ను స్వాదీన పరుచుకొని కేసు నమోదు పరిచి విచారణ ప్రారంభించనైనది అని చిలుకూరు ఎస్సై బండి మోహన్ బాబు తెలిపినారు.



## సోలార్ ప్రాజెక్టు భూముల వెరిఫికేషన్

**మునగాల, సెప్టెంబర్ 11 (వుదయం):**

మునగాల మండలంలోని ఈదుల వాగుతండా గ్రామంలో సోలార్ ప్రాజెక్టుకు సంబంధించిన భూముల వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు శుక్రవారం చేపట్టారు. పీడీ, అడిషనల్ పీడీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టుకు ప్రతిపాదించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన భూముల వివరాలు, అందుబాటులో ఉన్న స్థలాలు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధికారులు పరిశీలించి వివరాలు సేకరించారు. భూముల పరిశీలనలో భాగంగా అవసరమైన సమాచారాన్ని సంబంధిత అధికారుల నుంచి తెలుసుకున్నారు. భూ పరిశీలన కార్యక్రమంలో డీపీఎం, గ్రామ సర్పంచ్, ఏపీఎం (నాన్‌ఫామ్), ఏపీఎం, సీసీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 వుదయం ప్రతినిధి**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. దళితులు ఉన్నత పదవుల్లోకి ఎదగడాన్ని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి దూడెం వెంకటరమణ, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ విమర్శించారు.

**సంక్షేమం కోసం చేసిందేమీ లేదు**

శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్పీకర్‌పై వ్యాఖ్యలు బాధ కలిగిస్తున్నాయని, రాజ్యాంగ బద్ధ పదవులను కించపరచడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. దూడెం వెంకటరమణ మాట్లాడుతూ.. "మాజీ సీఎం కేసీఆర్ కు దళితులపై నిజమైన ప్రేమ లేదు. రిజర్వేషన్లు అమలు చేయడం తప్ప సంక్షేమం కోసం చేసిందేమీ లేదు. గతంలో దళితుడైన మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు హోదా ఇవ్వాల్సి వస్తుందనే ప్రతిపక్ష హోదానే ఇవ్వలేదు. ఇప్పుడు దళితుడు గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ గా ఉంటే 'అధ్యక్షా' అని లేచి నిలబడాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. ప్రతిపక్ష నేత హోదా, సదుపాయాలు అనుభవిస్తూ ఫామ్ హౌస్ కే పరిమితం కావడం శాసనసభను అవమానించడమే" అని ఆరోపించారు.

**ప్రజా సమస్యలపై చర్చించకుండా గందరగోళం ఎందుకు?**

అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఉన్నా వాడుకోకుండా బీఆర్ఎస్ సభ వెలుపల గందరగోళం సృష్టిస్తోందని మండిపడ్డారు. చొక్కాలు విప్పేసి, పోలీసుల పట్ల ఇష్టారీతిన వ్యవహరించడం ప్రజాప్రతినిధులకు తగదన్నారు. సీఎంను ఏకవచనంతో సంబోధిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడటం వ్యవస్థలను అవమానించడమేనన్నారు. నల్ల చొక్కాలతో నినాదాలు, రాతలతో అసెంబ్లీలోకి ప్రవేశించే ప్రయత్నం నిబంధనలకు విరుద్ధమని, అడ్డుకున్న పోలీసులను కించపరచడం సమర్థనీయం కాదన్నారు. పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావు తదితరులు పోలీసుల పట్ల వ్యవహరించిన తీరును ఖండిస్తున్నామని, నిరసన రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా ఉండాలన్నారు. స్పీకర్ ను, ఆయన కుటుంబాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు

**ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్**

**మునగాల, సెప్టెంబర్ 11 (వుదయం):**



శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్ సూచించారు. శుక్రవారం మునగాల పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎస్ఐ సంజీవరెడ్డి మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు, ధ్వని పరికరాల వినియోగంపై నిబంధనలు, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం




**విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు**

**మునగాల, సెప్టెంబర్ 11 ( వు దయం):**

మునగాల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం జడ్పీహెచ్ఎస్ మునగాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల విద్యాధికారి శ్రీ పిడతల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మునగాల మండల అభివృద్ధి అధికారి శ్రీ రమేష్ దీన్ దయాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన 9 మందికి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన 13 మందికి ఎండీఓ, ఎంఈఓల చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జిల్లా ఉత్తమ ఎంఈఓగా మునగాల మండల ఎంఈఓ శ్రీ పిడతల వెంకటేశ్వర్లు, జిల్లా ఉత్తమ గెజిటెడ్ మాస్టర్‌గా శ్రీమతి గోన అనురాధ (జడ్పీహెచ్ఎస్ నరసింహులగూడెం), జిల్లా ఉత్తమ పాఠశాలగా జడ్పీహెచ్ఎస్ గణపవరం తరపున శ్రీమతి శ్రీపాది జయలక్ష్మి, జిల్లా ఉత్తమ ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలిగా శ్రీమతి అన్నపూర్ణ (ఎంపీపీఎస్ కొక్కిరేణి) లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం వారిలో మరింత స్ఫూర్తిని నింపుతుందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, మాస పత్రిక సంపాదకవర్గ సభ్యుడు శ్రీ పప్పుల వీరబాబు, పీఆర్‌టీయూ-టీఎస్ మునగాల మండల శాఖ అధ్యక్షులు అడిదల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుల్తాని శంకర్, యూటీఎఫ్ బాధ్యులు ఎండీ సత్తార్, టీపీటీఎఫ్ జిల్లా బాధ్యులు చెవుల బిక్షం, ఎస్టీయూ మండల బాధ్యులు సత్తూరి బిక్షం, గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు దీపాదేవి, తేజారామ్ తదితరులు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కొండ్ర సైదమ్మ

**మునుగోడు, సెప్టెంబరు 11( వుదయం):**




కోరటికల్ గ్రామానికి చెందిన కొండ్ర సైదమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. చందుపట్ల మహాత్మా జ్యోతి బాపూలే బాలికల పాఠశాలలో టీజీటీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె.. విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపొందించేందుకు చేస్తున్న కృషికి ఈ పురస్కారం లభించింది. కట్టంగూర్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో అంబటి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆమెను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## సమాజంలో అత్యున్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 11 వృదయం జిల్లా ప్రతినిధి

ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి లో ఈరోజు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ మందుల శ్రీరాములు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు సన్మానించడం ఉపాధ్యాయులకు గొప్ప వరమని ఇలాంటి అవకాశం కొందరికే దక్కుతుందని, ఆ అవకాశం వీరికి దక్కడం గొప్ప అదృష్టంగా భావించాలని అన్నారు. గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్యాభ్యాసాన్ని మరియు విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తు వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులే ముందుకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సూచనల మేరకు విద్యాశాఖ బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారి ఆదేశాల మేరకు అన్ని విద్యాసంస్థలలో ఇంగ్లీష్ ప్రావీణ్యత, ప్రతి సబ్జెక్టుపై పట్టు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, నిర్వహిస్తూ, పక్క డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అత్యుత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధనలు సాగుతున్నాయని, కావున జిల్లా ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నత భవిష్యత్తు కోసం ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఒ శ్రీనివాసరావు, జెడి అనసూయ, డిఐఈఓ రాజేంద్రప్రసాద్, హార్టికల్చర్ అధికారి మరియన్న, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గిరిజ, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, సన్నన గోపాలకృష్ణ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ఉపాధ్యాయులు అప్పారావు రవి, ఆర్ రాధిక, సిహెచ్ శ్రీజ, కవిత, మమత మరియు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అచ్చ ప్రశాంత్, సందు సురేష్, కారింగుల రాజశేఖర్, లావణ్య , అబ్దుల్ హైమద్, పెద్ద మాముల నాగరాజు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష..

- బీఆర్ఎస్‌లోకి ఇప్పలపల్లి ఉప సర్పంచ్ సహా గ్రామ ప్రజలు
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..



భూపాలపల్లి సెప్టెంబర్ 11 వృదయం ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినోద్ తో పాటు గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారి సమక్షంలో వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు గండు శ్రీనివాస్, ఆకుతోట వీరస్వామి మరియు పాల రమేష్, తోటేటి రాజు, భైరగాని బాపులు, గుర్రపు రాంబాబు, దూదపాక స్వామి, దూదపాక రమేష్, దూదపాక ప్రవీణ్, శ్రీపతి తిరుపతి, భైరగాని సతీష్, గద్దం కుమార్, దూదపాక ఓదెలు, సరిగొమ్ముల రాజేందర్, గండు రాజేష్, గండు చంద్రమౌళి, తోటేటి అశోక్, సరిగొమ్ముల కుమార్, దూదపాక సమ్మారావు తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ గారే శ్రీరామరక్ష అనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మిత్రుడు వినోద్ కుమార్ తో పాటు పార్టీలో చేరిన పెద్దలందరికీ స్వాగతం తెలిపారు. ఇప్పలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో పార్టీకి దూరమైన వారు, ప్రస్తుతం తటస్థంగా ఉన్నవారు తిరిగి బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు మేలు జరుగుతుందనే అభిప్రాయం ప్రజల్లో రోజురోజుకూ బలపడుతోందని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తే, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం దిశగా తీసుకెళ్తోందనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇప్పలపల్లి నుంచి పార్టీలో చేరిన వారందరికీ మరోసారి స్వాగతం పలుకుతూ, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనను, స్థానిక ఎమ్మెల్యే పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గతంలో గండ్ర వెంకట రమణా రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ భేదాలు లేకుండా గ్రామాల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ, అధికార - ప్రతిపక్ష పార్టీల మధ్య తేడా చూపుతున్నారని విమర్శించారు. రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్ల బోనస్ వంటి హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, అందుకే పలువురు బీఆర్ఎస్‌లోకి తిరిగి వస్తున్నారని స్పష్టమవుతున్నారని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి గండ్ర వెంకట రమణా రెడ్డి గారు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్‌డ్యాంలు, మొగుళ్లపల్లి బ్రిడ్జి వంటి పనులు ఆయన పని తీరుకు నిదర్శనమని అన్నారు. ఇప్పలపల్లి గ్రామ ప్రజలు బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామమని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు...

## మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్

మహబూబాబాద్, సెప్టెంబర్.11 వృదయం జిల్లా ప్రతినిధి



శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో మట్టి గణపతి ప్రతిమలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందికి పంపిణీ చేశరు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా, రసాయన రహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి, ప్రమాదకర రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించి నీటి మూలాలను, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టిక్, రసాయన విగ్రహాల వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి శ్రీజ, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం

- తాండూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



తాండూరు, సెప్టెంబర్ 11వృదయం ప్రతినిధి:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూరు నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, విజ్ఞానం, నైతిక విలువలను పెంపొందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, నూతన ఉత్సాహం ఏర్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ప్రభుత్వ ఉపాధ్యాయులు పిఆర్టియు నాయకులు యుటిఎఫ్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం



ముస్మి సర్పంచ్ బానోత్ దేవేందర్

కొత్తగూడ సెప్టెంబర్ 11(వృదయం ప్రతినిధి):

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని ముస్మి గ్రామ సర్పంచ్ బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్మి గ్రామానికి చెందిన కల్తీ నాగేశ్వర్ రావుకు రూ.1,75,000 విలువైన సీఎంఆర్ ఏఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ దేవేందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ రూప్‌సింగ్, వజ్జ సారయ్య, ఇర్ప రాజేశ్వరరావు, బోడ ఈర్యతో గట్టి రమేష్ పలువురు మండల నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు సునీతను పరామర్శించిన గ్రామస్తులు



తొర్రూరు సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి రావడంతో వెలికట్ట శివారు బొజ్యా తండా గ్రామస్తులు హన్మకొండలోని వారి స్వగృహంలో ఆమెను పరామర్శించారు. గ్రామస్తులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకురాలు సునీత రాజేందర్ గ్రామస్తులకు చేసిన సేవలు మరువలేనివని, ఆమె త్వరగా కోలుకోని ప్రజాసేవలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది విగ్రహ ఏర్పాటును ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుంది



ఖానాపురం, సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి):

నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ఎంపిపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓడిసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది విగ్రహాన్ని నర్సంపేట మెడికల్ కాలేజ్ ముందు ఏర్పాటు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అనుమతులు లేవంటూ విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించడానికి తీవ్రంగా ఖండిస్తూ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తీసుకువచ్చి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సబవని వారు ప్రశ్నించారు. గతంలో ఏ నాయకుడు చనిపోయినా ఊరు వాడ మండలంలో ఎలాంటి పర్మిషన్ లేకుండానే విగ్రహాలు ఏర్పాటు చేశారని ప్రభుత్వానికి గుర్తు చేశారు. విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పర్మిషన్ ఇవ్వాలని కేసులు పెట్టి ఆపుతామంటే ఎన్ని కేసులకైనా వెనకాడేది లేదని తెలుపుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్ని కేసులు పెట్టిన భయపడలేదని ఇలాంటి తాటాకు సప్పులకు బిఆర్ఎస్ నాయకులు భయపడని ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులకు గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రామ సహాయం ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగు సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్, నాయకులు మర్రి రామస్వామి, బాదావత్ బాలకిషన్, వేల్పుల లింగయ్య, షేక్ మౌలానా ఎర్రబెల్లి మల్లయ్య, నోముల నరేష్, వడ్డే రాశేఖర్, అంగిరేకుల నాగరాజు, గంగాపురం అనిల్, రాపాక సురేష్, ముద్దంగుల సంపత్, జట్టి వెంకన్న, చూడి లింగారెడ్డి, దంతాలపల్లి వెంకటసాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు...

పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, భావితరాలకు ఆ స్ఫూర్తిని అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు చాలా ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ముఖ్యఅతిథిగా హాజరై పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో రైతులు, కూలీలు, పేద ప్రజలు తమ హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక మహత్తరమైన చారిత్రక ఉద్యమం. నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య వ్యవస్థ, దొరల దోపిడీ, వెట్టిచాకిరి, బలవంతపు వసూళ్లు, రైతులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సంఘటితమై పోరాట బాట పట్టారని తెలిపారు. 1948 నుండి 1951 వరకు సాగిన ఈ మహోన్నత పోరాటంలో రైతాంగం కమ్యూనిస్టు ఉద్యమం వేలాది కమ్యూనిస్టులతో సంఘటితమైంది. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. దొడ్డి కొమరయ్య అమరత్వం ఈ పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచింది.చాకలి ఐలమ్మ వంటి వీర నారీమణులు, అనేక మంది రైతు నాయకులు, మహిళలు, యువకులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. వెట్టిచాకిరి నిర్మూలన, భూమిపై రైతుల హక్కు, సామాజిక సమానత్వం వంటి లక్ష్యాలతో సాగిన ఈ ఉద్యమం తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు.




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కేవలం గత చరిత్ర మాత్రమే కాదు. అది నేటి తరాలకు అన్యాయానికి ఎదురు నిలబడే ధైర్యం, హక్కుల కోసం పోరాడే సంకల్పం, ప్రజల ఐక్యత యొక్క శక్తిని గుర్తుచేసే స్ఫూర్తిదాయకమైన ఉద్యమం అని అన్నారు. ఈ చారిత్రక పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలను, పోరాట స్ఫూర్తిని యువతకు చేరావేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కోడెం స్వామి, సహాయ కార్యదర్శి ఆరేపల్లి మానస్ కుమార్, పట్టణ కార్యదర్శి కలపల్లి నవీన్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం సాయి ఆజాద్, తుంగరాజు అఖిల్, శంకర్, అంజి పాల్గొన్నారు.

## అమావాస్య కుంకుమ పూజలు నారికేళాభిషేకం

అమ్మ వారికి 51 చీరలతో అలంకారం

జగిత్యాల సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి)



జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు దగ్గర గల శ్రీసూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో శ్రావణ మాసం అమావాస్య శుక్రవారం సందర్బంగా మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నారికేళాభిషేకం అమ్మ వారికి 51 చీరలతో అలంకరణ లలిత సహస్రనామ పారాయణం చేపట్టారు అనంతరం మాతలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు శ్రావణ మాసం సందర్భంగా కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు అలాగే అమ్మ వారి శేష వస్త్రం అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనం లతో బహుకరించారు అనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ మహిళా సభ్యులు వొడ్నాల లత వడ్లగట్ట స్వాతి భారతాల గీత సాయి రాణి సంధ్య భాగ్య లక్ష్మి చంద్ర కళ అవంతిక గంగమ్మ పద్మావతి సుజాత దివ్య శిరిష అంజలి మాధురి శిరిష జమున మనీత గంగజల ప్రియాంక సాయి ప్రసన్న అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి

కోరుట్ల సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి)

స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పగడ్బందీగా నిర్వహించాలని ఇవన్నీ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు శుక్రవారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ 6వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు నోటీసుల విచారణ ఓటర్ల ఆధారాల సేకరణఆన్లైన్ నమోదు విధానం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు నో మ్యాపింగ్ అనామిలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలని ప్రతి దశలో పారదర్శక పాటిస్తూ అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య పలువు అధికారులు గ్రామ నాయకులు బిఎల్ఓ లు బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ సంఘాల ద్వారా అవసరాలను గుర్తించాలి

పెద్దపల్లి ,సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి)

గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు Drdo మేడం గారు జీపీడీపీ VPRP ద్వారా గ్రామ స్థాయి లో అన్ని కుటుంబాలకు మహిళ సంఘాల ద్వారా అవసరాలను గుర్తించి ఆచరణ జరిగేలా ఆన్లైన్ ద్వారా నమోదు చేయబడిన అంశాలను గ్రామ సభ లో ఆమోదం పొందేలా తీర్మానం జరిపించాలని దీనికి గ్రామం లోని అన్ని శాఖలు చేపట్టవలసిన కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశం పై idoc మీటింగ్ హాల్ నందు జిల్లా అధికారులకు వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానం

కోరుట్ల సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి)

కోరుట్ల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించారు విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేసిన 14 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కృష్ణచైతన్య మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ లు హాజరయ్యారు విద్యారంగంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను వారు అభినందించారు ఉపాధ్యాయులు నిబద్ధత కృషి సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం ఎంపీడీఓ సూపరిండెంట్ చక్రధర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి ఆనందరావు వి గంగాధర్ జోష్న భారీ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రణతి జూనియర్ కళాశాలలో విహెచ్‌పి, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' అవగాహన సదస్సు

రాయికల్ సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి )



యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జాతీయ భావంతో దేశ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బజరంగ్ దళ్ జగిత్యాల జిల్లా రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రణుతి జూనియర్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన, మార్గదర్శక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత ఆరోగ్యంతో పాటు వారి విద్య, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. వ్యసనాల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, వ్యసనరహిత యువతను అందించడమే 'నషా ముక్త్ భారత్ అభియాన్' లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఎస్ఐ సైఫుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ బందెల తిరుపతి, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ వినయ్, మండల కో-కన్వీనర్ రాజు, కళాశాల ప్రముఖ్ వరుణ్, రవి కిరణ్, ప్రశాంత్, అజయ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీకురు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

(వృదయం ప్రతినిధి )చిగురుమామిడి :సెప్టెంబర్ 11:



తెలంగాణ ఉద్యమకారుడు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్,చిగురుమామిడి మండల మాజీ జెడ్పీటీసీ,మాజీ సర్పంచ్ గీకురు రవీందర్ ఇటీవల మృతిచెందగా శుక్రవారం వారి స్వగృహానికి మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్,చొప్పదండి మాజీఎమ్మెల్యే బొడిగ శోభ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిలు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ తన సుదీర్ఘ ఉద్యమ సహచరుడు, ప్రజా సేవకుడు అయిన గీకురు రవీందర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆప్తుడైన రవీందర్ అకాల మరణం వారి కుటుంబానికే కాకుండా,చిగురుమామిడి మండల ప్రజలకు తీరని లోటని అన్నారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మచ్చ పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రవీందర్,తెలంగాణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కునచ్చుల మహేందర్,వెంకటేశ్వరపల్లె సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి చెరుకు చిన్న సమ్మయ్య,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ గునుకుల మధుసుదన్ రెడ్డి,అచ్చ రవీందర్,పిల్లి తిరుపతి, భీమర లక్ష్మణ్,తిప్పారపు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గందే చిరంజీవి, పెసరి హరీష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పడాల శ్రీనివాస్,యువమోర్చా ప్రెసిడెంట్ సిద్ధంకి అనిల్, పార్టీ నాయకులు మామిడి రమేష్,గందె రమేష్,నక్క రాజేందర్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుసగా 4 రోజుల పాటు బ్యాంకులు బంద్..

దేశవ్యాప్తంగా క్లోజ్.. ముందే జాగ్రత్త పడండి..!!

పెద్దపల్లి , సెప్టెంబర్ 11 (వృదయం ప్రతినిధి)




సెప్టెంబర్ 11న దేశవ్యాప్త బ్యాంక్ సమ్మెకు బ్యాంక్ యూనియన్లు పిలుపునిచ్చాయి. వారానికి ఐదు రోజుల పని విధానం, పింఛను సమస్యల పరిష్కారం వంటి డిమాండ్లతో ఈ సమ్మె చేపడుతున్నారు. దీని ప్రభావంతో బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయని చెప్పవచ్చు. సెప్టెంబర్ 11న సమ్మె ప్రభావంతో బ్యాంకు సేవలు ప్రభావితం కానుండగా.. ఆ తర్వాత సెప్టెంబర్ 12న రెండో శనివారం బ్యాంకులకు సాధారణ సెలవు కావడంతో ఆ రోజు మూతపడనున్నాయి. ఇక సెప్టెంబర్ 13న ఆదివారం బ్యాంకులు ఉండవు. ఆ తర్వాతి రోజు సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగ సెలవుల కారణంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు దేశవ్యాప్తంగా నిలిచిపోనున్నాయి. దీంతో సెప్టెంబర్ 11 నుంచి 14 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు దేశవ్యాప్తంగా బ్యాంకులు మూతపడనున్నాయని చెప్పవచ్చు. దీంతో వల్ల బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కుల క్లియరెన్స్‌తో పాటు ఇతర సేవలు నిలిచిపోనున్నాయి. సాధారణ ప్రజలతో పాటు వ్యాపార, వాణిజ్య వర్గాలపై ఇది ప్రభావం చూపనుంది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే సెప్టెంబర్ 28 నుంచి మరో మూడు రోజుల పాటు, ఆపై అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి..!!

## బాలాజీకి ఘన సన్మానం

ముత్తారం సెప్టెంబర్ 11(వృదయం ప్రతినిధి):



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి ఎన్నికైన దొడ్డ బాలాజీకి పార్టీ నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఆమె భర్త గోవిందుల ఆనంద్, సీనియర్ నాయకుడు దుండే రాజేందర్ బాలాజీ స్వగృహానికి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి దొడ్డ బాలాజీ చేసిన కృషిని పార్టీ అధిష్ఠానం గుర్తించి మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో బాలాజీ కీలక పాత్ర పోషించాలని కోరారు.

# రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి వేగం పెంచండి!

- అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష
- 80 అడుగుల రోడ్డు, బద్ది పోచమ్మ ఆలయ పనుల పరిశీలన

**వేములవాడ, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి):**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శుక్రవారం వేములవాడలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను ఆర్అండ్బీ, ఇతర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు చేపడుతున్న 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్.. మురుగునీటి కాలువ, విద్యుత్ టవర్ల నిర్మాణం, రోడ్డు పనుల పురోగతిపై ఆరా తీశారు. ఒక్కో పనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆధునాతన గోశాల పనుల పురోగతిపై వివరాలు సేకరించారు. ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేందుకు కూలీల సంఖ్యను పెంచాలని, నిత్యాన్నదాన సత్రం పనులు సైతం వేగవంతం చేయాలని ఆదేశించారు. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్.. ప్రణాళిక ప్రకారం గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను ఆయా శాఖల అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ ఆర్డీవో కేవీస్బీ కుమారి,



ఆర్అండ్బీ ఎస్ఈ భీమ్లా నాయక్, డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, తహసీల్దార్ జయంత్, రాజన్న ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నేతలు

**కోరుట్ల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కథలాపూర్ మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతు తెలంగాణ విమోచన దినోత్సవం (సెప్టెంబర్ 17) ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విమోచన పొందిన 17 సెప్టెంబర్ 1948 ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయ్యింది ఈ విమోచన కోసం వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారు ఈ త్యాగాలను స్మరించుకోవడానికి భావి తరాలకు తెలంగాణ చరిత్రను తెలియజేయడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతునన్నాం కావున ఇట్టి అంశాలను పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వానికి పంపించి సెప్టెంబర్ 17 ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించి నిర్వహించాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు



పాఠశాలలు గ్రామ పంచాయతీలలో జాతీయ జెండా ఆవిష్కరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు అమరవీరుల కుటుంబాలను సత్కరించాలని పాఠశాలల్లో తెలంగాణ చరిత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుచున్నామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం కథలాపూర్ మహేష్ గడ్డం జీవన్ రెడ్డి ఒడ్డెటి సునీల్ కాసోజి ప్రతాప్ కల్లెడ ప్రసాద్ ముస్కరి కిషోర్ వీరమళ్ళ శ్రీనివాస్ ముంజ వీరేందర్ ఎల్లా వినోద్ క్యాతం జలందర్ ప్రమోద్ రాహుల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం అభివృద్ధికి కేంద్రంపై ఒత్తిడి

**ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎంపీ వంశీకృష్ణ**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ రామగుండం ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమార స్వామి తదితరులు ఎంపీకి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎన్టీపీసీలోని ఐఎన్టీయూసీ నాయకులు బాబర్ సలీం పాషా నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ వంశీకృష్ణ మాట్లాడారు. రామగుండం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాకా వెంకటస్వామి కాలం నుంచి తమ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతున్నాయని తెలిపారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత ఉన్నతాధికారులతో పాటు గురుదీప్ సింగ్‌ను కూడా కలిసి సమస్యలను వివరించినట్లు ఎంపీ తెలిపారు. స్థానిక కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకపోతే ప్రజలు, కార్మికుల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దళితుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఎంపీ వంశీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతున్నా బీజేపీ నాయకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అయోధ్య నిధుల దుర్వినియోగం అంశంపై కూడా బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ శుద్ధి కార్యక్రమాల పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్న రాజకీయ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రామగుండం ప్రాంత ప్రజల చిరకాల అవసరాలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో నిరంతరం ప్రయత్నిస్తున్నామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం కేంద్ర మంత్రులతో చర్చలు జరుపుతున్నామని, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా రామగుండం ప్రాంతానికి అవసరమైన రైల్వే సౌకర్యాల కోసం రైల్వే ఉన్నతాధికారులను ఎప్పటికప్పుడు కలిసి ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తున్నామని చెప్పారు. రామగుండం విమానాశ్రయం ఏర్పాటు కోసం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని ఎంపీ వెల్లడించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంగా మరింత అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు, కార్మికులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రామగుండం ప్రజలు, కార్మికుల సమస్యలు తన దృష్టికి వచ్చిన ప్రతిసారీ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను కలుస్తూ, అవసరమైతే కేంద్ర స్థాయిలో కూడా పోరాడుతానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**రామడుగు, సెప్టెంబర్ 11 (వు దయం ప్రతినిది )**

సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల కు 30 మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలోనిర్వహించారు. ఈ కార్యక్రమం లో దాసరి రాజమల్లు తహసీల్దార్, ఎస్. రాజేశ్వరి ఎంపీడీవో ఎంఈఓ రంగనాథ్ శర్మహెడ్‌మాస్టర్లు,ఉన్నత పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలిని కరీంనగర్ నిజామాబాద్ సిద్దిపేట ఐటీ హబ్ లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఐటీ హబ్ వల్ల ఐటీ విద్యార్థులకు నిరుద్యోగులకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు ఉత్తర తెలంగాణ లో జగిత్యాల ముఖ్యమైన ప్రాంతం అని ఐటీ హబ్ ఏర్పాటు వల్ల నిరుద్యోగులు అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిని జగిత్యాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నపుడు శ్రీదర్ బాబు మంత్రి గా ఉన్నపుడు జే ఎన్ టి యు కళాశాల బాసర ఐఐటీ వచ్చాయన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని సభా వేదికగా మంత్రి శ్రీదర్ బాబు కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి ధ్యేయం కావాలి

**మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



సోమవారం జరగనున్న వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలను జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) బి ఎస్ లత స్థానిక సంస్థల ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసి మట్టి గణపతులను పూజించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ప్రజలను కోరారు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగిందన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి ధ్యేయం కావాలని ఈ నినాదంతోనే కాలుష్యనియంత్రణ మండలి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు ఇట్టి మట్టి గణపతి విగ్రహాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఈ కిషన్ తో పాటు కలెక్టరేట్ సుపరేండెంట్ ఎం ఉదయ్ కుమార్ ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ ఉద్యోగుల ఉపాధ్యక్షులు ముజాహిద్ ఖాన్ ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ కలెక్టరేట్ ఉద్యోగులు కాలుష్య నియంత్రణ మండలి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆస్పత్రి తాత్కాలిక భవన పరిశీలన...

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ నియోజకవర్గానికి ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఆస్పత్రిని మంజూరు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు అందుకు సంబంధించిన తాత్కాలిక భవనాన్ని శుక్రవారం కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి తాసిల్దార్ కృష్ణ చైతన్య మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత వైస్ చైర్మన్ షాహిద్ షాహిద్ లతో కలిసి తాత్కాలిక భవనాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 73 ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉన్నాయని అందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బసంత్ నగర్ లో ఒకటి ఉందని ఈఎస్ఐ ఆసుపత్రిని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ ని కలిసి కోరగా సానుకూలంగా స్పందించి ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయడం జరిగిందని ఇందులో 13 మంది ఎంప్లాయిస్ ఉంటారని తెలిపారు కోరుట్ల నియోజకవర్గ అన్ని రంగాలు అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడిచిన 10 సంవత్సరాల బిహారి పాలనలో చేసింది శూన్యమని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వెటర్నరీ కళాశాల బసంత్ నగర్ లో ఉండేదని మళ్లీ రత్నాకర్ రావు కృషితో కోరుట్ల నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు ఈఎస్ఐ కింద ఇప్పటివరకు 4100 మంది నమోదు చేసుకున్నారని వారందరికీ ఉచితంగా ట్రీట్మెంట్ చేయడమే కాకుండా మందులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు 21 వేల రూపాయలు శాలరీ ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఇందులో నమోదు చేసుకోవచ్చున్నారు ఇందులో అన్లిమిటెడ్ డిస్పెన్సరీ సౌకర్యం ఉందన్నారు హోటలలో పది మంది ఎంప్లాయిస్ ఉంటే వారికి కూడా ఈఎస్ఐ సభ్యత్వం తీసుకుంటే వారందరికీ కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కావున ప్రతి ఒక్కరు కూడా ఇట్టి సదాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వివేక్ లకు జువ్వాడి రత్నాకర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు అనంతరం ఆర్డిఓ జివాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈఎస్ఐ ఆసుపత్రి కోసం భవనాన్ని పరిశీలించడం జరిగిందని నూతన భవన నిర్మాణం కోసం కోనరావుపేట రోడ్ లో గల జర్నలిస్టు కాలనీ పక్కన 1300 సర్వే నెంబర్లు ఒక ఎకరం స్థలాన్ని ఈఎస్ఐ ఆసుపత్రి కోసం మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రెవెన్యూ డివిజన్ సిబ్బంది తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలి

**పిసిసి స్పోక్స్ పర్సన్ జగిత్యాల మీడియా ఇన్చార్జ్ కమలాకర్**

**జగిత్యాల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**




జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన పిసిసి స్పోక్స్ పర్సన్ జగిత్యాల మీడియా ఇన్చార్జ్ కమలాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ ని అగౌరపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం దళితుల పట్ల బిఆర్ఎస్ వారికి ఉన్న చిన్న చూపు తెలుస్తుందని దాన్ని సహించని దళిత సమాజం కెసిఆర్ ఫామ్ హౌస్ ను చావు దప్పుతో ముట్టడించే ప్రయత్నం చేస్తే వారు వెళ్ళిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దళితులను అవమానించడమేనని ఇలాంటి సిగ్గుమాలిన పనులు చేస్తున్న కేసీఆర్ కేటీఆర్ బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పిసిసి సభ్యులు గిరి నాగభూషణం కొత్తమోహన్ పిసీసీ సెక్రెటరీ బండ శంకర్ పిసిసి సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముఖేష్ కన్నా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ బలుస సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల నేపథ్యంలో రౌడి షీటర్లు ట్రబుల్ మంగర్స్కు కౌన్సిలింగ్

**కోరుట్ల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు ట్రబుల్ మంగర్స్‌కు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కే లక్ష్మినారాయణ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఊరేగింపులు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు ఉత్సవాల సమయంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని సూచించారు ఎలాంటి గొడవలు నేరాలకు పాల్పడినా లేదా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు గణేష్ ఉత్సవాలు ఊరేగింపులు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని ప్రజలతో సమన్వయంతో వ్యవహరించాలని వారికి సూచించారు ఈకార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కే లక్ష్మీనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ జి శ్యామ్ రాజ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12, 13 తేదీల్లో ఓటరు జాబితాల ప్రత్యేక ప్రచార కార్యక్రమం

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**జగిత్యాల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 110 2026 అర్హత తేదీగా చేపట్టిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ-2026లో భాగంగా క్లెయిమ్‌లు అభ్యంతరాల స్వీకరణకు రెండో విడత ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సెప్టెంబర్ 12 (శనివారం) 13 (ఆదివారం) తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు జగిత్యాల జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓఎస్) రెండు రోజులూ తప్పనిసరిగా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ఓటరు జాబితాలోని పేరుపై అభ్యంతరం లేదా తొలగింపు కోసం ఫారం-7 వివరాల సవరణ లేదా చిరునామా మార్పు కోసం ఫారం-8 సమర్పించవచ్చని తెలిపారు సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ఏఎస్) కూడా ప్రత్యేక ప్రచార రోజుల్లో పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు బిఎల్ఓలు బిఎల్ఏ ల సమక్షంలో ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి అవసరమైన సవరణలను గుర్తించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటర్లు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

## దళితులపై దాడులను అరికట్టాలి

**పెద్దపల్లి సెప్టెంబరు 11 (వుదయం ప్రతినిధి)**



దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వలో ప్లాట్ కొనుగోలు చేసేందుకు వెళ్లిన తనను కులం పేరుతో దూషించి, చంపుతామని చెలుకల శ్రీనివాస్, ఐలయ్య, మనోజ్ బెదిరించారని బాధితుడు కుక్క కనకరాజు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఐక్యవేదిక నాయకులు బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బాధితుడి ఫిర్యాదుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని పోలీసు యంత్రాంగాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, కుక్క అశోక్, బొంకూరి నరేందర్, మామిడిపల్లి బాపయ్య, నంబయ్య, సతీష్, రామిళ్ల శారద, కల్లపెల్లి అశోక్, మోదుంపెల్లి శ్రావణ్, నూనె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి చిటీలు రాయకుండా ఉద్యోగుల నిరసన, రోగుల ఆగ్రహంతో తిరిగి సేవలు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**




గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఓపి కన్సల్టెన్సీ చీటీలు రాసే ఉద్యోగులు పనిభారం ఎక్కువగా ఉందంటూ కొద్ది సేపు చీటీలు రాయకుండా నిరసనకు దిగారు. ఓపీ విభాగంలో నలుగురు సిబ్బంది చేయాల్సిన పనిని కేవలం ఇద్దరితోనే చేయిస్తున్నారని.రోజు రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సిబ్బందిని పెంచడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీటీలు ఇవ్వడం నిలిచిపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు వారి బంధువులు ఇబ్బందులకు గురయ్యారు. కొద్ది సేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడటంతో ఉద్యోగులు తిరిగి కన్సల్టెన్సీ చీటీలు ఇవ్వడం ప్రారంభించారు. రోగులు పెరుగుతున్నారు సిబ్బంది మాత్రం పెరగడం లేదు. ఆసుపత్రిలో ఓపీ సిబ్బందిని నియమించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ఓపీ విభాగంలో అదనంగా మరో ఇద్దరు సిబ్బందిని నియమించి మొత్తం నలుగురితో సేవలు అందించాలని ఉద్యోగులు కోరుతున్నారు. సమస్యను అధికారులు పట్టించుకోకపోతే భవిష్యత్ లో రోగులకు మరిన్ని ఇబ్బందులు తప్పవని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కథలాపూర్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి 2.96 కోట్ల రూపాయల నిధులు విడుదల

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో మార్కెట్ యార్డ్‌కు భారీగా నిధులు**

**కోరుట్ల సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి 2.96 కోట్ల రూపాయల నిధులు విడుదలయ్యాయి వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు గోదాం నిర్మాణానికి 2.26 కోట్ల రూపాయలు డ్రైన్ నిర్మాణానికి 55 లక్షల రూపాయలు టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి 14.50 లక్షల రూపాయలు మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతులు మెరుగుపడటంతో రైతులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలగనుంది ముఖ్యంగా గోదాం నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు అదనపు సదుపాయం అందుబాటులోకి రానుంది . వసతులు మెరుగుపడటంతో మార్కెట్ యార్డ్‌లో పరిశుభ్రత నిర్వహణ కూడా మెరుగయ్యే అవకాశం ఉంది. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు సాధించడంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా కృషి చేశారు ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు కథలాపూర్ కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు రైతు సంక్షేమం మార్కెట్ యార్డుల అభివృద్ధి వ్యవసాయ రంగ బలోపేతమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

## గుంపుల గ్రామంలో ఇటీవల మరణించిన మల్లయ్య కుటుంబానికి దాసరి పరామర్శ



**పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**

ఈరోజు గుంపుల గ్రామములో ఇటీవల మరణించిన మద్ది మల్లయ్య కుమారులు విక్రమ్, కిషోర్ గగార్లను మరియు వారి కుటుంబసభ్యులనూ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన గౌరవ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,గ్రామ అధ్యక్షులు గాధం శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్ గౌడ్, సాధరెడ్డి,అశోక్, శ్రీనివాస్, అజయ్, వినయ్,సదానందం, లింగయ్య, సమయ్య, ఈశ్వరయ్య, సదానందం,రాజు,సంపత్,రాజ్ కుమార,రాములు,బుచ్చయ్య, చెందర్ రావు,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## రేపు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణలోని పలు జిల్లాల్లో శనివారం ఉదయం 8:30 గంటలలోపు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.